
ఓమ్ తస్మై శ్రీ గురవేనమ:

# వేదాంతరహస్య విచారిణి

బ్రహ్మర్షి శ్రీశ్రీశ్రీ స్వామిరామానంద
పరమహంసవారిచే విరచితము



ప్రచురణ :

శ్రీ రామానంద యోగజ్ఞానాశ్రమము

(రిజిష్టర్డు)

కామన్నవలస-532 578

(బాడంగి మండలం) విజయనగరం జిల్లా,

భవానీపురం : : విజయవాడ-1.

సర్వస్వామ్య సంకలితము
Copy right reserved

ద్వితీయ మముద్రణ : 1986 - 1000

# ధ్యానశ్లోకము

శ్లో॥ యం బ్రహ్మావరుణేంద్రరుద్రమరుత స్తున్వన్తిదివ్యైస్తవై
ర్వేదైస్సాంగపదక్రమోపనిషదైర్గాయన్తియం సామగా :
ధ్యానావస్థిత తగ్గతేన మనసా పశ్యన్తి యం యోగినో
యస్యాన్తంనవిదుస్సురాసుర గణా దేవాయ తస్మైనమ:

ముద్రణ : తిరుమల పవర్ ప్రింటర్స్,
మెయిన్ రోడ్ : : రాజాం-532 127
(శ్రీకాకుళం జిల్లా.)

ఓమ్. శాంతి: శాంతి:

సద్గురవే నమ:

# వేదాంత రహస్య విచారిణి

మానుషజన్మము కేవలము పరమేశ్వరుని తెలుసుకొని వానియయం దఖండైకానందము ననుభవించుటకొరకు మాత్రమే అయి యున్నది. కాని జా&ఒజా&ఒనములు తెలియని మూఢజనులును, సన్యాసులమని యభిమానించు నారలును, అనుభవజ్ఞానము లేకయే, తాము కృతార్థులమనియు,వివేకముగల గలవారమనియు లోకములో తిరుగుచు,ప్రచారము చేయుచు చీకటిలోనున్న జనులను అంధులకంటెను అంధులుగా చేయువారలు అనేకులు గలరు.

శ్రుతి॥ అవిద్యాయా మంతరేవర్త మానా: స్వయంధీరా:

పండితం మన్యమానా: దంద్రవ్యమాణా: పరయంతి

మూఢా: అంధేనైవ నీయమానా యథాంధా:॥

(కఠోపనిషత్)

తా॥ అవిద్యయందు (సంసార మధ్యభాగమునందు) ఉన్న వారై తమే బుద్ధిమంతులమనియు, శాస్త్రజ్ఞుల మనియు, తలంచుచు అనేక విధములగు కుటిల గతులను పొందుచు, మూఢులై గ్రుడ్డివారివలె అంతటను తిరుగుచుందురు. శ్రుతి,యుక్తి,అనుభవము లేకుండ కేవలము శాస్త్రపాండిత్యము గలిగి కొందరున్నూ, శాస్త్రజ్ఞానము లేకయే వారి వారి ఇష్టానుసారముగా చిలకపలుకులు పలుకువారలు కొందరును ఈజగత్తులో గలరు. కాని, శ్రుతి,యుక్తి, అనుభవము గల తత్త్వజ్ఞులగు బ్రహ్మనిష్ఠాపరులు చాలా అరుదు. శాస్త్రపరిచయము కలిగినంతమాత్రాన శాస్త్రభావము నెరుంగజాలరు.

శ్లో॥ న హ్యనధ్యాత్మ వేద్వేదాన్ జ్ఞాతుంశక్తోతి తత్వత:॥

మానవవచనం

అట్లు శాస్త్రార్థమును చక్కగానెరుంగని వారలు మార్గమును చూపినచో దానివలన అంధునికి అంధుడు మార్గము చూపించిన ఫలమేకలుగునని పైన ఉదాహరించిన కఠోపనిషత్తు భావమైయున్నది. అనుభవజ్ఞానముగల బ్రహ్మ నిష్ఠాపరులు లోకములో చాల అరుదుగా నుందురని గీతలో చెప్పబడి యున్నది.

శ్లో॥ సహస్రాణాం మనుష్యేషు కశ్చిద్యతతిసిద్ధయే।

యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్వత:॥

తా॥ వేలకొలది జనులలో ఒకానొకడు మోక్షము కొరకు ప్రయత్నించును. అట్లు ప్రయత్నించు అనేకులలో ఒకానొకడు మాత్రమే నా యథార్థము నెరుంగగలడు. ఏలయనగా-సద్గురువు లభించుట, ఈశ్వరునియందు సద్గురువునందు భక్తి విశ్వాసములు గలిగియుండుట,ఇహపరలోక భోగములచే గలుగు సుఖములందు విరక్తి గలిగియుండుట, సదాచార సంపన్నుడైయును, నియమాద్యాచారములు గలిగి, దేహాభిమానముచే గలుగు మమతాహంకారములను వీడుట, సర్వభూతములయందును దయగలిగి 'మమాత్మా సర్వభూతాత్మా' అను నిశ్చయ జ్ఞానము గలిగియుండుట, సదా బ్రహ్మనిష్ఠాపరుడై యుండుట- ఈ లక్షణములు గలవాడే పరమాత్మను యథార్థముగా నెరుంగ గలుగునని భావము, అట్టివాడే పరమాత్మ స్వరూపుడు. కాబట్టి వాడు నిండిన కుండవలె, దంభాహంకారవిహీనుడై జగత్తులో జడునివలె సంచరించును.

**శ్రుతి॥ (జడవల్లోక మాచరేత్ )**

**మాండుక్యోపనిషత్**

**జ్ఞానులు** జగత్తులో జడునివలె సంచరించవలెను. లేదా పూర్ణస్థితిని పొందకయే లోకులచే పూజింపబడినందున,తాము గొప్పవారలమను అహంకారము గలిగి, తమ తపస్సు నశింప చేసికొనిన వారగుదురు. లోకులచే సన్మాన పూజనాదులు పొందనియెడల తపస్సు వృద్ధినొందును.

శ్లో॥ అసన్మానా త్త పో వృద్ధి స్సన్మానా త్త పసక్షయ:

అర్చిత: పూజితో విప్రో దుగ్ధా గౌరివసీదతి॥

నారదవచనం

తా॥ జ్ఞానులకు అర్చన పూజనాదులు, వట్టిపోయిన ఆవువలె నష్ప్రయోజనములు. దానిచే వాడు జ్ఞానమునుండి జారి పడునని భావము పూర్ణస్థితిని పొందినవానికి జగత్తు ఇంద్రజాల విద్యవంటిదిగాను, రజ్జుసర్పముగాను, మరుమరీచికగాను (ఎండ మావులవలెను) స్థాణుపురుషుడుగాను భ్రాంతిచే తోచినట్లు జగత్తు మిథ్యగా తోచును. అందువలన లోకవ్యవహార సంబంధమగు కర్మలు యేవియు నివృత్తభ్రాంతి చిత్తముగలవారల కుండజాలవు.ఏలయనగా ఎండమావులను చూచినప్పుడు-అవి ఎండమావులు అను నిశ్చయ జ్ఞానము గలవానికి దానియందు స్నానపానాదుల ప్రయత్న

మెన్నడును కలుగదు. స్థాణువు యందు భ్రమచేకలిగిన పురుషభానన,దానివలన కలిగిన భయ కంపాదులును, స్థాణువనే నిశ్చయజ్ఞానము కలిగిన వెంటనే నశించును. అటులనే పరమాత్మయందు భ్రమచే కలిగిన జగత్తును, దానిచేకలిగిన వ్యవహారములును, భ్రమ నివృత్తి కలుగ గానే పరమాత్మ మాత్రమే గోచరించును గనుక ఆత్మజ్ఞానికి కర్మలు ఏవియు నుండజాలవు. ఇందుకు ప్రమాణము లనేకములుగలవు.

శ్లో॥ యత్రసుప్తా జనానిత్యం ప్రబుద్ధ స్త త్రసంయమీ

ప్రబుద్ధా యత్రతే విద్వాన్ సుషుప్తస్తత్ర కేశవ:॥

వసిష్ఠ రామాయణము

సామాన్యజనులు ఏతత్త్వము నెరుంగరో ఆ యాత్మతత్త్వమును బ్రహ్మవేత్త ఎఱిగి చూచును. ఏతత్త్వమును వారు ఎరిగి చూతురో ఆ దేహాదితత్త్వములను బ్రహ్మవేత్త ఎఱుంగకయే యుండును. కనుక దేహాత్మ బుద్ధిచే కలిగిన కర్మలు ఏవియును, దేహాత్మబుద్ధిలేని, ఆత్మయే తానని నిశ్చయజ్ఞానముగల జ్ఞానుల కుండజాలదు.

శ్లో॥ యానిశా సర్వభూతానం తస్యాం జాగర్తి సంయమీ।

యస్యాం జాగ్రతి భూతాని సానిశా పశ్యతోమునే:॥

గీత॥ అ2/69

ఈగీతావచనముగూడ పై శ్లోకమునకు వ్యాఖ్యానమైయున్నది.

శ్రుతి॥ బ్రహ్మవిదో నాస్తి కర్మంచ కర్మసాధనంవా

ఆతోయతిక్రాంతా: బ్రాహ్మణా: సర్వం కర్మం కర్మ

సాధనం చ సర్వం దేవ పితృ మానుష నిమిత్తం.

బృహదారణ్యకోపనిషత్,భాష్యం.

తా॥బ్రహ్మమును తెలిసిన వానికి కర్మలును, కర్మసాధనములు నుండజాలవు. ఏలయనగా కర్మలును, కర్మసాధనములును దేవ,పితృ, మానుష సంబంధమైనవి. ఆత్మజ్ఞానికి దేవ, పితృ, మనుష్యులనుండి కావలసిన దేదియు లేదుగనుక అట్టి కర్మలు వారికి అవసరంలేదు. ఆత్మజ్ఞానము లేనివానికి పై వారలనుండి ఫలము కావలసి యుండును. కనుక వారు ఆయా ఫలముల కొరకు దేవ, పితృ, మానుష నిమిత్తములైన కర్మల నాచరింపవలెను.

శ్లో॥ నై వతస్య కృతేనార్థో నాకృకే నేహకశ్చన।

నచాస్య సర్వ భూకేషు కశ్చిదర్థ వ్యపాశ్రయ:॥

తా॥ ఆత్మజ్ఞానికి ఏకర్మవలనను ప్రయోజనము లేదు. ఏల యనగా సర్వ కర్మఫలములను ఆత్మజ్ఞానమందు ఇమిడి యున్నవి.ఎట్లనగా "సర్వం పదం హస్తి పదే నిమగ్నం" అనే శ్రుతివాక్యము ననుసరించి ఏనుగుపాదమునందు అన్ని మృగముల అడుగులును నిమగ్నమై యున్నట్లు ఆత్మజ్ఞానమునందు సర్వకర్మ ఫలములును నిమగ్నమై యుండుటచేత కర్మచేయకున్నను హాని యేమియులేదు,మరియు వానికి సమస్త భూతముల నుండియు ప్రయోజనమేమియు కానరాదు. దీనినిబట్టి-భూతములనుండియు ప్రయోజన మేమైన కావలసిన యెడల కర్మల నాచరించవలెనని సిద్ధమగుచున్నది. కర్మలు ఫలములను కలుగ జేయుటచే అట్టి కర్మలచే జీవులు బంధింప బడుదురనియు, జ్ఞానముచేత దానినుండి విముక్తులగుదురనియు, అందుచే పరమార్థ దర్శినులైన యతులు కర్మల నాచరించరనియు శ్రీశుక బ్రహ్మర్షి వాక్యమున గలదు.

శ్లో॥ కర్మదా బంధ్యతే జంతు: విద్యయాచ విమ చ్యతే।

తస్మాత్కర్మ న కుర్వంతి యతయ: పారదర్శిన:॥

శుకానుశాసనం.

ప్రవృత్తి లక్షణమైన కర్మలున్నంతకాలము విముక్తుడు కానేరడనియు, సర్వకర్మ నివృత్తి లక్షణమే జ్ఞానము గనుక, వివేకులు జ్ఞానము నవలంబించి సర్వకర్మలను త్యజింపవలెను, అని బృహస్పతి వాక్యము గలదు.

శ్లో॥ ప్రవృత్తి లక్షణంకర్మ జ్ఞానం సన్యాస లక్షణం॥

తస్తాత్ జ్ఞానం పురస్కృత్య సన్యసే దిహ బుద్ధిమాన్॥

బృహస్పతి స్మృతి.

మరియు, కర్మలను త్యజింపనివాడు తత్త్వవేత్త కానేర డనియు, జ్ఞానామృతముచే తృప్తినొందిన యోగికి చేయతగిన కర్మలేవియు లేవనియు, పైంగలోపనిషత్తు నందున చెప్పబడి యున్నది.

శ్రుతి॥ జ్ఞానామృత తృ ప్త యోగినో నకించిత్కర్తవ్య

మస్తి । అస్తి చేన్న స తత్త్వని ద్భవతి।        (పైంగలం)

ఏలయనగా జ్ఞానామృతమును పానముచేసి ఉన్మత్తునివలె సంచరించు యోగికి జగత్తున్నదనెడిజ్ఞప్తి ఉండనే యుండ జాలదు. ఈజగత్తులోగూడ మద్యపానముచే ఉన్మత్తుడగు వానికి జగత్తుయొక్క జ్ఞానము లేకపోవుట మనకు అనుభవసిద్ధమే గదా। మరియు దిగువ గీతాశ్లోకము గూడ ఇదే అర్థము నిచ్చును.

శ్లో॥ యస్త్వాత్మరతి రేవస్య ఆత్మ తృప్త శ్చమానవ

ఆత్మన్యేవచ సంతుష్ట: తనకార్యం న విద్యతే॥

ఎవడు ఆత్మయందే రమించునో, దానియందే తృప్తి చెందునో, దానియందే సంతోషము కలిగియుండునో అట్టి వానికి చేయదగిన కర్మలేవియు లేవు.

శ్లో॥ నవద్వారేపురె దేహీ నై వకుర్వన్న కారయన్:గీత॥

నవద్వారములుగల దేహమందున్న ఆత్మ కర్మలనువేనిని చేయుటలేదు,చేయించుటలేదు..'పురేదేహీ' యని చెప్పుటచే జీవాత్మ కర్మలేవియు చేయుటగాని, చేయించుటగాని అనియే భావములై యున్నవి. లేనియెడల పురేదేహీ యనుదానికి అర్థము లేకయే యుండును. ఏలయనగా జీవాత్మయే ప్రతిభూతమునందు జీవరూపముగానున్నాడు.

శ్లో॥ సర్వసంకల్ప సన్యాసి యోగారూఢ స్త థోచ్యతే॥
యోగారూఢస్య తస్యైవశమ: కారణముచ్యతే॥

సర్వసంకల్పములను విడచిన సన్యాసి యోగారూఢుడని చెప్పబడును. అట్టి యోగారూఢునికి సర్వకర్మ నివృత్తియే కారణమైయుండును.

గీత :-వేదావినాశినం నిత్యం యఏన మజమవ్యయం।
కథం సపురుష:పార్థకం ఘాతయతి హన్తికం॥

తా॥ ఓ యర్జునా, ఎవడీయాత్మ నాశనములేని దనియు, నిత్యమనియు,, పుట్టుక లేనిదనియు, తెలుసుకొను చున్నాడో,అట్టిపురుషుడు ఎట్లు,ఎవనిచేత వధించుటగాని, తా నితరులచే వధింపబడుటగాని అసంభవము.ఏలయనగా తానుపరమాత్మయే అని ఎరుంగటచేత వానికి జగత్తు, పరమాత్మకంటె భిన్నముగా గోచరింపదు. మరియు తానుదేహముకాదనియు పరమాత్మయే యనియు ఎరింగిన పిదప,దేహాత్మబుద్ధిచే కలిగిన కర్మలేవియు నుండజాలవు. ఇచ్చట కొందరు సందేహము కలుగును. ఏమనగా శ్రీ కృష్ణపరమాత్మ అర్జుననకు ఆత్మజ్ఞానమును బోధించి పిదప యుద్ధమునకు ప్రేరేపించినాడుగదా। కాని అందుకు సమాధానము గీతలోనే యున్నది. "నీవు ఆత్మసాక్షాత్కారమును పొందలేదు. గనుక నిన్నుగురించి ఆలోచించినందున, నీవు క్షత్రియుడవు గనుక నీకు కర్మలయందే అధికారము గలదు" అని చెప్పియున్నాడు.

శ్లో॥ కర్మణ్యే వాధికారస్తే, మాఫలేషు కదాచన॥

అర్జుననకు దేహాత్మబుద్ధి లేనియెడల శోకమోహాదులకు తావులేకయే యుండును. ఆత్మయందు ఇచ్ఛ గలిగిన యెడల జగత్తునందు విరక్తి గలిగి సన్యసించియే యుండును. ఏలయనగా ఏదినమునందు విరక్తి గలుగునో ఆదినమునందే సన్యసింప వలెనని శ్రుతివాక్యముగలదు. ఆప్రకారమే అర్జునుడు ప్రవర్తించి యుండును.

శ్రుతి:-యదహరేవ విరజేత్ తదహరేవ ప్రవ్రజేత్॥

**జాబాలకోపనిషత్.**

మరియు శ్రుతి స్మృతుల ననుసరించి జూచినను ఆత్మజ్ఞానికి కర్మలేవియునుండజాలవని వ్యక్తమగుచున్నది.ఆత్మజ్ఞానమునందిచ్ఛ గలవానికిగూడ లోకవ్యవహారములగు కర్మలేవియునుండ జాలవని పైశ్రుతినుండి గ్రాహ్యమగుచున్నది. మరియు ఇహ పరలోకసుఖములయందిచ్ఛగలవానికి ఆత్మవిషయమున ఇచ్ఛ కలుగదు. వాని కావిషయము వైరితనముగా తోచును.

శ్రుతి॥ దూరమే తేవ్యపరీతే విషుచీ అవిద్యాయాచ
విద్యేతిజ్ఞాతా:।

కఠోపనిషత్

విషయములందు విరక్తి గలిగిన యెడలనే ఆత్మజ్ఞానము నందు ఇచ్ఛజనించును. ఇవి రెండును పరస్పర విరుద్ధములు కనుక ఏక పురుషునికి ఏక కాలమందు ఆచరించుటకు సాధ్యము కాదు. ఏలయనగా వెలుతురు, చీకటియును ఏక కాలమందు ఒకే చోట ఉండజాలవుగదా! మరియు ఆత్మజ్ఞానమునందిచ్ఛగల వానికి బ్రహ్మమే గమ్యస్థానముగనుక ఆస్థానము చేరువరకు ఇతర వ్యవహారము కూడదు. లేనిచో తన గమ్యస్థానమును పొందలేడు. ఎట్లనగా ఒకనొక మెయిలు రన్నరు (Mail Runner)తన గమ్యస్థానమును చేరులోపల మధ్యగా ఇతర వ్యాపారములందు ప్రవేశించినచో వాడు రయిలు బండిని చేర లేక పోవునుగదా! కనుక ఆత్మజ్ఞానికిని,ఆత్మజ్ఞానమునందిచ్ఛ గలవానికిని లోక సంబంధమగు కర్మలేవియు నుండజాలవు. కాబట్టి ఆత్మజ్ఞానులును, ఆత్మజ్ఞానమునందిచ్ఛగలవారును-వీరిరువును మాత్రమే సన్యసింతురని శ్రుతియందు చెప్పుటకు కారణము. ఈరెండు విధములగుజ్ఞానులకును లోకవ్యవహారము లేకపోవుటచేతను, దంభా హంకారములు వారికి లేకపోవుగ చేతను,జగత్తులో వారు తెలియబడరు.

శ్లో॥ ఆత్మజ్ఞానినాం నిష్ఠాం అహం వేదాంబుజేక్షణ॥
మాయయామోహితా మర్త్యానై వజానంతి సర్వదా॥

వషిష్ఠరామాయణం.

తా॥ మాయచేత మోహితులగు వారు ఆత్మజానులను నెరుంగజాలరు. కాని నేనెరుంగుదును. దంభాహంకారములు గలిగి,కృతార్థుల మనియు, పండితులమనియు, వివేకుల మనియు తలంచి, లోకములో ఉపన్యాసములు చెప్పుచు తిరుగు వారలు గలరు. వారినిమాత్రమే జగత్తు ఎరుంగును. వారు నిజముగా బ్రహ్మానందమును అనుభవించునట్లు చిలుకపలుకులు పలుకుచు మూఢజనులను నమ్మింతురు. కాని వారు-పండ్లు నిజముగా చెట్లపైఉండగా నీటిలో ఆపండ్ల ప్రతిబింబమును భుజించి ఆనందించునట్టిమూఢులే.

శ్రుతి॥ అనుభూతింవినా మూఢోవృథా బ్రహ్మణి మోదతే
ప్రతిబింబితశాఖాగ్ర ఫలాస్వాదన మోదవత్॥

మైత్రేయ్యుపనిషత్.

ఆత్మజ్ఞానికానివాడు ధర్మా ధర్మముల నిశ్చయించుటకు అనర్హుడనియు అందుకు అనుభవజ్ఞుడగు బ్రహ్మవేత్త మాత్రమే అధికారి యనియు గీతయందు చెప్పబడియున్నది.

శ్లో॥ కార్పణ్య దోషోపహతస్వభావ:
వృచ్ఛామిత్వాం ధర్మసమ్మూఢ చేతా:
యచ్ఛ్రేయస్యాన్నిశ్చితంబ్రూహితన్మే
శిష్యస్తేహంశాధిమాం త్వాం ప్రసన్నం॥

కార్పణ్యదోషమనగాకృపణత్వము. దేహ మేతానను బుద్ధిచేత, పూజార్హులగు గురువులను,ప్రేమాస్పదులగు బంధువులనుఎట్లు చంపుదును. అనువ్యసనము అర్జునునికికలిగినది. జ్ఞానమేస్వభావముగాగల జీవునికి దేహాత్మబుద్ధిచేత, తనజ్ఞానము నశించినది."స్వసిద్ధమగు జ్ఞానము నశించినందున, నాకు యేది శ్రేయస్కరమో దానిని నీవేనిశ్చయించి,నీశిష్యుడనై నిన్నుశరణు పొందిన నాకు చెప్పుము" అని అర్జునుడు శ్రీ కృష్ణపరమాత్మను అడిగెను. దీనిని బట్టి,శ్రీ కృష్ణ పరమాత్మవంటి వారలకు మాత్రమే ధర్మా ధర్మములు నిశ్చయించుటకు అధికారము గలదనియు, తనను శరణుపొందినవారలకు మాత్రమే అట్టి రహస్యములను చెప్పవచ్చుననియు,బొధపడుచున్నది. ఆత్మ జ్ఞానమును గురించి ఉపదేశించుటకుగూడ అందరు ఆధికారులుకారనియు,బ్రహ్మవేత్త కానివానివద్దనుండి ఉ ప దే శ ము పొందుట నిష్ప్రయోజనమనియు గీతలో చెప్పబడుచున్నది.

శ్లో॥ తద్విద్ధిప్రణిపా తేన పరిప్రశ్నేన సేవయా
ఉపదేక్ష్యంతి తేజ్ఞానం జ్ఞానిన: తత్వదర్శిన:॥

గీత 4/4

తా॥ తత్వజ్ఞులైన బ్రహ్మనిష్ఠులవలన నీవు జ్ఞానమునుగురించి తెలుసుకొనుము. వారికిసాష్టాంగనమస్కారముచేసి ప్రార్థించిన యెడల వారు మీకుపదేశింతురు. ఉప +దేశం=ఉపదేశం. ఉప అనగా సమీపము. దేశమనగా స్థానము. గనుక ఉపదేశ మనగా పరమాత్మయందు చేరుటకు గల మార్గము. అనగా మనస్సై, శక్తియైన జీవుని పరమాత్మయందు ఐక్యము చేయు మార్గమని భావము. ఏలయనగా స్త్రీయైన జీవశక్తి పురుషుడగు శివునియందు ఐక్యము పొందినందున ఆనందముకలుగును. ఆదశయందు జీవుడు ఆనందస్వరూపుడేయగును.లోకములో గూడ స్త్రీపురుష సంయోగముచేతనే సుఖమును పొందుదురు. మనస్సేమాయ. ఈమనస్సును శక్తి యని చెప్పుటచే స్త్రీయని అర్థము. స్త్రీయను శబ్దమునకు త్రిగునాత్మకమగు మాయయని అర్థము. త్రిగునాత్మకమనగా సత్వ,రజ,స్త మోగుణములతో గూడినదియని అర్థము. స +త +ర=స్త్రీ, 'స' అనగా సత్వము 'త' అనగా తమస్సు.'ర' అనగా రజస్సు. అనిభావము. కాబట్టి శక్తియై,స్త్రీయైన,సత్వ రజస్త మస్సులు మూడును పరమాత్మయందు లీనమైనయెడల గుణాతీతుడగును. స్మృతివచనముగూడ దీనినే బోధించుచున్నది.

"స్త్రీయంత్యక్వా జగత్త్యక్త:-జగత్త్యక్వా సుఖీభవ".

గుణాతీతుడు అను పదమునుండియే, గుణముగలవాడును, గుణము లేనివాడును ఒకడే అనియర్థము వచ్చుచున్నది. ఏల యనగా గుణముగలవాడేగదా గుణాతీతుడు కావలసియుండును. ఆటలాడువానికేగదా ఆటలోని జయము కావలసియుండును. ఇది అనుభవసిద్దము. సత్వ రజస్తమస్సుతో గూడికొనినపుడు జీవుడును ఆగుణములు లేనియెడల పరమాత్మయును అగుచున్నది. ఇటువంటి రహస్యములన్నియు అనుభవజ్ఞులైన బ్రహ్మనిష్ఠులకుమాత్రమే తెలిసియుండును. గనుగ అట్టివారలనుండియే ఉపదేశములను పొందవలెననియు.,దానివలననే మోక్షము కలుగుననియు శ్రీకృష్ణభగవానుని వాక్యమైయున్నది. ధర్మాధర్మములను గురించిగాని, ఆత్మవిషయములను గురించిగాని బోధించుటకు బ్రహ్మవేత్తలకు మాత్రమే అధికారము గలదని శాస్త్రయుక్తిచే బోధపడుచున్నది. మరియు శాస్త్ర విధులను అతిక్రమించి ప్రవర్తించినయెడల పాపమునే పొందుదురని గీతలోనే చెప్పబడియున్నది.

గీత॥ యశ్శాస్త్ర విధిముత్సృజ్య వర్తంతే కామకారత:
నససిద్ధిమవాప్నోతి నసుఖం నవరాంగతిం॥
తస్మా చ్ఛాస్త్రం ప్రమాణంతే కార్యాకార్య వ్యవస్థితౌ
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మకర్తు మిహార్హ సి॥

తా॥ ఎవడు శాస్త్రవిధుల ననుసరించక యధేచ్ఛముగా వర్తించుచున్నాడో వానికి ఇహ పరలోక సుఖములుండవు. మోక్షసిద్ధియునుండదు. కనుక శాస్త్ర విధులనుప్రమాణముగా నమ్మి, శాస్త్రబాహ్యములైన కర్మలను విడచి, శాస్త్రోక్తములగు కర్మలనే ఆచరింపుమని భావము. ఇచ్చట కార్యం కర్మ అని చెప్పుటవలన బ్రహ్మప్రాప్తి యే పరమ పురుషార్ధము గనుక జ్ఞానము కలుగజేయుకర్మల నాచరింపుమని భావము. శ్రుతిలో గూడ ఇటులే చెప్పబడియున్నది.

శ్లో॥ ఉచ్ఛాస్త్రం శాస్త్రీతంచేతి పౌరుషం ద్వివిధంస్మృతం,
తస్మాదుచ్ఛాస్త్రమనర్థాయ పరమార్థయ శాస్త్రితం॥

(మైత్రేయ్యువనిషత్)

తా॥ పురుషప్రయత్నములైన కర్మలు రెండువిధములు. వానిలో ఉచ్ఛాస్త్రములనగా శాస్త్రముల నతిక్రమించినవి. కనుక పాపముకలుగ జేయునవి. శాస్త్రితమైన కర్మలచే పరమార్థమును పొందగలరు. అనగా అవి మోక్షమును కలుగ జేయును. ఇందువలన, సంసారనివృత్తిని

కలుగజేయు కర్మ శాస్త్రితమనియు, ఇతరము సంసార హేతువగుటచేత జన్మజరా మరణములను కలుగజేయును గనుక అశాస్త్రితమని శ్రుత్యభిప్రాయము. ఏలయనగా జన్మజరా మరణములతో గూడుకొని ఇహపరలోక సుఖములను కలుగ జేయు కర్మలు శాస్త్రితములని వేదముల యభిప్రాయమైన యెడల వేదవాక్యములు బలవత్తరము కాకయేయుండును. గాని వేదవాక్యములు బలవత్తరమైనవిగనుక జీవులను సంసారమునుండి తరింపజేయుటయే వేద శాస్త్రముల యుద్దేశమై యున్నది. ఎందువల్ల ననగా "వేద" అనే శబ్దమునకు తెలివి,జ్ఞానము అని యర్థము. ఇందువలననే గీతలో కార్యాకార్యములు అని కర్మలను విభజింపవలసి వచ్చినది. శ్రుతియందుగూడ కర్తృత్వా ద్యహంకారముతో గూడు కొనినదై జన్మమునకు కారణమైన నిత్య,నైమిత్తిక, యాగవ్రత, తపోదానాదులు ఫలము గలుగజేయును గనుక అవి యన్నియు అకర్మలని అనగా కర్మలుకావని చెప్పబడియున్నది

శ్రుతి: "కర్తృత్వా హంకారతయా జన్మాదికారణం
నిత్య నై మిత్తిక యాగ వ్రత తపోదానాదిషు
ఫలాబిసంధానం యత్త దకర్మ".

గాని ఇట్టిరహస్యములను, భక్తి హీనునకును, తపోహీనునకును, తనయందు అసూయాపరునికిని ఉపదేశింపరాదని గీతయందును, వేదశాస్త్రజ్ఞానములేక, ప్రమాదములేని అంత: కరణములేక, గ్రహించినదానిని మరువక జాగ్రత్తగాజ్ఞప్తియందుంచుకొనక, అసమర్థుడై బ్రహ్మచర్య నియమము లేనివాడు కోరినను జ్ఞానోపదేశము చేయగూడదనియు, బ్రహ్మచర్యనియమము గలిగి పై జెప్పిన లోపములు లేనివాడై విద్య నభిలషించి తన సమీపమునకు వచ్చి వినీతుడై ప్రార్థించినయెడల వానిని పరీక్షించి ఈయాత్మవిద్య నుపదేశింపవలెనని శ్రుతియందును చెప్పబడియున్నది.

శ్లో॥ ఇదంతే నాతపస్కాయ నా భక్తాయ కదాచన॥
నచాశుశ్రూషవే వాచం నచమాం యోభ్యసూయతి॥

గీత : 18/67

శ్రుతి॥ యమేవ విద్యా శ్రుతమప్రమత్తం మేధావినం బ్రహ్మ
చర్యోపపన్నం । అస్మా ఇమామపపన్నాయ
సమ్యక్పరీక్ష్య దద్యాద్వైష్ణవీ మాత్మనిష్ఠామితి॥

ముక్తి కోపనిషత్.

మరియును తనకు విధిలేనికర్మ లాచరించినయెడల పాపము కలుగునని గీతలో చెప్పబడియున్నది.

శ్లో॥ శ్రేయాన్ స్వధర్మో విగుణ: పరధర్మా త్స్వనుష్ఠితాత్।
స్వధర్మే నిధనంశ్రేయ: పరధర్మో భయావహ:॥

గీత॥3/35

వారి వారికి విధింపబడిన వర్ణాశ్రమ ధర్మములైన కర్మల నాచరించుటవలన మేలుకలుగుననియు, అట్లు కానియెడల పాపము పొందుననియు భావము. అనగా గృహస్థుని కర్మలు యతులును, యతుల కర్మలను గృహస్థులును ఆచరింపరాదు. స్వధర్మము, పరధర్మము జీవ పరమాత్మల ధర్మములు. అజ్ఞానముతో కూడుకున్న జీవుడు,అజ్ఞాన నివృత్తి కొరకు చేయు కర్మలు,గుణములేనివైనను దానికి తగిన కర్మలాచరించవలెను గాని,పరమాత్మయందు కర్మ లేవియు లేవుగనుక అట్టి పరమాత్ముని ధర్మము నవలంబించి సర్వకర్మలను విడువరాదనియు అట్లు విడిచిన యెడల జీవుడు సంసారమునుండి నివృత్తుడుకాక జనన మరణాదులతో గూడుకొని దు:ఖితుడగును. మరియు 'స్వధర్మము' గుణములు లేనిదైనను' అని చెప్పుటచే సర్వ కర్మలను సన్యసించుట చేతనే మేలు కలుగునని ధ్వనించు చున్నది. ఏలయనగా "న్యాసఇతి బ్రహ్మో బ్రహ్మో హిపర:" అను శ్రుతి వాక్యము ననుసరించి సర్వ సంకల్పములను త్యజించుట బ్రహ్మప్రాప్తి యే పరమపదము.

తైత్తరీయోపనిషత్.

పైన ఉదాహరించిన శాస్త్రాదులనుబట్టి చూచిన ఆత్మ విషయ జ్ఞానములను గురించి బహిరంగ ఉపన్యాసములు(Public Lectures) చేయగూడదనియు, అధికారము లేని వానికి ఉపదేశము లియ్యరాదనియు వ్యక్త మగుచున్నది. మరియు ఆత్మబహుసూక్ష్మమైనందున అట్టి ఆత్మవిషయజ్ఞానములను గురించి చెప్పబడిన శాస్త్రమునందలి యథార్థములు బహుసూక్ష్మబుద్ధిచేత మాత్రమే తెలియబడును.

శ్రుతి॥ అణోరణీయా న్మహతో మహీయా నాత్మాస్య
జంలోర్నిహితో గుహాయాం తమక్రతు:పశ్యతి
వీతశోకో ధాతుప్రసాదా న్మహిమాన మాత్మన:॥

తా॥ అణువుకంటెను అణువుగాను, లోకములో అన్నింటికంటెను మహిమాన్వితమైనదానికంటెను మహిమగలదియైన ఆత్మ జీవుల బుద్ధిగుహయందున్నది. అనగా ఆత్మ అన్నిటి కంటెను శ్రేష్ఠమైనది, మహిమగలది. ఇట్టి ఆత్మను, దు:ఖము గాని సంకల్పవికల్పములుగాని లేనట్టియు, ఇంద్రియనిగ్రహము గలిగినట్టియు మానవుడు చూడగలడు. అనగా బహుసూక్ష్మ బుద్ధిచేతనే ఆత్మను చూడగలడు. ("సూక్ష్మాత్ సూక్ష్మ దర్శిభి:" శ్రుతి:-

ఆత్మదర్శినులకు మాత్రమే ఆత్మవిషయమును బోధించు గ్రంథములయందలి రహస్యములును, యథార్థములును బోధ పడును.ఎట్లనగా పాలలో నీరు కలిసియుండగా హంస మాత్రమే ఆమిశ్రమమునందలి పాలనుమాత్రము గ్రహించగలదు. ఇతరజీవులకు అది కేవలము అసాధ్యము గదా! వేదశాస్త్రము లందును అనేక కర్మలను గురించియు,జ్ఞానమును గురించియు చెప్పబడియుండగా అందలి యథార్థములను అందరును ఎరుంగ జాలరు ఇందులకు,ప్రమాణము:- ఉత్తరగీత :

శ్లో॥ అనంతశాస్త్రం బహువేదితవ్యం
అల్పశ్చకాలో బహవశ్చ విఘ్నా:।
యత్సారభూతం త దుపాసితవ్యం
హంసోయథాక్షీర మివాంబుమిశ్రం॥

శాస్త్రములు అనంతములు, తెలిసికొనుటకు చాల గలదు. కాని ఆయువు బహుస్వల్పము. విఘ్నములు అనేకములు. అందుచేత శాస్త్రములను సమగ్రముగా పఠించుటకు జీవితము చాలదు. కాబట్టి ఏది సారాంశమో దానిని చక్కగా నెరింగి ఉపాసింపవలెను. అనగా హంస క్షీరనీరముల మిశ్రమమునుండి ఎట్లు క్షీరమును నేర్పుతో గ్రహించునో అటులనే బుద్ధిమంతుడగువాడు జ్ఞానశక్తి గలవారల నాశ్రయించి, తెలిసికొనదగిన శాస్త్రసారమును ఎరింగి ఉపాసింపవలెను.

పుత్రమి తకళత్ర పశుక్షేత్రాదులతో గూడుకొని ప్రమాదాంత:కరణముగల గృహస్థుల మనస్సును,అనేకవ్యవహారములలో వ్యవహరించుచు యతులమని అభిమానించు వారల మనస్సులును బహువ్యాప్తివలన స్థూలమైయుండును. అట్టి స్థూలమనస్సులు గలవారలకు ఆత్మవిషయ జ్ఞానమున యథార్థములు గోచరింపవని వేదశాస్త్రములు ఘోషించు చుండగా అట్టివారల బోధనలు విని, తదనుగుణముగా ప్రవర్తించుయెడల గ్రుడ్డివాడు గ్రుడ్డివానికిదారిచూపునట్లుగానుండునని శ్రుతియందును, శంకరభాష్యమునందును చెప్పబడియున్నది. కనుక అట్టివారివలననే శాస్త్రమండలి యథార్థవిషయములు నశించిపోవుచున్నవి. అనుభవము లేకుండగా శాస్త్రమును బోధించు నధికారము లేనందున అట్లు బోధించు అనధికారులను పూర్వకాలమందు రాజులు శిక్షించెడివారు. జనకమహారాజు పండితులను మోక్షము లభించుట కెంతకాలముపట్టునని యడుగగా రికాబులోకాలుపెట్టునంతటికాలములోనిర్మలాంత: కరణముగలవానికి మోక్షము లభించునని శాస్త్రానుసారముగా పండితులు రాజుతో సమాధానము చెప్పిరి. కాని వారికి అట్టియనుభవము లేకపోవుటచే,రాజుకు ఆవిషయమును రుజువు చేయలేకపోయిరి. అందుచే రాజు ఆపండితులను కారాగృహము నందుంచెను. ఇట్లుండగా ఒకదినమున రాజువద్దకు అష్టావక్ర మహాముని వెళ్ళగా వారినిగూడ పైవిధముగా ప్రశ్నించెను. ఆయనఅనుభవముగలవాడగుటచే రికాబులోకాలుపెట్టునంతటి కాలములో మోక్షము గలుగునట్లు రాజుకు ప్రత్యక్షముగా చూపెను. ఈవిషయము అష్టావక్రగీతయందుగలదు. ఇంకను శ్రుతిలో,ప్రమాదాంత:కరణము గలవారికిని సర్వకర్మలు విడువని తపస్సుగలవారలకును ఆత్మ లభ్యము కాదని చెప్పబడుచున్నది.

శ్రుతి॥ "నాయమాత్మా ప్రవచనేన లభ్యో
నమేధయా న బహునాశ్రుతేన॥
నాయమాత్మా బలహీనేన లభ్యో నచ
ప్రమాదాత్త వసావా ప్యలింగాత్॥ (ముండకోపనిషత్ )

వేదాధ్యయనముచేగాని, మేధాశక్తివలనగాని, ఆత్మవిషయమునుగురించి ఎక్కువగా వినుటవలనగాని ఆత్మ తెలియబడదు. బలహీనునిచేగాని, పుత్రమిత్ర కళత్రాదులతో గూడుకొని ప్రమాదాంతకరణము గలవానిచేగాని, సర్వ కర్మలను విడువని తపస్విచేగాని ఆత్మ ఎరుంగబడదు. ఆత్మాను భవము లేనివారు ఆత్మవిషయమును గురించి ఎట్లు బోధించ గలరు? బహుసూక్ష్మమైనదియు, బాహ్యమనస్సుచే తెలియ బడనిదియు నగు ఆత్మను గురించి అనుభవజ్ఞులు వ్రాసిన విషయములను ఆత్మానుభవములేనివారు ఎట్లు బోధించగలరు? ఆత్మ విషయమునందు ఇచ్ఛ గలవారుగూడ చాల అరుదుగానే యుందురు అని యిదివరలో చెప్పబడినను మరల వివరింపవలసియున్నది. అనేక జన్మములయందు చేసిన సత్కర్మ పరిపాకము వలన జీవునకు మోక్షమునందు ఇచ్ఛ కలుగును. అపుడు వాడే సద్గురువును వెదకి తెలుసుకొని, ఆశ్రయించి, ప్రార్థించి, చిరకాలము వారిసేవచేసి జ్ఞానము నెరింగి మోక్షము పొందును.

శ్రుతి॥ సత్కర్మ పరిపాకతో బహునాం జన్మనామంతే
నృణాం మోక్షేచ్ఛా జాయతే । తదా సద్గురు
మాశ్రిత్య చిరకాల సేవయా బంధాత్ మోక్షం
కశ్చిత్ప్ర యచ్ఛతి.

పై ( గలోపనిషత్.

సత్కర్మ యనుటచే సంసారమును కలుగజేయు నిత్య, నైమిత్తిక,యాగ, వ్రత, తపోదానాదికర్మలు కావనియు,సత్తైన బ్రహ్మాప్తికి కారణమైన,నివృత్తి మార్గములైన కర్మలనియే గ్రహించవలెను, 'బహునాం జన్మనామంతే' అని చెప్పుటకు ఈ నివృత్తి మార్గములైన కర్మల నాచరించు కాలములో విధిగా శ్రద్ధగలిగి సదా ఆచరింపకపోయినందున అనేక జన్మములు కావలసి యుండునని చెప్పడమైనది. ఇట్లే శ్రుతిలో మరియొకచోట గూడ చెప్పబడినది.

"జన్మాంతర శతాభ్యస్తా మిథ్యా సంసారవాసనా!
సాచిరాభ్యాస యోగేన వినా నక్షీయతేక్వచిత్"

అనేక జన్మలలో కలిగిన సంసారవాసనలు చిరకాల మభ్యసించు యోగముచేతనే నశించును. కానియెడల ఎన్నడును సంసారవాసనలు నశించవు. ఇచ్చట యోగశబ్దమునకు ప్రాణాయామమనియే ఎరుంగవలెను. ముందు ముందు ఈవిషయములను గురించి విస్తారముగా చెప్పబడును. మోక్షప్రాప్తికొరకు సద్గురువు నాశ్రయించవలయును. ఏలయనగా, దాహము గలవారికి నదీ జలమువలన తృప్తి యగును గాని ఎండమావుల వలననేమి

నేమిప్రయోజనము?కనుక జగత్తు నిజమని భావించు వారలు ఎండమావులయందు నీటిని నమ్మినట్టివారలే. జగత్తు భ్రమ, మిథ్య అని యెరింగిన జ్ఞానులు నదీజలమువంటి వారును అగుటచేత అజ్ఞానమనే దాహ నివృత్తి కొరకు, ఎండమావులను ఆశ్రయించినందున దాహము తీరనట్లు, దంభాహంకారము,దేహాభిమానము గలిగి లోకవ్యవహారములో సదాప్రవర్తించు వారలను ఆశ్రయించి నందున నిష్ప్రయోజనమగును. అందుచే జ్ఞానప్రాప్తికి సద్గురువు నాశ్రయించ వలెనని శ్రుతి బోధించు చున్నది.

గురువనగా శిష్యుని అజ్ఞానమనెడి అంధకారమును పోగొట్టి జ్ఞానమనెడి దీపమును ప్రకాశింప జేయగలవాడని యర్థము.

శ్లో॥ గుకారస్త్వంధకారస్తు రుకార స్తన్నిరోధకృత్!

అంధకారవినాశత్వా ద్గురురి త్యభిధీయతే:(గురుగీత)

అటుగాక చెవిలో మంత్రములుచెప్పి గురుదక్షిణ నీయవలెనని శిష్యునివద్దనుండి ధనము స్వీకరించువారలు శిష్యునిధనము నపహరించువారలే. గురువుశిష్యునివద్దనుండి పుచ్చుకొనవలసిన ధనమేమనగా శిష్యునిదురాచారములను తీసుకొని సదాచారము గలవానినిగా చేయుట,లేక శిష్యుని మనస్సును దక్షిణగా తీసుకొనుట. అట్లు జనకమహారాజు తనమనస్సును గురువైన అష్టా వక్రమహామునికి దక్షిణగా నిచ్చినట్లు అష్టావక్ర గీతలోగలదు. కనుక అట్లున గురువులు అనగా శిష్యవిత్తాపహారముచే మఠాధిపతులను ప్రఖ్యాతి పొందిన గురువులు లోకములో అనేకులు గలరు. కాని శిష్యుని అజ్ఞానము సపహరించు గురువులు లోకములో చాల అరుదు. ఈ విషయము గురుగీతములో నిట్లు చెప్పబడుచున్నది.

శ్లో॥ గురవో బహవస్సన్తి శిష్యవిత్తపహారకా:

తమేవం దుర్ల భంమన్యే శిష్యహృత్తాపహారకం:

మరియు ఆకలి గలవారు, ఆకలిబాధను నివృత్తిచేయు అన్నము కొరకు తిరుగునట్లు, మోక్షార్థియగువాడు సద్గురువు కొరకు వెదుకుచు తిరుగుచునే యుండును. అపుడు వానికి ఈశ్వరానుగ్రహము కలిగి సద్గురువు లభ్యమగును. దానివలన తృప్తి నొంది వాడు ఆనందించును. గాని ఆకలి లేనివానికి అన్నము పెట్టినందున వాడు దానిని పారవేయును. లేదా సరిగా తినడు. ఒక వేళ తినినయెడల వానికి అజీర్తి కలుగును. కనుక మోక్షేచ్ఛ లేనివానికి మోక్షమును గురించి బోధించి నందున అది వానికి జీర్ణము కాకయే యుండును. పైగా దోషమును కలుగజేయును. ఏలయనగా జ్ఞానవిషయమును గురించి వినినందున కర్మములో ఫలము లేదని తలంచి కర్మమును విడిచి పెట్టుదురు. జ్ఞానార్జనకు తగిన వైరాగ్యము లేనివారగుటచే దానిని ఆచరింపరు. అందువలన ఉభయభ్రష్టత్వము కలుగును.

శ్లో॥ న బుద్ధిభేదంజనయే దజ్ఞానాం కర్మసంగినాం!

జోషయే త్సర్వకర్మాణి విద్వాన్ యుక్త స్సమాచరన్:

గీత.

తా॥ కర్మమున ( దాసక్తిగల అజ్ఞానులకు, జ్ఞానియగువాడు బుద్ధి భేదము కలిగింపరాదు. పైగా తాను పూనికతో కర్మలను చేయుచు వారివాలన గూడ కర్మల నాచరింపజేయవలెను. ఈశ్లోకముచే సర్వసంగ పరిత్యాగియగుసన్యాసిగూడ కర్మలను అజ్ఞానుల కొరకు ఆచరింపవలెననెడి అర్థమైన యెడల వారి వారికి విధింపబడిన వర్ణాశ్రమ ధర్మములను మాత్రము ఆచరింపవలెననుగీతార్థమునకు విరుద్ధముగా కనుపించుచున్నది. మరియు గుణాతీతునికి ప్రమాణములును, విధులునులేవని శ్రుతివాక్యము గలదు. "నిస్త్రైగుణ్యే పథి విచరతాంకోవిధి: కో నిషేధ:" ఏలయన అజ్ఞానముగలవానికి అజ్ఞాననివృత్తి కొరకు మాత్రము వేదశాస్త్రములు విధింపబడినవి, గాని అజ్ఞానములేనివానికొరకు వేదశాస్త్రములు విధింపబడలేదు. ఎట్లనగా రోగబాధలేనివానికి ఔషధములతోగాని,వైద్యునితోగాని, వైద్యశాస్త్ర విధులతోగాని ఎట్టిప్రయోజనము లేదుగదా! రోగికిఅవియన్నియు పూర్తిగా అవసరము. అందుచేత గుణాతీతునికి విధినిషేధము లేవియు లేవని బోధించు శ్రుతి యుక్త ముగనే యున్నది. ఈగీతాశ్లోకము ఆశ్రమవాసులనుగురించి చెప్పబడినదై యుండవలెను. ఆశ్రమవాసులకు విధింపబడిన కర్మలు వారల కవసరము లేకపోయినను ఇతరలకొరకు ఆచరింపవలెనని చెప్పబడి యుండవచ్చును. ఈవిషయము కేవలము గృహస్థాశ్రమ వాసులకు మాత్రమే వర్తించునుగాని పారమార్థిక దర్శనులైనయతులను గురించి ఎన్నడును కాకయేయుండును. లేనియెడల గీతయందును, కొన్నిచోట్లశ్రుతియందును బోధింప బడినవానికి వ్యతిరేకముగా నుండును. తన అంత:కరణములో అజ్ఞానము పూర్తిగా నశించినవాని దృష్టిలో అజ్ఞానియే కనుపించడు. ఏలయనగా తనలో లేని సంకల్పములు తనకు కలుగువు. మరియు "సర్వం ఖల్విదంబ్రహ్మ" అను శ్రుతివాక్యము ననుసరించి, బ్రహ్మజ్ఞులకు బ్రహ్మము తప్ప తదితరములు గోచరింపవు. తన సమీపమునకు ఎవరైనను వచ్చి ప్రార్థించి బ్రహ్మవిషయము గురించి అడిగినచో, తనకు తెలిసిన దానిని చెప్పుమని ఇతరులడిగినచో, చెప్పవలెను. అనుశ్రుతివాక్యము ననుసరించి,బ్రహ్మ విషయమును గురించి మాత్రము బోధింతురు. అతివర్ణాశ్రమియగు మహాజాని, ఈవిషయమైనను చెప్పలేరు.వారికి ధ్యానధారణ లుండజాలవు. ఏలయనగా ఎపుడు శ్రోత్రాదిజ్ఞానేంద్రియములు స్వవిషయములనుండి మరలినవై మనస్సుతో సహ ఆత్మయందే నిలచి యుండునో, ఎపుడు జ్ఞానాత్మకమైన బుద్ధి స్వవ్యాపారమునుండి మరలి చేష్టా విరహితమై యుండునో అట్టిస్థితియే ఉత్కృష్ట ఫలసాధనమైనది. అందుచే దానిని పరమగతియని విద్వాంసులు చెప్పుదురు.

శ్రుతి॥ యదా పంచావతిష్ఠన్తే జ్ఞానానిమనసాసహ:

బుద్ధిశ్చన విచేష్టతే తామాహు: పరమాంగతిం॥

కఠోపనిషత్.

గీతాశ్లోకములను బట్టియు శ్రుతులను బట్టియు జ్ఞానవిషయమును గురించి (పబ్లికులో)బహిరంగముగా నుపన్యాసముల నిచ్చి అజ్ఞానులకు బుద్ధిభేదము కలిగింపరాదు అని గ్రహించ వలసియున్నది. ఇంకను అనేక శ్రుతి స్మృతులయందు జ్ఞాన విషయమును గురించి బహిరంగముగా ఉపన్యాసములు చెప్పగూడదనియున్నను. కొందరు బహిరంగోపన్యాసములు లిచ్చుచు, తమకు అధికారములేని కర్మలనాచరించుచు తాము కృతార్థుల మనియు, వివేకులమనియు, తలంచి, శాస్త్రమును ధర్మా ధర్మములను తెలియని మూఢజనులను నమ్మించి వారివలన గౌరవాదులను, ధనమును

సంపాదించుటకుమాత్రమై యున్నది.

# బుద్ధి, లేక జ్ఞానం

బుద్ధివలననే మోక్షము కలుగుననియు అందుచేత తదితర సాధనలు అవసరము లేదనియు లోకములోకొందరందురు.ఎందువల్లననగా, జ్ఞానమనగా ఆత్మానాత్మ విచారణముచే దేహత్రయ విలక్షణుడైన పరమాత్మయే తానని యెరింగి సదా ఆచింతనములో యుండుటయే జ్ఞానమని వారి యభిప్రాయము. కాని అట్లు తెలిసికొనుట వస్తు విచారణ జ్ఞానముమాత్రమే యగునని వారెరుగరు. వస్తు విచారణచేత వస్తు అనుభవజ్ఞానము కలుగదు. వస్తుజ్ఞానము, వస్తు అనుభవజ్ఞానము అని రెండు విధములు. వస్తుజ్ఞానముచేత, వస్తు అనుభవజ్ఞానము కలుగునని లోకములో అనుభవసిద్ధము గాదు. ఎట్లనగా,పటికబెల్లము తెల్లగాను,తియ్యగాను, గడ్డవలెను నుండునని తెలియుట వస్తు జ్ఞానము. దీనివలన ఆపటికబెల్లముయొక్క తెలుపును చూచుట గాని తీపిని అనుభవించుటగాని జరుగదుగదా! వస్తు స్వరూప జ్ఞానము లేనియెడల, వస్తువును చూచినను,వస్తునిర్ణయము చేయలేరు.ఎట్లనగా పాముయొక్కస్వరూపజ్ఞానము లేక ముందు, బాలుడు పామును జూచినను అది పామని తెలిసికొనజాలడు. ఏప్రకాశము అంత:కరణములద్వార బైటకు వ్యాపించి బైట నున్న వస్తువులను ప్రకాశింపజేసి, వానిని ఎరుంగ గలుగు చున్నదో అదియే ఆత్మప్రకాశము గనుక-ఆత్మ స్వయంప్రకాశముగలది గనుక దానిని ఎరుంగుచునే యుండునందురు. గాని అట్టివారలే ఈ ప్రకాశము అంత:కరణ ప్రతిబింబితమని చెప్పరు. అయినయెడల ఉపాధిద్వారా ప్రతిబింబించుచున్న యీ ప్రకాశము, ఈ యుపాధి ననుసరించియే యుండును. ఏట్లనగా ఒక దీపమునకు ఎర్రని గ్లాసును నల్లనిగ్లాసును వేసినయెడల ఆ యుపాధిననుసరించి ఆదీపము వెలుతురు ఎర్రగాను,నల్లగాను ప్రకాశించుట లోకములోఅనుభవసిద్ధమైయున్నది. అంత:కరణములద్వారా బైటకు ప్రకాశించు ప్రకాశముగూడ బ్రహ్మము యొక్క నిజస్వరూపమైన ప్రకాశముకాకయే యుండును.

శ్రుతి: అంత:కరణ ప్రతిబింబచై తన్యం యత్పకాశతే
తదేకావస్థాత్రయభా గ్భవతి:

ఏది అంత:కరణ ప్రతిబింబితమై చైతన్యమై ప్రకాశించు చున్నదో అదియే అవస్థాత్రయము అనగా జాగ్రత్, స్వప్న,సుషుప్తితో కూడుకొన్నది. ఈయవస్థా త్రయముదానివలననే కలుగుచున్నది. అవస్థాత్రయము మాయతో గూడుకొన్నది. గనుక దీనిని యుపాసించనందున (అదియే బ్రహ్మగా నుపాసించినందున) సంసారనివృత్తి కానేరదు. మాండూక్యోపనిషత్తు నందు,"పాతుసొనతురీయ:" అనగా తురీయుడు మమ్ములను రక్షించుగాక అని చెప్పటచే సంసారనివృత్తి ద్వారా రక్షించు వాడు తురీయుడని గ్రాహ్యమగుచున్నది, గాని వస్తు స్వరూప జ్ఞానము తెలుసుకొనిన పిదప దానినెరుంగుటకు ప్రకాశము కావలయును. ఏలయనగా చీకటిలో వస్తువులు నెవ్వరున ఎరుంగజాలరు. వెలుగులోనే చూడగలరు కనుక బుద్ధిచే ఆత్మనెరుంగ గలుగునని గీతలోను శ్రుతులలోను చెప్పబడి యున్నది.

సుఖమాత్యంతికం యత్ర ద్బుద్ధిగ్రాహ్య మతీంద్రియం॥
వేత్తి యత్రన చై వాయం స్థితశ్చలతి తత్వత:॥

గీత 6/21.

ఏయవస్థయందు ఇంద్రియములకు గోచరముకాక కేవలపము బుద్ధిమాత్రమే బ్రహ్మానంద సుఖము ననుభవించునో! ఏయవస్థయందు తత్వస్వరూప బహ్మానందములో నున్న యోగి చలింపడనో!

శ్రుతి॥ ఏషసర్వేషు భూతేషు గూఢాత్మా న ప్రకాశతే:
దృశ్యతేత్వగ్ర్యయా బుద్ధ్యాసూక్ష్మయా సూక్ష్మదర్శిభి:॥

కఠోపనిషత్తు

ఈపురుషుడు సకలప్రాణులయందును గూఢముగా నున్న వాడైనను, ఆత్మగా ప్రకాశించుటలేదుగాని ఏకాగ్రత్వముగల బహుసూక్ష్మమైన బుద్ధిచేత, సూక్ష్మదర్శినులగువారు ఆత్మను చూచుట శక్యమగును. అసమాహితమైన మనస్సుచేత వివేక హీనుడగువానికి, నేర్పులేని సారధియొక్క దుష్టాశ్వములవలె ఇంద్రియములు స్వాధీనములు కానిని యగుచున్నవి. ఏబుద్ధి యనెడి సారధి సమాహిత చిత్తముచే సదా వివేకి యగు చున్నాడో అట్టివానికి, నేర్పుగల సారధికి గుఱ్ఱములు స్వాధీన మైనట్లుగా, ఇంద్రియములు స్వాధీనములగుచున్నవి.

శ్రుతి॥ య స్త్వవిజ్ఞానవాన్భవ త్యయుక్తే నమనసా సదా
తస్యేంద్రియా ణ్యవశ్యాని దుష్టాశ్వా ఇవసారథే:॥

గనుక యెవడు వివేకసమన్వితమగుబుద్ధియే సారధిగా గలిగి యుండునో, వాడు సమాహితచిత్తుడై, విద్వాంసుడై,సంసార సాగరముయొక్క అవతలియొడ్డును, అనగా, పొంద తగినట్టి పర బ్రహ్మమును పొందుచున్నాడు, వాడే సర్వవిధ సంసారబంధములనుండి విముక్తుడగుచున్నాడు. ఇదియే వ్యాపనశీలుడును, వాసుదేవాఖ్యునుఅగు పరమాత్మయొక్కశ్రేష్ఠమైనపదము. ఇట్టి ఆత్మస్వరూపమును విద్వాంసుడగువాడు పొందుచున్నాడు.

శ్రుతి॥ విజ్ఞాన సారధిర్యస్తు మన: ప్రగ్రహవాన్నర:
సోధ్వన:పరమాప్నోతి తద్విష్ణో: పరమంపదం॥

కఠోపనిషత్.

దీనినిబట్టి మనోవృత్తులచే, బుద్ధి వివేకహీన మగుచున్నదనియు,అట్టి యవివేకికి తన ఇంద్రియములు స్వాధీనము కా వనియు, వ్యక్త మగుచున్నది. మరియు శ్రుతులలో-క్రియు నశించినయెడల చింతల నశించుననియు, వాసన లుండజాలవనియు, వాసనాత్రయములు నశించుటచే

జీవన్ముక్తు డగు ననియు తెలియుచున్నది.

శ్రుతి॥ క్రియానాశాచ్చింతానాశో చింతానాశాద్వాసనాక్షయ:
వాసనాపిక్షయోమోక్ష: సజీవన్ముక్తి రిష్యతే॥

అధ్యాత్మోపనిషత్,

గనుక సంకల్ప వికల్పములు లేనియెడల క్రియలుండజాలవు. దీనినిబట్టి మనోనాశనమే వాసనానాశన మని సిద్ధ మగుచున్నది.పైనచెప్పబడిన బుద్ధి (Divine Light)అనగా ఉపాధికృతమైన ఆత్మప్రకాశము ప్రాణస్పందనముచే చలించి బయటకు వ్యాపించుటచే దానికి అవివేకము కలిగినది. ఇందు వలననే కఠోపనిషత్తునందు అసమాహితమగు మనస్సుచేత బుద్ధి వివేకహీన మగుచున్నదని చెప్పటకు కారణమైనది. మనస్సే బుద్ధి యగుచున్నది. ఏలయనగా ఆత్మప్రకాశ చలనమే మనస్సు. చిత్తము,హృదయము ఇత్యాదిపర్యాయ పదములు మనస్సుకు గలవు. గనుక చిత్తము, హృదయము అను పదములకు ప్రకాశమని యర్థము. చలనములేని స్థితియందు ఈ ప్రకాశము బయటకు రాకుండ అంతర్ముఖ మగుచున్నది.

శ్రుతి॥ "ప్రపంచముక్త చిత్తోస్మి ప్రపంచ రహితోస్మ్యహం"
ప్రపంచమునుండి నివర్తింపబడిన చిత్తము నేనే గనుక ప్రపంచము లేనివాడ నగుచున్నాను. (మైత్రేయ్యుపనిషత్తు)

శ్రుతి॥ "నమనసామనుతే" అనియు, "మనసేవేద మాప్తవ్యం
నేహనానాస్తి కించన"

మనస్సుచేతనే బ్రహ్మము నెరుంగతగినది అని కఠోపనిషత్తునందును, "అంతర్ముఖోహం పశ్యామి" అని మాండూక్యము నందును,"బుద్ధిగ్రాహ్య మతీంద్రియం" అని గీతయందును చేప్పటచే, బాహ్యమనస్సుచేత తెలియబడ జాలదనియు ఆమనస్సే బాహ్యమునుండి నిరోధింపబడినవుడు బుద్ధి యనియు అంతర్ముఖ డనియు చెప్పబడుచున్నది. ఆత్మప్రకాశము చలించి, ఇంద్రియముల ద్వారా బయటకు వ్యాపించి బహిర్ముఖమైనందున, లోపల బాగుగా ప్రకాశింపకపోవుటచే తనలోనున్న ఆత్మ నెరుంగజాలదు. మరియు ఆత్మప్రకాశ చలనమే మనస్సు. అదియే మాయ. మాయ యనగా యథార్థ వస్తువును తెలిసికొనకపోవుటయే, మాయచేతనే సృష్టి కలుగుచున్నదనియు, మాయయే శక్తియనియు, శక్తి యనగా స్త్రీయనియు గూడ చెప్పుదురు. స్త్రీకి చపలయని గూడ అర్థము గలదు. చపలయనగా చలనము గలది యని భావము. (స్థిరబుద్ధిలేనిది) గనుక శివునినుండి వేరుకానిప్రకాశము యొక్క చలనమే మనస్సనబడు శక్తి. అందువలననే శివుడు అర్ధనారీశ్వరుడని పిలువబడును. సూర్యునిప్రకాశము సూర్యుని కంటే ఎట్లు భిన్నము కాదో అటులనే శివుని ప్రకాశము శివునికంటే భిన్నము కాదు. ఇందువలననే ఆత్మ సచ్చిదానంద స్వరూపుడుగా చెప్పబడుచున్నది. (సత్ + చిత్ +ఆనంద=సచ్చిదానంద్ర. చిత్ అనగా ప్రకాశమని ఈ వాక్యమునుండి గూడ సిద్ధమగుచున్నది. మాయ తననుండి వేరుకాదని గీతలో "మమ మాయా దురత్యయా," అనియు చెప్పబడియున్నది. శక్తియై ప్రకాశము గలదై మనసైన మాయ లేనియెడల జగత్తును, దానివలన కలుగు భ్రాంతులును ఉండజాలవు. ఈ దేహముకూడ ఉండజాలదు. ఏలయనగా సంకల్ప వికల్పములు లేనియెడల ఏమియు జరుగదు.

శ్లో॥ యత్రయత్ర మనస్ఫూర్తి తత్రతత్ర జగత్రయం॥
యత్రయత్ర మనోనాస్తి తత్రతత్రవకించన॥

రూపం నామంచ జాతించ కల్పయిత్వా స్వశక్తి త॥
బ్రహ్మజ్ఞ మపినాచిత్తం సంసారయతిపూరుషం:

శ్రీ శంకరాచార్యవచనము.

తా॥ ఎచ్చటెచ్చట మనస్సు స్ఫురించునో అచ్చటనే మూడు లోకములు గలవు. ఎచ్చటెచ్చట మనస్సు నశించునో ఆదశయందేమియు నుండజాలదు. రూపము, నామము, జాతి యను వానిని ఈ మనస్సు స్వశక్తి చే కల్పించు చున్నది. బ్రహ్మము నెరింగిన పురుషుని గూడ ఈమనస్సు సంసారములో పారవేయును. కనుక ఈ మనస్సు లయముపొందిననే పరమాత్మ యగుచున్నాడు

శ్రుతి॥ తన్మనో విలయం యాతి తద్విష్ణో:పరమంపదం।

తైత్తిరీయం.

మనసైన మాయచే తన్ను తెలియజాలక బహిర్ముఖుడగుటచే ఈదేహమే తాననే విపరీతజ్ఞానము కలిగినందున దేహ సంబంధమగు పుత్ర,మిత్ర,కళత్ర పశు ,క్షేత్రాదులయందు. మమతా హంకారములు కలిగి జీవుడు మోహమునకు లోనగు చున్నాడు.ఇట్లు కానియెడల "జ్ఞానేనతు తదజ్ఞానం యేషాం నాశితు మాత్మన:। తేషామాదిత్య వత్ జ్ఞానం ప్రకాశయతి తత్పరం॥ అజ్ఞానేనావృతం జ్ఞానం తేన ముహ్యంతి జంతవ:" అను గీతా వచనములు అన్యోన్య విరుద్ధములుగా కనుపించును.అజ్ఞానులయొక్క అజ్ఞానమును, జ్ఞానము తొలగించి,సూర్యునివలె పరమాత్మను స్పష్టముగా నగపరచును. మరియు అజ్ఞానముచే జ్ఞానము కప్పబడియుండటచే జీవులు మోహమునకు లోనగుచున్నారని పై గీతావచనములకు అర్థమై యున్నది. అజ్ఞానము జ్ఞానముచే నశింపబడునని చెప్పటచే పూర్ణజ్ఞానము లేకపోవుటచే అజ్ఞానము కలిగినదని సిద్ధించు చున్నది. కాని అజ్ఞానముచే జ్ఞానము కప్పబడియున్నదని చెప్పటచే జ్ఞానము స్థిరముగానున్నదని అర్థము నిచ్చుచున్నది. కాని జ్ఞానము స్థిరమైనదైయుండగా అజ్ఞానముచేత కప్పబడి యుండుటకు కారణము కనబడదు. ఏలయన,జ్ఞానముచే అజ్ఞానము నశించునుగదా! మరియునుసూర్యుడు ప్రకాశించుచుండగా చీకటికి తావులేక యుండును. జ్ఞానము స్థిరమైనదని మాండూక్యోపనిషత్తునందు చెప్పబడినది. "అజేనఅజంవిబుధ్యతే' అనగా అజమైన జ్ఞానముచేతనే అజమైన బ్రహ్మము బోధపడును

అని యర్థము. మరియు గీతలో"జ్ఞానేనతు తదజ్ఞానం యేషాంనాశితు మాత్మన:" అని చెప్పుటచే ఈ జ్ఞానమనెడి విషయముగూడ పై శ్రుత్యభిప్రాయముగానే యుండును. గనుక శాశ్వతమైన జ్ఞానముండగా అజ్ఞానమునకు తావులేకయే యుండవలెను. లేక జ్ఞానమనేపదము ఒక సాధనమునుగురించి చెప్పబడియున్నందున(Matter)అట్టి నాశనముగల వస్తువుచే ఆత్మ బోధపడదని "అజేనాజం ప్రబుధ్యతే" అని శ్రుతి చెప్పుచున్నది. మరియు ఛాందోగ్యములో "కథమసతస్సజ్ఞాయేత్" అనగా అసత్పదార్థమునుండి సత్తు ఎట్లుకలుగును? అసత్తైన వ్యవహారాది కర్మలచే సత్తైన బ్రహ్మమును పొందజాలరని పై శ్రుత్యర్థము. మాయ ఎట్లుండునని యడుగగా, శ్రీ శంకరాచార్యులవారు, మాయ మంచువలెనుండునని సమాధానము చెప్పినట్లుకలదు. సూర్యుడుదయించగానే మంచు కరిగిపోయినట్లు జ్ఞానముదయించగానే అజ్ఞానము నశించునను ఉద్దేశముతో వారు అట్లు బోధించి యుందురు. అయితే సూర్యుడు చక్కగా ప్రకాశించునపుడు మంచు ఉండజాలదు గాని, చక్కగా, ప్రకాశింపక పోయిన (ఉదయము 5 గంటలకు) మంచు కనుపించును. జ్ఞానము అజమనిచెప్పుటచేతను, అజ్ఞానముచేత ఆవరింపబడి యున్నదని చెప్పుటచేతను,అజ్ఞానమునకు తావేలేకయుండవలె. కాని శ్రీ జగద్గురు శంకరాచార్యులువారు ఇట్లు విశద పరచినారు. సూర్యుడుదయించినను చక్కగా ప్రకాశింపకపోయినందున మంచుకనబడుటయు , చక్కగా ప్రకాశించుకాలములో మంచు కరిగిపోవుటయును మనకు అనుభవముగానున్నది. గనుక గీతా శ్లోకములుగూడ ఇట్లే వ్యాఖ్యానించినయెడల పైభావము లన్నియు సరిపోవును. బాగుగా ప్రకాశింపక పోయినందున మంచువలెనున్న మాయ యేర్పడుచు, బాగుగా ప్రకాశించుట వలన మంచు నశించునట్లు జానము బాగుగాప్రకాశించినయెడల అజ్ఞానము నశించునని సిద్ధాంతమగుచున్నది. ఇదివరలో చెప్పబడినట్లు ఉపాధికృతమైన ఆత్మయొక్కప్రకాశము ప్రాణస్పందనమున చలించిశరీరమంతటను ఇంద్రియములద్వారాబయటకు వ్యాపించుటచే బుద్ధికి అవివేకము కలిగి ఆత్మ నెరుంగక పోవు చున్నది. ఏలయనగా దీపము బాగుగా ప్రకాశించుచున్నను, గాలిచే చలించి అంతటను వ్యాపించుటవలన దాని ప్రకాశముచే చీకటిలోని వస్తువులను నిర్ణయము చేయలేనట్లును, ఆదీపమే చలింపక యున్నందున చీకటిలోని వస్తువులను చక్కగా నిర్ణయించగలిగినట్లును అగుచున్నది. దీపముబాగుగా ప్రకాశించుచుండగా, కారణములేనిదే ఆప్రకాశము చలింపరాదు. కారణముండితీరవలెను. మనకుప్రత్యక్షముగా వాయువు కారణముగా కనబడుచున్నది. ఇట్లే జ్ఞానము(Divine Light) ప్రాణస్పందనముచే చలించి వ్యాపించుచున్నది.

శ్రుతి॥ సాహిసర్వగతా సంవి త్ప్రాణస్పందేన చాల్యతేక!
చిత్తైకాగ్రద్య దోజ్ఞాన ముక్తం సముపజాయతే॥

తా॥ అంతటనుగల చిత్ప్రభ ప్రాణస్పందనవలన చలించు చున్నది, ఈ చలించుస్థితి మనస్సుగాను, చలింపకయున్నస్థితి బుద్ధిగాను చెప్పబడును. చలమైన మనస్సు ఏకాగ్రత నొంది నందున అనగా ప్రకాశము చలింపకయున్నందున బాహ్యనిరోధము గలిగి అంతర్ముఖమైన బుద్ధియగును. గనుకనే శ్రుతి స్మృతులలో,అంతర్ముఖుడు మాత్రమే ఆత్మదర్శనము చేయగలడనియు, బుద్ధిచేతనే ఆత్మగ్రాహ్య మగుననియు చెప్పబడుటకు కారణమైనది. ఇటులే వసిష్ఠమహర్షిగూడ బోధించి యున్నారు.

శ్లో॥ య: ప్రాణ పవనస్పంద చిత్తప్పంద స ఏవహి॥
ప్రాణస్పందక్షయే యత్నో కర్త వ్యో ధీమతోశ్చక్తై॥

వషిష్ఠరామాయణము.

తా॥ ఏప్రాణవాయువు చలనమును పొందినదో అదియే చిత్తస్పందనము (ఆత్మప్రకాశచలనము)అగుచున్నది. గనుక ప్రాణవాయువు క్షయముకొరకు ప్రయత్నము చేయవలెనని వివేకులు నిశ్చయమైయున్నది.

శ్లో॥ నవచ్ఛిద్రాన్వితా దేహా స్రవంతి గళికా ఇవ!
నైవ బ్రహ్మ న శుద్ధ: స్యా త్ప్ర మాన్బహ్మనవిందతి॥

వసిష్ఠరామాయణము.

తా॥ ఏప్రాణవాయువు చలనమును పొందినదో అదియే చిత్తస్పందనము (ఆత్మప్రకాశచలనము)అగుచున్నది. గనుక ప్రాణవాయువు క్షయముకొరకు ప్రయత్నము చేయవలెనని వివేకులు నిశ్చయమైయున్నది.

శ్లో॥ నవచ్ఛిద్రాన్వితా దేహా స్రవంతి గళికా ఇవ!
నైవ బ్రహ్మ న శుద్ధ: స్యా త్ప్ర మాన్బహ్మనవిందతి॥

వసిష్ఠరామాయణము.

నవద్వారములతో గూడుకొనిన యీదేహము చిల్లులు పడిన కుండవలెను నుండును. అందువలన జ్ఞానము స్రవించు చుండుటచే పరబ్రహ్మము స్వయముగా పరిశుద్ధమైనను, అట్లు ప్రకాశించుటలేదు. అనగా జీవుడు బ్రహ్మము నెరుంగ జాల కున్నాడు. గీతలోనున్న ఇట్లే బోధింపబడియున్నది.

శ్లో॥ నవద్వారే పురేదేహి నై వకుర్వన్న కారయన్

నవద్వారములతో గూడుకొనిన దేహమందున్న ఆత్మ కర్మయేదియు చేయించుటగానిలేదు. జీవుడు అజ్ఞానముచే బంధింపబడి కర్మలచే గలుగు సుఖదు:ఖాదులను అనుభవించుచున్నది. గనుక ఆ జీవశక్తి నవద్వారముల ద్వారా బయటకురాని స్థితిలో కర్మలు చేయుటగాని చేయించుటకుగాని జరుగుటలేదు. పైశ్లోక వ్యాఖ్యానములో జ్ఞానము నవద్వారముల ద్వారా బయటకు స్రవించుటచే, బ్రహ్మము స్వసిద్ధముగా పరిశుద్ధుడైనను, అట్లుగా ప్రకాశించక పోవుటచేగదా అజ్ఞానముగలిగి కర్మలకు కారణమగుచున్నది. గనుక నవద్వారములద్వారా జ్ఞానము స్రవించక పోయినందున బ్రహ్మము బాగుగా ప్రకాశించునని సిద్ధమగుచున్నది.

మరియు శ్రుతిలో:-

శ్లో॥ ద్వేబీజే చిత్త వృక్షస్య ప్రాణస్పందన వాసనే!

ఏకస్మిన్‌చ తయోఃక్షిణే క్షిప్రంద్వే అపినశ్యత:!

ముక్తికోపనిత్.

తా॥ మనస్సనెడి వృక్షమునకు ప్రాణస్పందన, వాసన అనెడి రెండుబీజములుగలవు, వానిలో ఒకటిఅయినను నశించినందున శ్రీఘ్రముగా రెండును నశించుననియు,వాసనాక్షయమే జీవన్ముక్తావసథయనియు అధ్యాత్మోపనిషత్తునందున గలదు. ప్రాణస్పందనమువలన మనస్సును, మనస్సువలన వాసనలును కలుగు చున్నవి. మరియు "దర్శన శ్రవణా ఇతివాసనాః' అని శ్రుతి వాక్యముగలదు. అనగా చూచుట,వినుట అనునవి మరల జ్ఞప్తికి వచ్చి సంకల్పములు కలుగును. గనుక ప్రాణస్పందనము వలన మనస్సు లేనియెడల దర్శనశ్రవణాదు లుండజాలవు. గనుక వాసనాక్షయ మనోనాశనమే మోక్షమని శ్రుతిలో గలదు. చూచుట, వినుట అనెడిక్రియలు లేనియెడల వానిని మనస్సు మరల చింతించుట యనెడిదిజరుగదు. అట్టి విషయములను గురించి సంకల్పమే కలుగదు.

శ్రుతి॥ క్రియానాశాచ్చింతానాశో చింతానాశాద్వానాక్షయ:

వాసనాపిక్షయో మోక్ష స్స జీవన్ముక్తి రిష్యతే॥

ఇదివరలో నుదాహరింపబడినను, పాఠకుల జ్ఞప్తి కొరకు మరల మరల వివరింపబడినది. అనుభవమునుబట్టి కూడ పైనవివరించి నట్లుగానే రుజవగుచున్నది. ఏలయనగా మనమొక విషయమునుగురించి గాఢముగా ఆలోచించుచుండగా శ్వాసోచ్ఛ్వాసములు బయటకురానట్లు కనుపించును. అప్పుడుఇంద్రియములకు తమతమవృత్తులు లేనట్లును, ఆలోచించిన విషయము గ్రాహ్యమగుచున్నట్లునులోకములో అందరకుఅనుభవమే. గనుకశ్రుతి, స్మృతి,యుక్తి,అనుభవములనుబట్టి ప్రాణస్పందన క్షయమే జ్ఞానమునకు కారణమని వ్యక్త మగుచున్నది. ప్రాణస్పందనము లేనియెడల మనస్సు బాహ్యమునుండి నిరోధింపబడి నిరోధింపబడి అంతర్ముఖముకాగా విక్షేపమనెడి మాయనశించిశుద్ధ సత్వమై ఆవరణము శేషించియుండును. ఆవరణమనెడి మాయ యున్నప్పటికిని, అది నిర్మలస్వరూపము గనుకను, తన నిజస్వరూపమగు ఆత్మను తెలిసికొనగలుగును. ఎట్లనగా గాలిలేనిచోట నున్న దీపమువలె, తెల్లనిగ్లాసు ఆవరించినను, తన నిజస్వరూపమునకు మార్పులేకుండ బాగుగాప్రకాశించుట మనకు అనుభవసిద్ధము. ఇందువలననే గీతలో "సత్వాత్సంజాయతే జ్ఞానం" సత్వ గుణముచే జ్ఞానముకలుగునని చెప్పబడుచున్నది. దీనినే జ్ఞాన మనియు, బుద్ధియనియు చెప్పుదురు. ఈసత్వగుణము యోగము( ప్రాణాయామము)చే కలుగునని కఠోపనిషత్తు నందును, దాని భాష్యమునందును వ్రాయబడియున్నది. "యోగేనాంతర్ముఖో బుద్ధిస్తతో నాశయతేతమః', యోగముచేబుద్ధి అంతర్ముఖమై పిదప అజ్ఞానమునకు అజమనియు, బుద్ధియనియు, భావము.అట్టి జ్ఞానముచేతనే ఆత్మ తెలియబడును.

శ్లో॥ "తాం యోగమితిమన్యంతే స్థిరా మింద్రియధారణాం

అప్రమత్తస్తదాభవతి యోగోహి ప్రభవావ్యయౌ॥

తా॥ స్థిరమగు బాహ్యాంతరింద్రియ ధారణను యోగమని పెద్దలు పలుకుచున్నారు. ఇట్టి యోగావసథయందు,అవిద్యచేత ఆత్మయందు అధ్యారోపితమైన అనృతస్వరూపము నశించును. యోగసిద్ధి సమయమునందు బుద్ధ్యాదికము చేష్టావిరహితమై యుండును.అందుచే ప్రమాదములు కలుగజాలవు. ఇంద్రియములకు స్థిరమైనధారణ యెప్పుడుకలుగునో అప్పుడే అప్రమత్తత్వము తప్పకకలుగుచున్నది. యోగము, ప్రభవాప్యయములు అనగా పుట్టుక, నాశముఅనుధర్మములు గలది. అనగా యోగాభ్యాసమువలన అంతకుముందు శరీరమందున్న రాగద్వేష చిత్త విక్షే పాది దుష్టగుణములునశించుటయు, సత్వ శుద్ధి, చిత్తవిక్షేపాదిరాహిత్యము కలిగి ఆవరణమనెడి శుద్ధసత్వము పుట్టుటయు కలుగును. కావున యోగము ప్రభవాప్యయములు గలదని పేర్కొనబడినది. ఇందుకు గీతలో 2/51:.

శ్లో॥ కర్మజం బుద్ధి యుక్తాహి ఫలంత్యక్త్వా మనీషిణః॥

జన్మబంధ వినిర్ముక్తా: పదం గచ్ఛం త్యనామయం:

యోగబుద్ధితో గూడుకొనిన అనగా చిత్త వృత్తి నిరోధమైన నిశ్చలజ్ఞానముతో గూడుకొనిన )వివేకముగలపండితులు కర్మఫలమును విడిచి జన్మబంధమునకు లోబడనివారలై సర్వోపద్రవరహితమైన మోక్షము పొందును.

శ్లో॥ యదాతే మోహకలిలం బుద్ధిర్వ్యతితరిష్యతి!

తదాగంతాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్యచ॥

ఎపుడు నీబుద్ధి మోహమును విడచి(అనగా విషయములను గూర్చి అంత: కరణమును ప్రవర్తింప జేసెడి మోహమును వదలి) పరిశుద్ధమగునో అపుడు నీకు వినవలసినదియు, విన్నదియు నిష్ఫలముగా తోచును, మనస్సు నిర్విషయమై,నిర్మలమై, స్వాధీన మయిన యెడల ఉపదేశములతో ప్రయోజనములేదు. జ్ఞానము తనంతటనే కలుగును. అట్టి జ్ఞానము వలననే నీవు తరింతువు. ఈశ్లోకము ననుసరించి యోగాభ్యాసముచే విక్షేప మనెడి మాయ నశించి నందున నిర్మల జ్ఞానము గలవాడై, కర్మబంధ నివృత్తి గలవాడై విషయములను, విషయాదులచే కలిగెడి మోహమును విడచి పరిశుద్ధాంత:కరణము గలవాడగును. అపుడు వానికి వినవలసిన దేమియు నుండదు. పూర్వము వినినదియు నిష్ప్రయోజన మగును. అంత:కరణశుద్ధి లేనిదే వినినను ప్రయోజనము లేదు. ఆ స్థితియందు యథార్థము బోధపడదు. ఏవని అంత:కరణము నిర్మలమై యుండనో వానికి జ్ఞానముస్వయముగా ఉదయించును. గనుక ఉపదేశముతో పనిలేదు. కనుక అంత:కరణ శుద్ధికి తగిన ఉపాయమే అత్యవసరము. దానికొరకు గురువు కావలసి యున్నదని బోధపడుచున్నది. యోగముచేత అంత:కరణశుద్ధిగలిగి తన యందు ఉదయించిన జ్ఞానముచే, ఆశుద్ధాంత:కరణ అను ఉపాధినుండి గూడ నివృత్తుడై సర్వోపద్రవరహితమగు మోక్షమును తనంతట తానే పొందును.

ఇంద్రియ నిగ్రహముచే ఆత్మదర్శనమగునని మనుస్మృతిలో గూడగలదు.

"ఇంద్రియాణాం నిరోధేన దేహే పశ్యంతి మానవా!"

పిదప ఈఆవరణము, ప్రారబ్ధకర్మ క్షయానంతరము మనస్సు అరూపమునుపొంది, పాలు పాలలోను, జలము జలములోను ఘృతము ఘృతములోనుకలసిపోయినట్లు,జలంసముద్రములోను కలసినట్లు నామరూపరహితమై, ఉపాధినివృత్తుడై జీవుడు పరమాత్మను పొందును. ఎట్లనగా జలము నదియను ఉపాధిని ఆశ్రయించియున్నపుడు నదీజలము అనగా గోదావరిజలము, గంగజాలము అనియు, ఆ జలమే సముద్రమును పొందినపుడు నదీజల మనుపేరు నశించి సముద్రజల మనుపేరు పొందునట్లు, జీవాత్మ ఉపాధినివృత్తియైనపిదప, పరమాత్మ యగుచున్నాడు.

శ్రుతి॥ "యథా జలేజలం క్షిప్తం క్షీరం క్షీరే,ఘృతం ఘృతే॥
అవిశేషో భవేత్త ద్వత్ జీవాత్మా పరమాత్మనో:॥
యథోదకే తో యమనుప్రవృష్టం అథాత్మ రూపో
నిరుపాధిసంస్థత:॥
నామరూ పేవిహాయత్రథావిధ్వాన్నామరూపాద్విముక్త:
పరాత్పరం పురుషమ పైతి దివ్యం॥

పై చెప్పబడిన బుద్ధియనెడి జ్ఞానముచేతనే మోక్షము కలుగును గాని ఆత్మానాత్మవిచారణచేసి దేహత్రయ విలక్షణుడైన పరమాత్మయే తానని తెలిసికొన్నంతమాత్రాన ఎన్నడును పరమార్థతత్వమును పొందుటకు శక్యముకాదు.

కామము(ఇచ్ఛ)లేకుండుటయే మోక్ష మని శ్రుతిస్మృతులు ఘోషించుచున్నవి. దీనినిబట్టి, క్రమక్రమముగా ఒక్కొక్క కోరికను త్యజించిన చాలుననియు జపతపాదులతో అవసరములేదని కొందరి యభిప్రాయమై యున్నది. ఏలయనగా కామక్రోధ లోభాదులచే ఆత్మజ్ఞానము నశించు చున్నది. గనుక ఈమూడింటిని పరిత్యజింపవలెను. అందువలన ఆత్మ జ్ఞానము నశింపక,
జ్ఞానము చక్కగా ప్రకాశించి మోక్షము సిద్ధించును అని గీతార్థము.

శ్లో॥ త్రివిధం నరకస్యేదం ద్వారం నాశన మాత్మన:॥
కామక్రోధ స్త థాలోభ స్తస్మాదేవ త్రయంత్యజేత్॥

ఇంకను శ్రుతిస్మృతులలో అనేకచోట్ల ఇట్లు చెప్పబడినది.

శ్లో॥ యత్రయత్ర భవేత్తృష్ణ సంసారం విద్ధి తత్రవై!
ప్రౌఢ వై రాగ్య మాశ్రిత్య వీతతృష్ణో సుఖీభవ॥

అష్టావక్రగీత

ఏ యవస్థలయందు కామము గలదో అచ్చటనే సంసారమున్నది. కనుక ధృఢమైన వైరాగ్యముచే కామమునుత్యజించి సుఖవికమ్ము.

శ్లో॥ కామబంధన మేవేదం నాన్యదస్తీహ బంధనం!
కామబంధన ముక్తోహి నేహభూయోపి జాయతే॥

వ్యాసవచనం.

తా॥ కామమే బంధనముగాని తదితర బంధనములేవియు లేవుగాన ఆ బంధమునుండి విముక్తి పొందినయెడల తిరిగి జన్మ యుండదు.

శ్రుతి॥ యదాసర్వే ప్రముచ్యంతే కామా యస్య హృదిశ్రితా:!
అథ మర్త్యో మృతోభవ త్యత్ర బ్రహ్మసమశ్ను తే॥

కఠోపనిషత్.

ఏకాలమందు, తన హృదయము నాశ్రయించిన సర్వకోరికలును వదలిపోవునో అపుడు వాడు మరణరహితుడై బ్రహ్మవేత్త యగుచున్నాడు. హృదయమునందలి కోరికలు అని చెప్పుటచే కోరికలన్నియు మనస్సు నాశ్రయించి యున్నవనియు గనుక మనోనాశనమే కోరికల నాశనమనియు వ్యక్తమగు చున్నది. ఇదేవిషయము దిగువ శ్రుతిస్మృతులలో నుదహరింప బడుచున్నది.

శ్లో॥ సంకల్ప మూలా: కామావైయజ్ఞాస్సంకల్ప సంభవా:।

మనుస్మృతి.

శ్లో॥ కామ జానామి కే మూలం సంకల్పత్వాంహి జాయతే-
నత్వాం సంకల్ప యిష్యామి తేనమే నభవిష్యసి॥

మహాభారతం-శాంతిపర్వం

తా॥ కామమునకు మూలము నేనెరుగుదును. అది సంకల్పము వలననే కలుగుచున్నది. అందుచే నేను సంకల్పించను గనుక నాకు కామము సంభవింపదు. కామముచే సంకల్పములును,సంకల్పముచే కామములును కలుగుచున్నవి.

శ్రుతి॥ చిత్త మేవహి సంసారో తత్ప్రయత్నేన శోషయేత్।
నుచ్చిత్తం తన్మయోభవతి గుహ్యమేత త్సనాతనం॥

తా॥ చిత్త మే సంసారము గనుక దానిని ప్రయత్నముచే శోషింప జేయవలెను. ఏయొక్క చిత్తము తన నిజ స్వరూపము దాల్చునో అదియే పరమ రహస్యమయి సనాతన మయిన పరమాత్మ యగుచున్నది.

శ్రుతి॥ ఉపాయ ఏక ఏనాస్తి మనసస్స్వన్యనిగ్రహే॥
మనసోభ్యుదయోనశో మనోనాశోమహోదయ:॥

ముక్తి కోపనిషత్

మనస్సును సంకల్పకాలమునందే అరికట్టుట ఒకేయుపాయము. అదిగాక మరియొక యుపాయము ఏదియులేదు. గనుక మనోనాశనమే గొప్పశ్రేయస్కరమగు సంసారనివృత్త్యుపాయమగుచున్నది. గీతలోగూడ ఇటులే బోధింపబడియున్నది.

శ్లో॥ సర్వసంకల్ప సన్యాసి యోగా రూఢస్త థోచ్యతే॥

సర్వసంకల్పములను విడుచుటయే యోగారూఢస్థి యని చెప్పుదురు. 'సర్వసంకల్ప సన్యాసి' అనుటచే కొందరు సర్వ కర్మల కోరికలను విడువవలెనని అభిప్రాయపడుదురు. గాని అట్లువ్యాఖ్యానింపరాదు. ఏలయనగా 'సంకల్పమాత్రసంభవోబంధ: అని నిరాలంబోపనిషత్తు బోధించుచున్నది. ఏసంకల్పమైనను కలుగుటయే బంధము. ఏలయనగా కోరికలు ఏమియు లేనియెడల సంకల్పములు నుండజాలవు.

శ్రుతి॥ సయదాకామోభవతి, తత్క్ర తుర్భవతి!
యత్క్ర తుర్భవతి తత్కర్మ కురుతే!తదభిసంపద్యతే!

బృహదారణ్యం

"యద్యద్ధికురుతేకర్మ తత్తత్కామస్య చేష్టితం॥"

బృహదారణ్యం.

తా॥ పురుష డేవస్తువును కోరునో దానికి తగిన సంకల్పములు కలుగును. ఏసంకల్పమును చేయునో దానికి తగిన కర్మ చేయును. ఎట్టికర్మలు చేయునో అట్టి ఫలమును పొందును. చేయుకర్మ లన్నియు వాని కామములతో కూడుకొనియేయుండును. గనుక ఎవని సంకల్పములు నశించునో వానికి ముక్తి అరచేతిలోనుండును.

శ్రుతి॥ యస్యసంకల్ప నాశస్యాత్తముక్తి: కరేస్థిత:॥

మండలబ్రాహ్మణోపనిషత్.

కామమునకు కారణము సంకల్పము, అనగా మనస్సు మనస్సుప్రాణస్పందనముచేచలించినందునఅసమాహితమగును. బుద్ధి వివేకహీనమగును. ఇందువలన ఇంద్రియాదులు స్వాధీనము కావనియు బుద్ధి క్షీణించుటచే ఆత్మ నెరుంగజాలదనియు ఇదివరలోనే శ్రుతి, స్మృతియుక్తులచే వివరింపబడినది, మనస్సు నిశ్చలత నొందు కాలమున ఆత్మ నెరుంగును. అనగా ఆస్థితి యందు మనకు శ్వాసోచ్ఛ్వాసలు కనుపించవు. జాగ్రదావస్థ యందు ఆరోగ్యవంతునికి శ్వాస బయటకు 12 అంగుళములు దూరము వ్యాపించును. ఆ సమయమునందు మనస్సునిశ్చలత నొందు కాలముకంటె జ్ఞానమునశించియున్నట్లు అనుభవమయి యున్నది. గాని నిద్రపోవుచుండగా జాగ్రదావస్థకంటె దీర్ఘముగా వ్యాపించుటయు మనకు అనుభవము. ఆ కాలమందు 24 అంగుళములు దూరము వ్యాపించియుండును. ఇందువలననే తమస్సైన నిద్రకలుగుచున్నది. అనగా ఆదశయందు పూర్తిగా తెలివినశించుచున్నది. జాగ్రదావస్థలోశ్వాస 12 అంగుళములును నిద్రావస్థలో 24 అంగుళములును సవికల్పసమాధిలో 4 అంగుళములును, నిర్వికల్పసమాధియైన ఏడవ జ్ఞాన భూమికయందు సర్వ ప్రాణవృత్తులును లయమగుచుండును. ఆదశయందు శ్వాస పూర్తికా లేకయేయుండును. అపుడు అజ్ఞానము పూర్తిగానశించుటచే ఏడవజ్ఞానభూమికలో జగుత్తు పూర్తిగానశించిగోచరింపకయే యుండి నూనె లేని దీపమువలె శమించును. దీనినే అరూప మనోనాశమని శ్రుతి చెప్పుచున్నది. ఈ అరూప మనోనాశమే ముక్తియనబడును.

శ్రుతి॥ అరూపస్తు మనోనాశోవై దేహీ ముక్తికోభవేత్!

ముక్తి కోపనిషత్.

ఇవన్నియు ప్రాణవాయువు స్పందనవలననే జరుగుచున్నది. లోకములోగూడ మనకుదీపమునుండి ఈ విషయములు అనుభవ సిద్ధమగుచున్నది. దీపముయొక్క కాంతి గాలియొక్క హెచ్చు తగ్గుల ననుసరించియే యుండును. వాయువు హెచ్చుకాకుండ నివారించుటకు మనము ఆ దీపమున కొక గ్లాసు అమర్చుచున్నాము. గాలి స్తంభించినపుడు దీపము చక్కగానిలచి వెలిగి నందున మనకు ప్రకాశము సమృద్ధిగానుండుటచే వస్తువులను బాగుగా గుర్తింపగలము. గాలిహెచ్చినచో దీపముచలించును.అందుచే ప్రకాశముతగ్గివస్తువులను చక్కగా గుర్తింపలేకపోవు చున్నాము. గాలి ఏమాత్రమును లేనిచో దీపము ఆరిపోవును. అటులనే మనలోని ప్రాణవాయువు స్తంభించినందున మనచేతి నాడులు ఆగిపోవుచున్నట్లున్నూ ,ప్రాణవాయువు లేనందున గూడ చేతినాడులు నిలచిపోయినట్లున్నూ కనుపించు చున్నది. ఈస్థితికి మరణమనియు, పూర్తిగాప్రాణవాయువు లయించుస్థితి సమాధియనియు చెప్పబడును. సమాధిస్థితిలో మరణించిరని యెవరును చెప్పలేరు. దీనినిబట్టి, ప్రాణవాయువు తనలో లయమైనయెడల, యుగ యుగపర్యంతము ఉండగలుగునని రుజువగుచున్నది. ఇట్లుప్రాణవాయువును లయముచేయుటకు,(1)బయటనున్నగాలినిపీల్చిస్తంభించుటగాని (2)లోపలనున్న ప్రాణవాయువును నిరోధించుటగాని ప్రయోజనములేదు. ముక్కు మూయకయే బయటిగాలిని లోనికిపీల్చిస్తంభింపకయే తనలో నున్నప్రాణవాయువునుతనస్వస్థానములో లయముచేయవలెను. ఈప్రాణవాయువు బలమునిచ్చుచున్నది. ఇదియే ఆహారము. ఏలయనగా సమాధిలో

ఆహారములేకయే శరీరము పోషింపబడుచున్నది. అదియేఆయువు ఏలయనగా తనలో ప్రాణమున్నంతకాలము మరణము సంభవించుటలేదు. ఇవన్నియు ఆత్మవలననే కలుగుచున్నవి.ఏలయనగా ఇవన్నియు ఆత్మ నుండియే పుట్టుచున్నవి.

శ్రుతి॥ తస్మా దాత్మన ఆకాశస్సంభూత:। ఆకాశాద్వాయు:।
వాయోరగ్ని:। అగ్నేరావ:। అధ్భ్య:పృథవీ।తానిపంచ
తన్మాత్రాణి గుణానిభవంతి॥ (పైంగలోపనిషత్)

తా॥ ఆత్మ ఆకాశమాయెను.ఆకాశమునుండి వాయువు,వాయువునుండి అగ్ని,అగ్నినుండిజలము,జలమునుండి పృధివి,పంచతన్మాత్రలైన శబ్ద,స్పర్శ, రూప,రస, గంధములున్ను,స్వాతిక రాజస తామసము లను గుణములును కలిగినవి. వాయువు చిదాకాశమగు జ్ఞాతయందును, ఆజ్ఞాత ఆత్మ యందును, లయమునొంది ఆత్మ మాత్రముగా ప్రకాశించును. ఏలయనగా చిదాకాశమునుండి వాయువు, వాయువునుండి అగ్న్యాదులు కలుగుటచే అంత:కరణ చతుష్టయమైన మనస్సు బుద్ధి చిత్తము, అహంకారములు దీనివలన ఏర్పడినవి. ఎట్లనగా పై చిదాకాశము సగము జ్ఞాతయు, మిగిలిన సగము నాలుగు భాగములు చేయగా వానిలో ఒక భాగమునందు వాయువు చేరినందున మనస్సును, మరియొకభాగమునందు అగ్ని చేరినందున బుద్ధియును, మరియొకభాగమునందు జలము చేరినందున చిత్తమును, మిగిలిన భాగములో పృథివిచేరినందున అహంకారమును ఏర్పడినవి.

శ్లో॥ ఆకాశస్య భూతస్య సార్థం జ్ఞా తేతికథ్యతే।
శేషార్థంచ చతుర్భాగాన్ కృత్వాసమ్మి శ్రమాచరేత్!
పవనే మిళితాకాశం భాగం మానస ఉచ్యతే!
అనలేమిళితాకాశం బుద్ధిరిత్యభిధీయతే!
జలేనమిళితాకాశం చిత్త మిత్యభిధీయతే!
పృథివ్యాం మిళితాకాశం అహంకార మితీరితం॥

విష్ణుయామళము.

గనుక వాయువు లేనియెడల అగ్న్యాదులుండజాలవు. వాని వలన నేర్పడిన అంత:కరణ చతుష్టయములు నుండజాలవు. గనుక అంత:కరణము లేనందున తత్ప్రతి బింబితుడైనజీవుడును దానివలన గలుగు గుణములును ఉండజాలవు. ఎట్లనగా నీటి యందు ప్రతిబింబించిన చంద్రుడు నీరులేనందున ఉండజాలడు గదా! పైశ్రుతి స్మృతులనుండియు, మరియు

శ్లో॥ ముఖనాసికయోర్మధ్యే ప్రాణస్సంచరతిప్సదా!
ఆకాశ:పిబతి ప్రాణం సజీవకేనజీవతి॥

ఉత్తరగీత.

తా॥ ప్రాణవాయువు ముఖనాసిక మధ్యలో అనగా దేహ మధ్యలో ఎల్లప్పుడు సంచరించుచున్నది. గనుక ఆ ప్రాణవాయువు భ్రూమధ్యలో నున్న చిదాకాశమున లయమునొంది నందున జీవుడుండజాలదు. మరియు శ్రుతిలో-ప్రాణమెచ్చట నుండి యుద్భవించినదో అచ్చటనే లయము నొందినందున మరలపుట్టదు అని బోధపడుచున్నది. "నతస్య ప్రాణాఉత్క్రామంతి!అతైన సమవలీయంతే" బృహదారణ్యకోపనిషత్! బయటివాయువును పీల్చి స్తంభించుట యోగాభ్యాసము కాదు. తనలోనే భ్రూమధ్యనుండి ఉద్భవించి అధోభాగమున దేహ మధ్యమున సదా సంచరించు ప్రాణవాయువును తనలో భ్రూమధ్యమందున్న ఆత్మస్థానమునందు లయము చేయవలెనని వ్యక్తమగుచున్నది. అట్లు అంగుష్ఠమాత్ర స్థానములో నున్న పరమాత్మయందు ప్రాణము లయము పొందినందున అంత:కరణమనెడి యుపాధి నశించుటచే జీవుడు పరమాత్మయే యగుచున్నది. ఎట్లనగా ఘటాకాశస్థితుడైన జీవుడు మహాకాశమైన పరమాత్మను చేరినట్లు మహాభారతములో గూడ మోక్షమార్గమును తెలియజేయు ధర్మమే ధర్మమనియు, బాహ్యేంద్రియములను, అంతరింద్రియములను యోగముచే నిగ్రహించి పరమాత్మయందు లీనమయిన మనస్సు గలిగియుండుటయే పరమధర్మమనియు, తదితరధర్మములతో పనిలేదనియు, తత్వజ్ఞాల యభిప్రాయముగా చెప్పబడియున్నది.

శ్లో॥ సహిధర్మ స్సువర్యాస్తో బ్రహ్మణ:పదవేదనం!
నై వధర్మీ నచాధర్మీ నచై వహి శుభాశుభి।
యస్స్యాదేకాసనేలీన స్తుష్ణీంకించి దచిన్మయన్!

మహాభారతం.

ఈ కారణముచేత వశిష్ఠులవారు మహాభారతమున శాంతి పర్వమున-మనస్సు ఇంద్రియములు ఏకాగ్రత నొందుటయే పరమ తపస్సనియు అదియే అన్ని ధర్మముల కంటెను శ్రేయస్కరమగు ధర్మమనియు, బోధించియున్నారు.

శ్లో॥ మనసశ్చేంద్రియాణాం చైకాగ్రం పరమంతప:!
తజ్జాయ సర్వధర్మేభ్యో సధర్మ:పర ముచ్యశే॥

మహాభారతం.

గనుక అనేక శ్రుతిస్మృతులుగూడ బాహ్యవృత్తి నిరోధమే మోక్షమని చెప్పుచున్నవి. ఆ బాహ్యవృత్తి నిరోధమునకు ప్రాణాయామము ముఖ్యావసర మని రుజువగుచున్నది. బాహ్యమునుండి మనస్సును మరలింపని యెడల జ్ఞాన మెన్నడును గలుగుదనియు, యోగాభ్యాసము చేయనియెడల చేయుచున్న కర్మలన్నియు బంధములగుననియు, అంత:కరణశుద్ధి కలుగదనియు గూడ గీతాసారమై యున్నది. ఇందువలననే గీతలో అనేక చోట్ల యుక్త, యోగ,

అను పదము లుపయోగింపబడి యున్నవి.

శ్లో॥ యుంజన్నేవం సదాత్మానం యోగీ నియత మానసః।
శాంతిం నిర్వాణ పరమాం మత్సంస్థా మధిగచ్ఛతి॥

గీత-6/15.

తా॥ నియమింపబడిన మనస్సుగల యోగాభ్యాసకుడు చెప్పబడినప్రకారము మనస్సును సమాధానము చేయుచున్న వాడై మోక్షమే ఉత్కృష్టముగా గలిగిన సంసారోప రీతిని పొందుచున్నాడు. గనుక అట్టి మనస్సమాధానము కొరకు యోగము సభ్యసింపలెను.

శ్లో॥ ఉపవిశ్యాసనే యుంజ్యాద్యోగ మాత్మవిశుద్ధయే॥

స్థిరాసనమునందు కూర్చుండి అంతఃకరణ శుద్ధి కొరకు యోగము నభ్యసింపవలెను. అని చెప్పుటచేతనే అంతఃకరణ శుద్ధికలుగుననిగీతావచనములనుండి గూడ వ్యక్త మగుచున్నది. ప్రవృతి నివృత్తులను కర్మలు రెండువిధములుగా నున్నవనియు నివృత్తి మార్గముచే అంతఃకరణ శుద్ధిగలిగి మోక్షప్రాప్తి కలుగుననియు చెప్పుటకు కారణమై యున్నది. "ప్రవృత్తించ నివృత్తించ ద్వివిధకర్మవైదికం" అనిమనుస్మృతియందును'కార్యం కర్మ అనిగీతయందును, చెప్పుటచే ప్రవృత్తి నుండినివృత్తి గలుగజేయు కర్మలు నివృత్తి కర్మలనియు, కార్యకర్మలనియు బోధ పడుచున్నవి. వేదములో ప్రవృత్తి నివృత్తులు కర్మలు రెండు విధములని చెప్పుచున్న వాక్యమునుండియే ప్రవృత్తి కర్మలచే నివృత్తి కలుగదని వ్యక్త మగుచున్నది. గాని ఈవాక్యము విషయమున కొందరు,నివృత్తి మార్గమన జ్ఞానమని, అభిప్రాయపడుదురు. అట్లేన నివృత్తి మార్గకర్మలను శబ్దమునకు కారణము లేకయే యుండును. ఏకారణముచేత గలిగిన వ్యవహారములు ఆకారణము లేనందున అవియుండజాలవు. ఎట్లనగా అజీర్తి చే కలిగిన రోగబాధలు అజీర్తి నివారణమైన పిదప ఆబాధలుండ జాలవని లోకములో అనుభవ సిద్ధమయి యున్నది. మరియు గాలిచే కలిగిన మేఘము గాలిచే పోగొట్టబడును.

శ్రుతి॥ వాయునాజాయతే మేఘః పునస్తేనై వజాయతే.

ప్రవృత్తి నివృత్తులు రెండునువ్యవహారములుగనుక కార్యము నివృత్తియు, కారణము వ్యవహారమును అగుచున్నది. ఏల యనగాకారణమైనవ్యవహారములుండుటచేదానినివృత్తి కొరకు చేయుప్రయత్నముకార్యమగును. ఎందువల్లననగా నివృత్తి కొరకుచేయుప్రయత్నముచేకార్యముసిద్ధించును. మనస్సుచేగలిగినవ్యవహారములుమనస్సు లేనందునయుండజాలవు. వ్యవహారము ఏమియు లేనిస్థితిమోక్షము. ఇందువలననే-"న్యాసఇతిబ్రహ్మ, బ్రహ్మోహిపరః" (తైత్తిరీయము) సర్వకర్మలను విడుచుటయే సన్యాసమని అదియే బ్రహ్మమనియు పైశ్రుత్యర్థము. కాని యిచ్చట ఒక సందేహమునకు కారణము గలదు. ఏమనగా నిద్రలోకర్మ లేవియు లేవు. వ్యవహారములులేవు. అట్టిస్థితి మోక్షమని శ్రుతిస్మృతులలో ఎచ్చటనులేదుగదా, కాని ఈ స్థితిలో వ్యవహారములు బీజాంకురములుగా నుండును. లేనిచో మరల జాగ్రదవస్థలో వ్యవహారములులేకయేయుండును. లోకములో బీజాంకురముల నుండియే వృక్షమగుచున్నది. మొదట వృక్షము కనుపించక పోయినను వృక్షమునకు కారణమగు బీజమున్నది. గాని మనస్సులయముపొందిన ఆబీజరూపముగూడ నశించును. ఇందువలననే అరూపమనోనాశమే మోక్షమని శ్రుతిలో చెప్పుటకు కారణము. ఈ కారణముచేతనే మనస్సును నిరోధించుట మోక్షము కానేరదని తత్త్వజ్ఞులయభిప్రాయము, చిత్తలయమే యోగమని వ్యాసభగవానునివాక్యమైయున్నది. ఈచిత్త మనే మనస్సు స్త్రీ యనియు, జీవశక్తియనియు, ఈశక్తి శివునినుండి యుద్భవించినదనియు, ఇందువలననే శివుని శిరస్సునందు తన భార్యయైన గంగ కలదనియు, ఆగంగ మూడులోకములోను ప్రవహించుచున్నదనియు చెప్పబడుచున్నది. ఆగంగయే జ్ఞాన గంగయనిభావము. ఈజ్ఞానగంగ చలించిక్రిందికిప్రవహించుటచే ఇంద్రియాదులతో చేరి వానికి జ్ఞానము ప్రకాశము కలుగజేయుచున్నది. దీనినే సరస్వతియనియు చెప్పుదురు. ఈశక్తి జిహ్వతో సంబంధించినందున వాక్కు కలుగుచుండుటచేత, "గీర్వాగ్వాణీ సరస్వతీ" యనిసరస్వతికి పేర్లుగలవు మరియు ఈశక్తి జ్ఞానమైన గంగ, శివునియందు ఐక్యమునొందినందున శివునితో రమించు కాలములోభార్యయగుచున్నది. ఇందువలననే శ్రుతియందును, గీతయందును, ఆత్మరతి,ఆత్మక్రీడ, అంతర్జ్యోతి, అంతరారామ,ఇత్యాదిపదములు గలవు. ఆత్మరతియనగా ఆత్మయందు రమించుటయనియు ఆత్మక్రీడయనగా ఆత్మయందు క్రీడించుట, అంత ర్జ్యోతి యనగా ఏజ్యోతి బైటకు నవద్వారములద్వారా ప్రకాశిస్తూ బైటనున్న పదార్థములను ప్రకాశింప జేయుచున్నదో ఆ జ్యోతిని బైటకురానీయక లోపలనే ప్రకాశింప జేయుటయని భావము. ఇట్లనుటచే బయటవ్యవహారములు పూర్తిగా లేక యుండవలెననియే అర్థమునిచ్చుచున్నది. అంతరా రామ యనగా-రామశబ్దమునకు రమఇతిరామః అనగా రమించువాడు రాముడు; తనశక్తియై ప్రకాశస్వరూపిణియైన జీవశక్తిని శివుడై రాముడైన తనయందు రమింపజేయువాడు రాముడు అంతరారామ యని చెప్పుటచే బయటికర్మలవలన కలుగు సుఖములను నిషేధించవలెననియు, లేనిచో వానికి అంతస్సుఖము కలుగ దనియు ఈవచనములనుండి గ్రాహ్యమగుచున్నది. గనుక ఈ జీవశక్తిని తనయందు భ్రూమధ్యలోవున్న శివుడై న పరమాత్మ యందు రమింపజేసి ఆ రమించుకాలములో అనుభవించుచున్న ఆనందమే బ్రహ్మానందము. ఆకాలమందు ఆత్మారాము డగు చున్నాడు. ఇట్లు ఆత్మయందు రమింపజేయుటకు చేయు కర్మలను కార్యకర్మలు అనియు, శాస్త్రితకర్మలు అనియు, ధర్మము లనియు, యోగమనియు, పెద్దలఅభిప్రాయమై యున్నది. ఇందు వలననే గీతలో,-

శ్లో॥ అనాశ్రిత: కర్మఫలం కార్యం కర్మ కరోతియ:।
ససన్యాసీచ యోగీచ ననిరగ్ని ర్న చాక్రియ:।
న్యహ్యసంవ్యస్త సంకల్పో యోగీభవతి కశ్చన॥ 5/5
యత్సాంఖ్యై: ప్రాప్యతేస్థానం తద్యోగై రపిగమ్యతే
ఏకం యోగంచ సాంఖ్యంచ య:పశ్యతిసపశ్యతి
సాంఖ్యయోగౌ వృథగ్బాలా:ప్రవదంతి నవండితా:।
ఏకమప్యాస్థితస్సమ్య గుభయోర్విందతే ఫలం। 5/4
శ్రుతి॥ యోగా త్సంజాయతే జ్ఞానం జ్ఞానాదోగ: ప్రవర్త తే।
యోగాజ్ఞాన పరోనిత్యం సయోగీ నప్రణస్యతి।
సన్యాసస్తు మహాబాహో దు:ఖమాప్తు మయోగత:।
యోగయుక్తో మునిర్బహ్మ చిరేణాధిగచ్ఛతి॥ 5/6
శ్లో॥ యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేంద్రియ:॥
సర్వభూతాత్మ భూతాత్మా కుర్వన్న పి నలిప్యతే॥ 5/7

తా॥ అర్జునా సన్యాసమనిదేనిని చెప్పుచున్నానో దానినే యోగమని యెరుంగుము. సంకల్పము గలవాడు యోగికాజాలడు. ఏమనగా సంకల్పమే బంధమని ఇదివరలోనే శ్రుతి స్మృతి ప్రమాణములచే చెప్పబడియున్నది. యోగాభ్యాసముచే మనస్సు లయముపొందునుగనుక సంకల్పమే యుండజాలదు.ఈకారణముచే యోగము సన్యాస మగుచున్నది.గాని కార్యమై నివృత్తి మార్గములగు కర్మలను ఆచరింపక అగ్ని హోత్రాది కర్మలు మానినంత మాత్రముచేత సన్యాసిగాని యోగిగాని కానేరడు, ఇందువలననే సాంఖ్య యోగములు రెండున్నూ వేరు, వేరు, అని బాలుడు పలుకుదురుగాని పండితులు చెప్పరు. ఎందువల్లననగా ఒక దానిని బాగుగా అభ్యసించినయెడల రెండింటియొక్క ఫలములను పొందుచున్నాడు, మరియు జ్ఞాననిష్ఠులచే పొందబడెడి ఆత్మావలోకనమే యోగ నిష్ఠులచే గూడ పొందబడును. ఇట్లు ఫలమొకటియే యగుటచే జ్ఞాన, యోగములు రెండును ఒకటియే అని చెప్పబడినది.ఏ యొక్కదాని నాచరించినను రెండవదాని నాచరింప నక్కర లేదు. గాని యోగము లేనియెడల సన్యాసము పొందుట కష్టము. యోగముతో కూడకొనిన జ్ఞాని త్వరలో బ్రహ్మమును పొందును. ఏలననగా యోగము నభ్యసించువాడు చిత్త శుద్ధి గలిగి, మనస్సు స్వాధీనమునందుంచుకొని, ఇంద్రియములను జయించి సమస్త భూతములయందు నుండు ఆత్మ తానుగాను,తాను సమస్త భూతములయందుండు ఆత్మ తానుగాను, తాను సమస్తభూతములయందుండు ఆత్మగాను,తలంచి కర్మలు చేసినను, వానిచే కట్టుబడదు. 'కర్మలుచేసినను ' అనుటచే కర్మలేవియు అట్టిజ్ఞానుల కుండవనియు గాని ప్రారబ్ధకర్మలు చేసినను వానిని బంధింపవు.అట్టికర్మలయందు తాను ప్రవృత్తుడైనను అట్టిప్రవృత్తులు తాను ఎరుంగకయేయుండును. ఒకడు మెయిల్ ట్రెయినుకు వెళ్లప్రయాణకాలము సమీపించు నపుడు, భోజనముచేయు చున్నను, ఆభోజనపదార్థముల రుచి మొదలగువానిగుర్తు వానికి లేకయే యుండును. ఎందువల్ల ననగా వానిలక్ష్యముమెయిలు బండి యందే యుండునుగాని భోజనపదార్థములయందుండదు. ఇట్లే జ్ఞానియగువాడు తన ప్రారబ్ధ కర్మల ననుభవించుచున్నను అందలి సుఖదు:ఖాదులను ఎరుంగకయే యుండును. గనుక జ్ఞానికి ప్రారబ్ధకర్మలు నామ మాత్రమై యుండును. ఆత్మజ్ఞానికి సంచిత, ఆగామికర్మలు జ్ఞానముచే నశించుననియు, ప్రారబ్ధకర్మలుమాత్ర మనుభవింపవలసియుండుననియు సర్వ వేదాంత సారమయి యుండటచే తదితర కర్మలు యేవియు నుండజాలవని వ్యక్తమగుచున్నది.ప్రారబ్ధకర్మలు ఎట్లుండునని ఒకశిష్యుడు, తనగురువును బ్రశ్నింపగా, ఆయన అనుభవసిద్ధముగా తనశిష్యునికి చూపించుటకు వారిద్దరును ఒక మహారణ్యములోనికి వెళ్ళిరి. అచ్చట నీడలేని చోట శిష్యుని కూర్చుండబెట్టి, గురువు భిక్షకొరకు సమీప గ్రామమునకు వెళ్ళెను. అంతలోనొక మహారాజు గురువును వెదకుచు శిష్యునివద్దకు వచ్చి ఆయన గ్రామాంతరము వెళ్ళిన విషయమును తెలుసుకొనెను. ఆమహారాజు, శిష్యుడున్న చోట డేరావేయించి వెంటనే తనసేవకులచే వంటలు మొదలగు సదుపాయములను చేయించెను. ఇంతలో గురువు తిరిగివచ్చెను. వెంటనే వారందరును రాజభోగ్యములగు భోజనము చేసిరి. ఇందువలన తెలియవలసిన దేమనగా,ఎండలో కూర్చున్న శిష్యునికినీడ ఏర్పడినది. రాజోచితమగు భోజనము మహారణ్యములో లభించినది. ఇట్లు తెలికయే, అప్రయత్నముగా ప్రాప్తమైనది. ప్రారబ్ధకర్మమని చెప్పబడును. ఇట్టి ప్రారబ్ధమును అనుభవింపనివారు జీవన్ముక్తావస్థను పొంద లేదని భావము.

మరియు లోకమునందు జ్ఞానముతో సమానమగు పదార్థమింకొకటిలేదు. ఆ జ్ఞానమును యోగాభ్యాససిద్ధుడు కాలాను గుణముగా తానే తనయందు పొందుచున్నాడు. ఇందుకు గీతలో 4/38.

శ్లో॥ నహిజ్ఞానేన సదృశం పవిత్రమిహవిద్యతే
తత్స్వయం యోగసంసిద్ధ: కాలేనాత్మ నివిందతి॥

యోగముచే కర్మలను విడచినవాడై,జ్ఞానముచే సంశయ విముక్తుడై, ధృఢమైన మనస్సుగలవాడైన పురుషుని కర్మలు బంధింపవు. యోగమనగా చిత్తవృత్తుల నిరోధము గనుక, అట్లు నిరోధించినపిదప ద్రష్ట పరమాత్మని చూడగలడు. అపుడు సర్వసంశయనివృత్తి కలుగును. ఆత్మతానేయనిఎరుంగక పోవుటకు పూర్వముగల సంశయములు సర్వమును నశించును. ఇందువలననే పతంజలి యోగసూత్రములో చిత్తవృత్తులు నిరోధించినపుడు ద్రష్టపరమాత్మ నెరుంగునని చెప్పబడియున్నది. ఇందుకు గీత 4/41,

ఇందుకు గీత 4/41,

శ్లో॥ యోగసంన్యస్త కర్మాణం జ్ఞానసంఛిన్న సంశయం
ఆత్మవంతర నకర్మాణి నిబధ్నంతి ధనంజయ ॥

గనుక ఓఅర్జునా! అజ్ఞానసంభూతమగు నీబుద్దిలోని సంశయమును జ్ఞానమనెడి ఖడ్గముచే ఖండించి పరమాత్మ సాధనభూతమగు యోగము ననుష్ఠింపుము. అందుచే నీకు గలిగిన శోక మోహములనుండి నివృత్తుడవగుదువు. గనుక లెమ్ము.

శ్లో॥ తస్మాదజ్ఞానసంభూతం హృత్ స్థం జ్ఞానాసినాత్మన:।
ఛిత్త్వైనం సంశయంయోగ మాతిష్ఠోత్తిష్ఠభారత॥ గీత 4/42

అట్టియోగముచే సమాహితుడవైనయెడల కర్మఫలములను విడచి నిష్ఠయందు పుట్టిన శాంతిని నీవు పొందగలవు. గాని ఇంద్రియ నిగ్రహములేని అసమాహితచిత్తుడు, కామ ప్రేరేపణచేత కర్మఫలములయందు ఆసక్తుడై బంధింపబడుచున్నాడు అని చెప్పటచే ఇంద్రియనిగ్రహము లేనివారు చేయు కర్మలు అన్నియు బంధహేతువులగునని నిశ్చయము శ్లో॥ యుక్త: కర్మఫలంత్యక్త్వా శాన్తిమాప్నోతి నైష్ఠికీం। అయుక్త: కామకారేణ ఫలేసక్తోనిబధ్యతే ॥ గీత : 5/12

గీతలో 2/39 నుండి 41 వరకు

శ్లో॥ ఏషాతే భిహితాసాంఖ్యే బుద్ధియోగాత్విమాం,శృణు
బుద్ధ్యాయుక్తో యయాపార్ధ కర్మబంధం ప్రహాస్యసి॥
నేహాభిక్రమనాశోస్తి ప్రత్యవాయోనవిద్యతే।
స్వల్పమన్యస్యధర్మస త్రాయతేమహతోభయాత్॥ 2/40
వ్యవసాయాత్మికాబుద్ధి రేకేహ కురునందన।
బహుశాఖాహ్యనంతాశ్చ బుద్ధయ్యోవ్యవసాయినాం॥ 2/41
యదావినియతంచిత్త మాత్మన్యేవావతిష్ఠతే।
నిస్పృహస్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతేతదా॥ 6/18
యస్యనాహంకృతోభావో బుద్దిర్యస్యనలిప్యతే।
హత్వాపి సఇమాన్‌లోకాన్ నహంతి ననిబధ్యతే। 18/17
ధృత్యాయయాధారయతే మన:ప్రాణేంద్రియక్రియా:।
యోగేనావ్యభిచారిణ్యా ధృతిస్సాపార్ధ సాత్వికీ॥ 18/33
దు:ఖమి త్యేవయత్కర్మ కాయక్లేశభయాత్త్యజేత్।
సకృత్వారాజసత్యాగం నై వత్యాగఫలంలభేత్॥
కార్యమిత్యేవయత్కర్మ నియతంక్రియ తేర్జున।
సంగంతక్త్వాఫలంచైన సత్యాగస్సాత్వికోమత:॥

తా॥ సాంఖ్యమనగా బుద్ధిచే తేలుసుకొనదగిన ఆత్మతత్త్వము. యోగమనగా ఆత్మజ్ఞానమును కలుగజేయు కర్మ. అట్టికర్మల నాచరించుటవలన పుణ్య పాప కర్మబంధములు వీడును. ఇందు వలననే దేవపితృకర్మలను ఆచరించుకాలమున ప్రాణాయామము వేదములో విధింపబడియున్నది. ఏలయనగా ఆకర్మల బంధనివృత్తి కొరకును,వానిఫలముకొరకును ప్రాణయామముచేయు వలయునని భావముయిన్నది. 2-40 గనుక అట్టి యోగాభ్యాసమునందు వ్యర్థప్రారంభము కానేరదుగాని యోగియైనవాడు నిత్యనైమిత్తి కాదికర్మలనాచరింపకపోయినందునగలుగు ప్రత్యవాయ దోషములున్నూ లేవు. ఈ యోగము కొంచెమైనను అభ్యసించినందున సంసారభయమునుండి రక్షించును. కారణమేమనగా, ''జిజ్ఞాసురపియోగన్య శబ్దబ్రహ్మాతివర్త తే''

గీత 6/64

యోగముచేయనిచ్ఛగలిగినంతమాత్రముచేత వేదోక్త కర్మానుష్ఠానఫలము నతిక్రమించుచున్నాడు. గనుకనేగీతలో-వేదముల యందున్ను,యజ్ఞములయందున్ను, అనగా దేవతాసంబంధమగు యజ్ఞములయందున్ను, తపస్సునందున్ను, అనగా కృచ్ఛ్ర చాంద్రాయణాది తపస్సునందున్ను, దానముల యందున్నూ, ఏ పుణ్యఫలము ఉపదేశింపబడినదో (-ఏలయనగా-''దానాద్భోగమవాప్నోతి, యజ్ఞాద్దేవత్వమాప్నోతి''-)యోగియైనవాడు ఆసమస్త ఫలములనుఅతిక్రమించుచున్నాడు.ఈయర్ధము నెరింగి, ఆదికారణమై, యుత్కృష్టమగు బ్రహ్మమును పొందుచున్నాడు.

శ్లో॥ ''వ్యవసాయాత్మికాబుద్ధి'' యనగా యోగముచేసమాహిత మనస్సు గలిగి, విక్షేపమునశించి శుద్ధసత్వము నొందిన బుద్ధియనిభావము. ఏలయనగా విక్షేపము యోగముచే నశించునని ఇదివరలోనే చెప్పబడియున్నది. విక్షేపములేని బుద్ధికి దేహాత్మభావన యుండజాలదు. గనుక దేహసంబంధమైనకర్మలు బహుశాఖలుగలవి గనుక, అట్టికర్మలు దేహాత్మబుద్ధి లేనివానికిఉండజాలవు, వ్యవసాయాత్మక బుద్ధిగలవానికి చిత్తవిక్షేపము నశించి శుద్ధసత్వమగు ఆవరణమాత్రము మిగిలియుండును. ఈస్థితిలో భిన్నభిన్నములగు సర్వభూతములయందును, అఖండమై, ఏకమై, నాశరహితమైనదియగు పరమాత్మస్వరూపమును జూచుచుండును. అట్టిజ్ఞానము సత్వగుణమువలన పుట్టినదానినిగా తెలియుము.

శ్లో॥ సర్వభూతేషు యేనై కం భావ మన్యయ మీక్షతే।
అవిభక్తంవిభక్తేషు తజ్ఞానంవిద్ధిసాత్వికం॥

గనుకవివేకహీనమైనబుద్ధి బహుశాఖలుగలదియని భావము. ఎవనిమనస్సు ఏకాగ్రతనుపొంది ఆత్మయందేయుండునో వాడు ఏకోరికయందును ఆశలేనివాడై యోగ (సమాధిని పొందిన వాడు) యని చెప్పబడుచున్నాడు. ఈస్థితినిపొందినవాడే నిష్కామముగా కర్మనాచరింపగలడని సిద్ధమగుచున్నది. గీత 18/17. ఏపురుషునికి నేననేడి భావములేదో,ఎవనిబుద్ధి లిప్తముకాదో, వాడు జనులనుచంపినను చంపిన వాడుకాడు. బద్ధుడుకాడు. దేహము తాను అనుభావముచేతనే, నేను అనెడి అహంకారము కలుగును. గనుకదేహము తానుకాదనియు, సర్వభూతముల యందున్న ఆత్మయేతాననియు, ఎరిగినవానిబుద్ధి లిప్తము కాక యుండును. అట్టివానిని పుణ్యపాప కర్మలు బంధింపవు. గీత 18/8-9. శరీరకష్టమునకు భయపడి, కర్మాచరణము దు:ఖతరమైనదని పరిత్యజించువాడు రజోగుణసంబంధమగుత్యాగము చేసినందున, కర్మత్యాగఫలమును పొందడు. కాని కర్మఫలమును విడిచి, నియతకర్మనుచేయదగిన దానినిగాయెంచి,ఎవడు ఆచరించునో, వాడుచేయు త్యాగము సాత్వికగుణము వలన బుట్టినదిగా తెలియవలెను. కార్యకర్మయనియు, శాస్త్రితకర్మయనియునిదివరలోచెప్పబడినది. గనుక మోక్ష హేతువగుకర్మలేనివృత్తి మార్గ కర్మలనియు, నియమితకర్మలనియు, కార్యకర్మలనియు గ్రహింపవలెను ఏలయనగా గీత 2/40.యోగియైన వాడు నిత్యనైమిత్తికాది. కర్మలనాచరింప నవసరములేదని గ్రాహ్యమగుచున్నది. యోగభ్యాసముకష్టమనితలంచి మానరాదు. అట్లుమానినందున కర్మఫలత్యాగముచే గలుగు సత్వగుణమును పొందుటకు శక్యముకాదు. యోగాభ్యాసము కష్టసాధ్యమైనను, ప్రాణములు,ఇంద్రియములు,వీని వ్యాపారములను నిశ్చలమగు యోగముచేతఎవడునియమించుచున్నాడో వానిధైర్యము సాత్వికమైనది మనస్సు, ప్రాణము ఇంద్రియములు-వీనివ్యాపారపమున్నంతకాలము జ్ఞానముకలుగదని ఇదివరలోనే శ్రుతిస్మృతులచే వివరింపబడియున్నది. అష్టావక్రగీతయందును. ఇటులనేబోధింపబడియున్నది.

శ్లో॥ ఆత్మనోదర్శనం యస్య సాదృశ్యమవలంబతే!
యస్యాస్తంతం నపశ్యంతి వశ్యన్యాత్మానమవ్యయం॥

ఎవడు కంటికి కనిపించు వస్తువులను ఆస్థతో...చూచు చున్నాడో వానికి ఇంద్రియవ్యాపార మున్నది. గనుక ఆత్మను చూడజాలడు. తానుచూచు వస్తువులయొక్క గుణదోషములు ఆత్మజ్ఞానికి తెలియనే తెలియవు. వస్తువుల గుణదోషములు తెలియగలిగినవానికి ఇచ్ఛా ద్వేషములు గలిగియే యుండును. ఇచ్ఛాద్వేషమున బుట్టిన ద్వంద్వరూపమైన సుఖ దు:ఖముల యందు మోహముచేత ఎల్లప్రాణులును జన్మసమయమునందే మూఢత్వమును పొందుచున్నారు. గనుక చిత్త శుద్ధిగలుగజేయు పుణ్యకర్మలు చేయువారు, వారిపాపములు నశించిన పిదప, ద్వంద్వగుణములైన సుఖదు:ఖములకు కారణ మగు అవివేకము నుండి విడువబడి నిశ్చల నియమముతో నన్ను కొలుచు చున్నారు. అని గీతయందు చెప్పబడి యున్నది.

గీత.7/27-28.

శ్లో॥ ఇచ్ఛాద్వేషనముత్థేన ద్వంద్వమోహేన భారత।
సర్వభూతానిసమ్మోహం సర్గేయాంతి పరంతప।
యేషాంత్వంతగతం పాపం జానానాంపుణ్య కర్మణా।
తేద్వంద్వమోహా నిర్ముక్తా భజంతే మాందృఢవ్రతా:॥

పుణ్యకర్మలచే, చిత్త శుద్ధిగలవారి పాపము నశించునని చెప్పుటచే పుణ్యకర్మలనగా ఉత్కృష్టకర్మలని యర్థము 'కృష్ట' యనగా లేవతీయుట అని యర్థము. ఉత్ అనగా పైకి అని యర్థము. 'ఉత్కృష్ట' అనగా సుషుమ్నను పైకి లేవతీయుటయను అర్థమగుచున్నది. అటుపైకి లేవతీయుట వలన ప్రకాశ స్వరూపమగు జ్ఞానశక్తికి ఊర్ధ్వగతిగలిగి, సుషుమ్నా ముఖమున, అంగుష్ఠమాత్రస్థానమున యున్న పరమాత్మయందు ఐక్యము గలుగును. ఆదశయందు జీవుడు అజ్ఞానముచే కలిగిన జన్మ జరామరణాదులచే గలుగు దు:ఖములనుండి నివృత్తుడగు చున్నాడని భావము.

శ్లో॥ యోగాగ్నిర్దహతి క్షిప్ర మశేషం పాపపంజరం।
ప్రసన్నంజాయతే జ్ఞానం జ్ఞానాన్ని ర్వాణమృచ్ఛతి॥

విష్ణుపురాణం.

తా॥ యోగాగ్నిచే పాపము లన్నియు నశించి జ్ఞానము ప్రసన్నమగును. అట్టి ప్రసన్నమైన జ్ఞానముచే నిర్వాణపదమైన మోక్షమును పొందును. యోగముచే ప్రాణవాయువు లయము పొందగా గాలిచలించనిచోట దీపము నిశ్చలముగా, ఊర్ధ్వాగ్రము గలిగియుండునట్లు జ్ఞానము నిశ్చలముగా నుండును. అట్టి జ్ఞానముగలవాడే యధార్థముగా శిఖగలవాడు. ఇతరులు వెంద్రుకలు మాత్రము శిఖగా ధరించినవారనియు శ్రుతి చెప్పుచున్నది.

శ్రుతి॥ అగ్నేరివ శిఖాతస్య యస్య జ్ఞానమయీశిఖా।
సశిఖీత్యుచ్యతే విద్వా నితరే కేశధారిణ:।

యోగశక్తిచే జ్ఞానశిఖ గలవాని కామము నశించి,బ్రహ్మభావముగలవాడగుచున్నాడని శ్రుతిలో చెప్పబడి యున్నది. "యోగేన గతకామానాం భావనా బ్రహ్మచక్షతే" కామమే పాపము గనుక అట్టి కామనివృత్తి గలవాడు ఇచ్ఛాద్వేషములైన ద్వంద్వములను విడువగలిగి మూఢత్వమునుండి నివృత్తుడగునని భావము. గనుక కర్మ చేయనంత మాత్రమున నైష్కర్మ్యసిద్ధి(కర్మశూన్యతయైన సన్యాసము ) కలుగదనియు అందుచే కర్మ చేయవలెననియు, గీతలో చెప్పబడియున్నది.

శ్లో॥ నకర్మణామనారంభా నైష్కర్మ్యం పురుషోశ్నుతే।
నచ సన్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి॥

అంత:కరణ శుద్ధి కలుగజేయు కర్మలను మానరాదనియు, మానినందున జ్ఞానముకలుగదనియు, జ్ఞానము కలుగనిదే జ్ఞాన సన్యాసము కానేరదనియు, భావము శ్రుతి॥ "బంధనం మనసో నిత్యం కర్మయోగ స్స ఉచ్యతే' త్రిశిఖ బ్రాహ్మణోపనిషత్, మనస్సును బంధించుటకు చేయు అభ్యాసము కర్మయోగమని పై శ్రుతి వచనముచే గూడ గ్రాహ్య మగుచున్నది. గనుక నివృత్తిమార్గములైన కర్మలను బోధించు కాలములో, కర్మ శబ్దమునకు, మనోలయముకొరకు చేయు యోగాభ్యాసమనియే అర్ధము గ్రహించవలసియున్నది. ఏలయనగా, గీతలో, 6వ అధ్యాయములో అర్జునుడు శ్రీకృష్ణపరమాత్మతో "నీవు చెప్పెడి సమత్వ మనెడి జ్ఞానము (అభేద దర్శనమనెడి జ్ఞానము) నాకు సిద్ధించుటలేదు. వాయువును స్వాధీనమున చేయుట ఎంత కష్టసాధ్యమో అటులనే మనస్సు స్వాధీనముకాదు" అని చెప్పగా శ్రీకృష్ణపరమాత్మ ఇట్లనియె "నీవు చెప్పినటుల మనస్సును స్వాధీనము చేయుట కష్టసాధ్యమే. అయినను అభ్యాసవైరాగ్యములచే నిగ్రహింపవచ్చును. గాని నీవు చెప్పినట్లు మనస్సును నిగ్రహింపని వానికి సర్వాత్మ భావన లభింపదనియే నిశ్చయము." గాని జ్ఞానము కలుగుటకు మనోనిగ్రహము తప్ప వేరుమార్గము లేదని వ్యక్త మగు చున్నది. మనస్సును యోగాభ్యాసముచే అరికట్టవచ్చును. మరియు దానిచే అణిమాద్యష్టసిద్ధులు కలుగును. ఈశ్వరత్వమును సిద్ధించును. ఈకారణము చేతనే యోగాభ్యాసముచే సిద్ధి పొందినవారిని యోగీశ్వరులని చెప్పుదురు. ఈశ్వరత్వము సిద్ధించిన యెడల సర్వసిద్ధులును కలుగును. ఏలయనగా ఈశ్వరుడు సర్వజగత్తులకు నియామకుడు, వానికి అసాధ్యముఏదియు లేదు. గనుక ఈశ్వరుడు ఆప్తకాముడు. శాస్త్రాదులలో సిద్దులను కాష్ఠవత్ అని చెప్పియున్నారు. కాని యోగాభ్యాసముచే కలిగిన సిద్ధులకు ఇది చెందదు. దేవతోపాసనవలన గలిగిన సిద్ధులు కాష్ఠమట్లు నిష్ప్రయోజనములు. అట్లుకానియెడల శ్రీకృష్ణపరమాత్మ బహుఆశ్చర్యకరమైన అనేక సిద్ధులను జూపించినట్లు శాస్త్రాదులలో గలదుగదా! అట్టివారిని భగవాననియు యోగీశ్వరుడనియు చెప్పుచున్నాము.

శ్లో॥ యం వినిద్రాజితశ్వాసాస్సంతుష్టా స్సంయతేంద్రియా:।
జ్యోతి:పశ్యంతి యుంజానాస్త స్మైయోగాత్మనేనమ:॥

ఆలస్యాది తామసవృత్తులు లేనివారును ప్రాణాయామము చేత సర్వేంద్రియములను వానివాని విషయముల యందు ప్రవర్తింపనీయక నిరోధించువారునుఅయిన యోగులు ధ్యానధారణ సమాధులచే ప్రకాశస్వరూపుడగు ఏపరమేశ్వరుని చూచుచుందురో ఆయోగాభ్యాససాధ్యుడగు శ్రీకృష్ణ పరమాత్మకొరకు నమస్కారము. ఈశ్లోకమునుండిగూడ శ్రీకృష్ణపరమాత్మ యోగాభ్యాసముచే సిద్ధిపొందినవాడని వ్యక్తమగుచున్నది. అట్టివాడు బోధించినది భగవద్గీత గనుక గీతావచనము లన్నియు యోగపరమై యుండును. ప్రతిఅధ్యాయావసానము నందును "బ్రహ్మవిద్యాయాంయోగశాస్త్రే" అనువచనముతో అధ్యాయము పూర్తి చేయబడుచున్నది. దీనినిబట్టియే గీతలో, బ్రహ్మపాప్తికి, యోగమవసరమని 18అధ్యాయములలోచెప్పబడుచున్నది. కానినిత్యనైమిత్తిక యజ్ఞయాగాదికర్మలేబ్రహ్మ ప్రాప్తికిమార్గమనికొందరియభిప్రాయము. గానిఅట్లుకానరాదు. ఎందువల్లననగా కర్మలుఅనేకములు,అనేకకర్మలయందాసక్తిగల మనస్సు బాహ్యప్రవృత్తి గలిగియుండగా అంతర్ముఖము కాజాలదు. ఎట్లనగా ఇంటిగుమ్మములో బయటికి చూచుచు అనగా బహిర్ముఖుడై కూర్చున్నవాడు బయటివ్యవహారములనే చూడగలుగునుగాని ఆ సమయమున లోపలివస్తువును చూడజాలడు. లోపలికి ముఖము త్రిప్పికూర్చున్నవాడు లోపలి వస్తువులనేచూడగలడుగాని బయటివిషయములనుచూడలేడు.శ్రుతిలో, జ్ఞానాజ్ఞానములు పరస్పరవిరుద్ధములని బోధింపబడి యున్నది. కనుక బాహ్యవ్యవహారమలనుండి విముక్తుడు కానిదే లోపలి ఆత్మను దర్శించలేడు. బాహ్యకర్మలైన యజ్ఞయాగాదుల నాచరించుచుండగా, దానివలన మనస్సుకు స్థిరవాసన లేర్పడి, పున:ఆ బాహ్యకర్మలయందే ప్రవర్తన వృద్ధియగును.

శ్రుతి॥ కర్మణావర్తతే కర్మతత్త్యాగాచ్ఛాంతి మాప్ను యాత్।
మరియు అగ్నిలో పుల్లనువేయునంతకాలము అగ్ని స్వయముగా చల్లారునని చెప్పుటయెట్లు?శ్రుతియు నిట్లేబోధించుచున్నది.

శ్లో॥ యధానిరింధనోవహ్ని స్వయోనాముపశామ్యతి।
తధావృత్తిక్షయాచ్ఛిత్తం స్వయోనావుశామ్యతి॥

అగ్నిలో పుల్లలు వేయనియెడల అగ్ని స్వయముగానే నశించుట లోకములో అనుభవసిద్ధమైయున్నది. అందువలన కర్మలు చేయుచున్నంతకాలము నైష్కర్మ్య సిద్ధికలుగదని సిద్ధమగుచున్నది. మరియు కర్మలన్నియు కామముతో కూడుకొనినవి గనుక, అనేక కర్మలనాచరించువానికి సమాధి సిద్ధింపదు. సమాధిసిద్ధింపనిదే అజ్ఞానము నశింపదు. అజ్ఞానము నశింపనివానికి, ఆత్మయందున్న సుఖము లభించదనియు శ్రుతిస్మృతులయభిప్రాయము.మనెడి జ్ఞానము (అభేద దర్శనమనెడి జ్ఞానము) నాకు సిద్ధించుటలేదు. వాయువును స్వాధీనమున చేయుట ఎంత కష్టసాధ్యమో అటులనే మనస్సు స్వాధీనముకాదు" అని చెప్పగా శ్రీకృష్ణపరమాత్మ ఇట్లనియె "నీవు చెప్పినటుల మనస్సును స్వాధీనము చేయుట కష్టసాధ్యమే. అయినను అభ్యాసవైరాగ్యములచే నిగ్రహింపవచ్చును. గాని నీవు చెప్పినట్లు మనస్సును నిగ్రహింపని వానికి సర్వాత్మ భావన లభింపదనియే నిశ్చయము." గాని జ్ఞానము కలుగుటకు మనోనిగ్రహము తప్ప వేరుమార్గము లేదని వ్యక్త మగు చున్నది. మనస్సును యోగాభ్యాసముచే అరికట్టవచ్చును. మరియు దానిచే అణిమాద్యష్టసిద్ధులు కలుగును. ఈశ్వరత్వమును సిద్ధించును. ఈకారణము చేతనే యోగాభ్యాసముచే సిద్ధి పొందినవారిని యోగీశ్వరులని చెప్పుదురు. ఈశ్వరత్వము సిద్ధించిన యెడల సర్వసిద్ధులును కలుగును. ఏలయనగా ఈశ్వరుడు సర్వజగత్తులకు నియామకుడు, వానికి అసాధ్యముఏదియు లేదు. గనుక ఈశ్వరుడు ఆప్తకాముడు. శాస్త్రాదులలో సిద్దులను కాష్ఠవత్ అని చెప్పియున్నారు. కాని యోగాభ్యాసముచే కలిగిన సిద్ధులకు ఇది చెందదు. దేవతో పాసనవలన గలిగిన సిద్ధులు కాష్ఠమట్లు నిష్ప్రయోజనములు. అట్లుకానియెడల శ్రీకృష్ణపరమాత్మ బహుఆశ్చర్యకరమైన అనేక సిద్ధులను జూపించినట్లు శాస్త్రాదులలో గలదుగదా! అట్టివారిని భగవాననియు యోగీశ్వరుడనియు చెప్పుచున్నాము.

శ్లో॥ యం వినిద్రాజితశ్వాసాస్సంతుష్టా స్సంయతేంద్రియా:।
జ్యోతి:పశ్యంతి యుంజానాస్త స్మైయోగాత్మనేనమ:॥

ఆలస్యాది తామసవృత్తులు లేనివారును ప్రాణాయామము చేత సర్వేంద్రియములను వానివాని విషయముల యందు ప్రవర్తింపనీయక నిరోధించువారునుఅయిన యోగులు ధ్యానధారణ సమాధులచే ప్రకాశస్వరూపుడగు ఏపరమేశ్వరుని చూచుచుందురో ఆయోగాభ్యాససాధ్యుడగు శ్రీకృష్ణ పరమాత్మకొరకు నమస్కారము. ఈశ్లోకమునుండిగూడ శ్రీకృష్ణపరమాత్మ యోగాభ్యాసముచే సిద్ధిపొందినవాడని వ్యక్తమగుచున్నది. అట్టివాడు బోధించినది భగవద్గీత గనుక గీతావచనము లన్నియు యోగపరమై యుండును. ప్రతిఅధ్యాయావసానము నందును "బ్రహ్మవిద్యాయాంయోగశాస్త్రే" అనువచనముతో అధ్యాయము పూర్తి చేయబడుచున్నది. దీనినిబట్టియే గీతలో, బ్రహ్మప్రాప్తికి, యోగమవసరమని 18అధ్యాయములలోచెప్పబడుచున్నది. కానినిత్యనైమిత్తిక యజ్ఞయాగాదికర్మలేబ్రహ్మ ప్రాప్తికిమార్గమనికొందరియభిప్రాయము. గానిఅట్లుకానరాదు. ఎందువల్లననగా కర్మలుఅనేకములు,అనేకకర్మలయందాసక్తిగల మనస్సు బాహ్యప్రవృత్తి గలిగియుండగా అంతర్ముఖము కాజాలదు. ఎట్లనగా ఇంటిగుమ్మములో బయటికి చూచుచు అనగా బహిర్ముఖుడై కూర్చున్నవాడు బయటివ్యవహారములనే చూడగలుగునుగాని ఆ సమయమున లోపలివస్తువును చూడజాలడు. లోపలికి ముఖము త్రిప్పికూర్చున్నవాడు లోపలి వస్తువులనేచూడగలడుగాని బయటివిషయములనుచూడలేడు.శ్రుతిలో, జ్ఞానాజ్ఞానములు పరస్పరవిరుద్ధములని బోధింపబడి యున్నది. కనుక బాహ్యవ్యవహారమలనుండి విముక్తుడు కానిదే లోపలి ఆత్మను దర్శించలేడు. బాహ్యకర్మలైన యజ్ఞయాగాదుల నాచరించుచుండగా, దానివలన మనస్సుకు స్థిరవాసన లేర్పడి, పున:ఆ బాహ్యకర్మలయందే ప్రవర్తన వృద్ధియగును.

శ్రుతి॥ కర్మణావర్తతే కర్మతత్త్యాగాచ్ఛాంతి మాప్ను యాత్।

మరియు అగ్నిలో పుల్లనువేయునంతకాలము అగ్ని స్వయముగా చల్లారునని చెప్పుటయెట్లు?శ్రుతియు నిట్లేబోధించుచున్నది.

శ్లో॥ యథానిరింధనోవహ్ని స్వయోనావుపశామ్యతి।
తథావృత్తిక్షయాచ్చిత్తం స్వయోనావుశామ్యతి॥

అగ్నిలో పుల్లలు వేయనియెడల అగ్ని స్వయముగానే నశించుట లోకములో అనుభవసిద్ధమైయున్నది. అందువలన కర్మలు చేయుచున్నంతకాలము నైష్కర్మ్య సిద్ధికలుగదని సిద్ధమగుచున్నది. మరియు కర్మలన్నియు కామముతో కూడుకొనినవి గనుక, అనేక కర్మలనాచరించువానికి సమాధి సిద్ధింపదు. సమాధిసిద్ధింపనిదే అజ్ఞానము నశింపదు. అజ్ఞానము నశింపనివానికి, ఆత్మయందున్న సుఖము లభించదనియు శ్రుతిస్మృతులయభిప్రాయము.

శ్లో॥ సమాధి నిర్ధూతమలస్యచేతసో నివేశితస్యాత్మని
యత్సుఖంభవేత్ । నశక్యతే వర్ణయితుంగిరా
తదాన్వయం తదంత: కరణేనగృహ్య తే ॥ ( భాగవతం.)

తా॥ సమాధిచేత పోగొట్టబడినమాలిన్యములు గలిగి(రాగద్వేషాదిమాలిన్యపములు) పరమాత్మయందు చేర్చబడిన చిత్తమునకు ఎటువంటి సుఖముకలుగునో ఆసుఖమును వాక్కుచే వర్ణించుటకుశక్యముగాదు. నిర్మలమైనస్వబుద్ధిచేతనే గ్రహింపదగినది. ఇచట విక్షేపమనెడి మాయచేగలుగు ద్వంద్వములగు రాగద్వేషాదులు లేనిబుద్ధిచేతయనగా రజస్త మనస్సులుపూర్తిగ నశించిన శుద్ధ సత్వమైన జ్ఞానముచేత ఆత్మసుఖము ననుభవింపగలుగునని భావము.

శ్రుతి॥ సమాధినా వికోల్పోయం యదాద్వైతాత్మదర్శనం॥"

మాండూక్యోపనిషత్.

సమాధిచేత వికల్పములు పోగొట్టబడినందున అద్వైతమగు ఆత్మనుదర్శించగలడు. దీనినుండి కేవలము ఆత్మానాత్మ బోధల వలన ఆత్మను తెలిసికొనుట శక్యముకాదనియు స్వబుద్ధిచేతనే యనగా తనజ్ఞానముచేతనే తన్ను తెలిసికొనగలడని గ్రాహ్య మగుచున్నది.. గనుక శాస్త్రము, యుక్తి-వీనిని బట్టి విచారించి చూడగా బాహ్య నివృత్తివలననే జ్ఞానముకలుగునని వ్యక్తమగుచుండగా, బాహ్యకర్మలగు యజ్ఞయాగ వ్రత, జప, దానాదులచే అంత:కరణశుద్ధి గలిగి జ్ఞానముకలుగునని చెప్పుట కేవలము అయుక్తముగా నున్నది. అటువంటి బాహ్యకర్మల వలన గలుగు పుణ్యముచే పుణ్యలోకములను పొందుననియు, ఆపుణ్యఫలము అనుభవించినపిదప మానుషజన్మముగాని, దాని కంటె హీనతరమగు జన్మములుగాని పొందవచ్చునని శ్రుతి వాక్యముగలదు.

అధై కయోర్ధ్వ ఉదాన: పుణ్యేన పుణ్యంలోకం నయతి।
పాపేన పాపము భాభ్యామేన మనుష్యలోకం।.

ప్రశ్నో పనిషత్.

ఉదానవాయువు పుణ్యజీవులను పుణ్యలోకమందును, పాపులను పాపయోనులందును, పుణ్యపాపములు రెండును మిశ్రమమైన యెడల మానుషజన్మము నందును ప్రవేశింపజేయును.

శ్రుతి॥ ఇష్టాపూర్తం మన్యమానా వరిష్ఠ నాన్యశ్రేయో వేద
యంతేప్రమూఢా:। నాకస్యపృష్ఠే తే సుకృతేనుభూత్వా
అనుంలోకం హీనతరంవా విశన్తి॥ అవిద్యాయా బహు
ధా వర్త మానావయం కృతార్థా ఇత్యభిమన్యంతిబాలా:।
యాకర్మినో నప్రవేదయంతి రాగాత్తే నాతులోకాచ్యవన్తే॥ ముండకోపనిషత్.

యాగాదిశ్రౌతకర్మలును, వాపీకూపతటాకాది స్మార్తకర్మలును ముఖ్యముగా పురుషార్థసాధనములుగా తలంచి మూఢ జనులు వానినే ఆచరించుచున్నారు.

మోక్షమను పరమపురుషార్థ మున్నదనియు, దానికిసాధనమగు ఆత్మతత్త్వజ్ఞాన మొకటి యున్నదనియు తలంపరు. అట్టి వారు సుకృతకర్మ సాధ్యమగు స్వర్గలోకమందు భోగముల ననుభవించిన పిదప మనుష్యజన్మమైనను పొందవచ్చును, లేదా అంతకంటె హీనతరమైన మృగపక్ష్యాది జన్మమైనను పొందవచ్చును. అజ్ఞానముచేత యజ్ఞయాగాదికర్మలయందనేకవిధములుగాప్రవర్తించి మేము కృతార్థుల మైతిమని అనేకులు తలంతురు. కర్మఫలముచేత స్వర్గాదులందు రాగముగలిగి కర్మ నిష్ఠులై పరమ తత్త్వార్థము నెరుంగక, యాగాది కర్మలచే సంపాదింపబడిన స్వర్గాదిఫలభోగము నశింపగానే తుదకు దు:ఖాక్రాంత చిత్తులై స్వర్గలోకమునుండి దిగి యీలోకమునందు ప్రవేశింతురు.పైశ్రుతి ప్రమాణమువలన శ్రౌతస్మార్తకర్మలు పురుషార్థ సాధనములు కావనియు, అజ్ఞానము చేతనే యజ్ఞాదికర్మలు అనేక ప్రకారముగా ప్రవర్తింపజేయుననియు, స్వర్గాదుల యందలి రాగమువలననే అట్టి స్వర్గఫలములను ఇచ్చుచున్న శ్రైతస్మార్త కర్మల నాచరించుచున్నారనియు, వారు పరమ తత్త్వజ్ఞానము నెరుంగ జాలరనియు, బోధపడుచున్నది. ఇందు వలన యీకర్మలన్నియు, బంధ హేతువులేగాని మోక్షసహకారులు కావనియు, శ్రుతియందు బోధింపబడుచున్నది.

"దేవమనుష్యా ద్యుపాసనా కామసంకల్పోబంధ:"

"వర్ణాశ్రమధర్మకర్మ సంకల్పో బంధ:"

"యజ్ఞవ్రత తపోదాన విధివిధానజ్ఞాన సంకల్పోబంధ:

నిరాలంబోపనిషత్.

దేవమనుష్యోపాసన కామముతో గూడుకొనినది గనుక బంధము, వర్ణాశ్రమ కర్మలన్నియు బంధమేయనియు, -ఏల యనగా సర్వాశ్రమ ధర్మములును దేహసంబంధాములు గనుక మాయచే కల్పింపబడినవి.

శ్రుతి సర్వాశ్రమాదయో దేహే మాయాయ పరికల్పితా:"

నారదపరి వ్రాజకోపనిషత్

గనుక, యజ్ఞము, వ్రతము, తపస్సు - విధివిధానము లన్నియు, బంధములేయని గీతలోను చెప్పబడియున్నది.

శ్లో॥ త్రైవిద్యా మాం సోమపా: పూతపాపా।
యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయంతే।
తేపుణ్యమాసాద్య సురేంద్రలోక మశ్నంతిదివ్యాన్ దివి
దేవభోగాన్।
తేతంభుక్త్వాస్వర్గలోకం విశాలం।
క్షీణేపుణ్యే మర్త్యలోకేవిశంతి।
ఏవంత్రయీధర్మ మనుప్రపన్నా గతాగతం కామకామాలభంతే॥

తా॥ ఎవరు ఋగ్యజుస్సామవేదములందు నిష్ఠగలవార లై కేవలము ఇంద్రాదులనుగూర్చి యజ్ఞయాగములను చేసి తచ్ఛేషంబగు సోమపానమునుజేసి పాపములను నశింపజేసుకొని స్వర్గప్రాప్తిని కోరుచున్నారో అట్టివారుపావనమగుఇంద్రలోకమునుపొంది దేవతాసుఖముల ననుభవించి, వారవారి పుణ్య కర్మఫలము నశించినపిదప మరల మర్త్యలోకమునందు పుట్టుచున్నారు. మర్త్యలోకమనగా మరణముగల లోక మని అర్థము. అందువలన తిరిగి మనుష్యజన్మమే కలుగనని నిశ్చయము లేదు. ఏ జీవిగానైనను పుట్టవచ్చును.

గీత॥ యామిమాం పష్పితాంవాచం ప్రవదన్త్యవిపశ్చిత:॥
వేదవాదరతా: పార్థ నాన్యదస్తీ తివాదిన:॥
కామాత్మాన: స్వర్గవరా జన్మకర్మ ఫలప్రదాం॥
క్రియావిశేష బహులాం భోగై శ్వర్యగతింప్రతి॥
భోగై శ్వర్య ప్రసక్తానాం తయావహృతచేతసాం
వ్యవసాయాత్మికాబుద్ధి స్సమాధౌ నవిధీయతే॥

తా॥ ఓ యర్జునా, వేదములయందు ఫలములను తెలిపెడి అర్థ వాదములకు ప్రియులును, స్వర్గమే పరమ పురుషార్థమని తలంచి దానికంటె అన్యము విశేషఫలప్రదము లేదనువారును, ఈషణత్రయములగు పుత్రమిత్ర కళత్రాదులయందాశగల వారును, అగు అవివేకులు భోగైశ్వర్య ప్రాప్తికై, అనేక భిన్నభిన్న కర్మములను చెప్పునవియు, పుష్పములనుమాత్రము కంటికింపుగా పూచి ఫలములనీయని వృక్షముల వంటివియు, కేవలము చెవులనానందింపజేయు మాటలచే, మోసపోయిన వారై భోగైశ్వర్యములందాసక్తి గలిగినవారికి సమాధి యందు మనస్సుకు నిశ్చలత కలుగదు. అనగా బాహ్య వ్యవహారముగల మనస్సుకు నిశ్చలత గలుగదనియు, మనస్సు నిశ్చలము కానియెడల సమాధిసిద్ధింపదనియు భావము, గీతలో 3/7.

శ్లో॥ యస్త్వింద్రియాణి మనసా నియమ్యారభ తేర్జున।
కర్మేంద్రియై: కర్మయోగ మసక్తస్స విశిష్యతే॥

తా॥ ఎవడు మనస్సుచేత ఇంద్రియములను నిగ్రహించి ఫలాపేక్ష లేనివాడై కర్మేంద్రియములచే కర్మయోగము ననుష్ఠించునో వాడధికుడుగా చెప్పబడుచున్నాడు. కర్మాచార్యుడు క్రింది శ్లోకమునందు చెప్పబడిన మిధ్యాచారునికంటె శ్రేష్ఠుడు, దీనిని బట్టి ఇంద్రియనిగ్రహము లేనికర్మాచరణము వలన బంధము కలుగుననియు, పూర్తియగు కర్మపరిత్యాగమే మిక్కిలి శ్రేయస్కరమనియు అర్థము ధ్వనించుచున్నది. అట్లుకానిచో, బ్రహ్మచర్యము

కంటె గృహస్థము, గృహస్థము కంటె వానప్రస్థము, వానప్రస్థము కంటె సన్యాసము, సన్యాసము కంటె అతి వర్ణాశ్రమము శ్రేష్ఠమని బోధించిన స్మృతి వచనమునకు అర్థములేకయే యుండును.

శ్లో॥ బ్రహ్మచారీ గృహస్థశ్చ వానప్రస్థశ్చ భిక్షుకః।
అతివర్ణాశ్రమీ తేపి క్రమాత్ శ్రేష్ఠావిచక్షణాః॥

సూతసంహిత

దీనిని బట్టి, సర్వవర్ణాశ్రమధర్మములు బంధమే యనియు అతివర్ణాశ్రమమే మోక్షమనియు తెలియుచున్నది.

శ్రుతి॥ సర్వాశ్రమాచారయుతా విమూఢాః కర్మాను సారేణ
ఫలంలభంతే। వర్ణాది ధర్మంహి పరిత్యజన్తః స్వానంద
తృప్తాః పురుషాభవంతి॥ వర్ణాశ్రమంసావయవం
స్వరూపం ఆద్యంతయుక్తం హ్యతికృచ్ఛ సూత్రం
పుత్రాదిదేహే ష్వభిమానశూన్యం భూత్వావసేత్సౌఖ్యతమే హ్యనన్తతః

మైత్రేయ్యుపనిషత్.

బ్రాహ్మణాది వర్ణ భేదమును, గృహస్థాద్యాశ్రమ భేదమును దేహాభిమానము గలవానికే గలుగును. అట్టిమూఢుడు వర్ణాశ్రమ ధర్మము ననుసరించి చేయుకర్మఫలముల ననుభవించును. గనుక వర్ణాశ్రమాది ధర్మములను త్యజించినవాడు ఆత్మానంద పూర్ణుడగును. మిగులకష్టములనిచ్చు సాంగములగు ఆద్యంతములుగల వర్ణాశ్రమాచారములను పుత్రాది దేహాభిమానముతోగూడ పరిత్యజించి పరమానందాత్మ నిరతుడుకావలెను. ఇటులనే గీతలోగూడ బోధింపబడినది.

శ్లో॥ త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున।
నిర్ద్వంద్వో నిత్యసత్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్॥

వేదములు త్రైగుణ్యవిషయములు, సత్త్వరజస్త మోగుణములతో గూడుకొన్నవి. గనుక వీనివలన సుఖదుఃఖములు గలుగుజేయును. అందుచేత నీవు త్రిగుణరహితుడవై, యోగ క్షేమములు లేనివాడవై (అనగా-అప్రాప్య వస్తువుల సిద్ధి యోగము; దానిని రక్షించుటక్షేమము.) గనుక కోరికలు విడిచి ప్రారబ్ధకర్మవశాత్ ప్రాప్తమైన దానితో తృప్తినొంది, ఎల్లపుడును నిర్మలస్వరూపుడవుకమ్ము. ఏలయనగా ప్రకృతియందుబుట్టిన సత్వరజస్త మస్సులుమూడున్ను దేహమందున్న అవ్యయుడగు దేహిని బంధించును.

సత్వంరజస్తమ ఇతిగుణాః ప్రకృతిసంభవాః॥
నిబధ్నంతి మహాబాహోదేహేదేహిన మవ్యయం॥

గీత 14/5.

మోక్షేక్షగలవానికి తదితర కర్మలయందు ప్రయోజనము లేదు. కర్మలు మోక్షసాధనములుకావు. సకలమైన నిత్య నైమిత్తిక కామ్యనిషిద్ధ కర్మలయందును పురుషుడు ఏహేతువు చేత ప్రవర్తించుచున్నాడో, ఆహేతువుమిథ్యాజ్ఞానమని చెప్పబడును. ఇది అనాదినుండియు కలుగుచున్నది గనుక అనాద్య జ్ఞానము. ఈయనాద్య జ్ఞానముచే నావరింపబడి జీవాత్మ సకల కర్మలను ఆచరించుచు సర్వానర్థములను అనుభవించుచున్నాడనియు యావత్కర్మలు అజ్ఞాన కార్యము లైనందున జ్ఞాన సాధ్యంబైనఅజ్ఞాన నాశనమేలక్షణముగాగల మోక్షమునందు కర్మలు లేశమైనను ఉపయోగింపవనియు, కేవలమై నిర్వి శేష చిన్మాత్ర జ్ఞానము చేతనే మోక్షమను కైవల్యము సిద్ధించుననియు విశేషముగా ప్రతిపాదించి నిశ్చయించడమైనది. ఏలయనగా కామ్యకర్మలైన యజ్ఞదానాదులచే కలుగుభోగముల ననుభవించుట కొరకును, నిషిద్ధకర్మలగు మద్యపాన బ్రహ్మహత్యాదులచే పాపము కలుగును గనుక ఆపాపఫల మనుభవించుట కొరకును శరీరము మరల పుట్టుచుండునుగాని, శరీరమునకు నాశనము కలుగనేరదు. నైమిత్తక కర్మలచే పుణ్యము కలుగును గనుకను, నిత్యకర్మలకు వేదములో ఫలము విధించక పోయినను వానికి గూడ దేవ భోగములే ఫలమని ఋష్యాదులచే చెప్పబడుచున్నది. గనుక నిత్య, నైమిత్తిక కామ్యకర్మలైన యజ్ఞ, యాగవ్రత దానాదులచే పుణ్యఫలమైన దేవ భోగములు నిశ్చయించుటచే, కర్మలచే మోక్షము కలుగదని స్పష్టమగుచున్నది. శరీరము, ఇంద్రియములు .జపములు గనుక అట్టి వానిచే చేయబడు కర్మలు గూడ జడములే. జడమైన కర్మలచేత ఎన్నడును జడముకాని ప్రకాశమగు జ్ఞానము సిద్ధించుటకు వీలుకాదు. చీకటిచే చీకటిని పోగొట్ట జాలనట్లును, నిషిద్ధములై యాదృచ్ఛికములైన కృత్యములయందు, సహజముగా తనబుద్ధియందుకలిగిన కారణమువల్లనే ఇది అనుకూల మనియు, ఇది ప్రతికూలమనియు కల్పించుకొని ఎండమావుల జలమును త్రాగనిశ్చయించినవానివలె లోకసిద్ధప్రమాణములచే ప్రసిద్ధములైన సాధనములనే గ్రహించి అనుకూల విషయములను పొందుట కొరకును, ప్రతికూల విషయమును పరిహరించుట కొరకును స్వయముగా ఏయేప్రకారము ప్రవర్తించుట, నివర్తించుట చేయునో ఆప్రకారమే అదృష్టమే ప్రయోజనముగా గల కామ్యకర్మలయందును, నిత్యకర్మలయందును ప్రవర్తించునా? లేక దాని యందు ప్రవృత్తి నివృత్తులకు కారణములు వేరు వేరుగా నుండునా అని విమర్శించుట అత్యావశ్యము.

ఈ లోకములో ఈదేహముతోనే అనుభవింపదగిన ఫలము గల కృత్యములు దృష్టార్థములనియు, పరలోకములో దేహాంతరముతో అనుభవింపదగినఫలముగలకృత్యములు అదృష్టార్థములనియు చెప్పబడును. దృష్టార్థములు నిషిద్ధములనియు, యాదృచ్ఛికములనియు రెండువిధములు, ద్యూతము, పరదార గమనము, చౌర్యము మొదలగు కృత్యములు దృష్టార్థనిషిద్ధములు.వీనియొక్క ఫలములగు ద్రవ్యనాశము, రాజదండనాది దుఃఖములు

ఈ దేహముతోనే అనుభవింపబడును. శయనాసన భోజనేష్ట విహారాది కృత్యములు దృష్టార్థయాదృచ్ఛికములు. వీనియొక్క ఫలమైన శ్రమాపనయన,క్షున్నివృత్యాది పూర్వకసుఖము ఈ దేహముతోనే అనుభవింపబడును. అదృష్టార్థకృత్యములోగూడ నిషిద్ధములనియు రెండుప్రకారములు గలవు. సురాపానాదికృత్యములు నిషిద్ధములనియు,జ్యోతిష్టోమాదికృత్యములు విహితములనియు చెప్పబడును. వీనిఫలములైన నరకస్వర్గములు పరలోకమునందే, దేహాంతరముచేత అనుభవింపదగియున్నందున నివి యదృష్టార్థకృత్యములనబడును. దృష్టార్థములైన నిషిద్ధకృత్యములందును, యాదృచ్ఛికములయందును పురుషుడు ప్రవర్తించునపుడు శాస్త్ర జ్ఞానము నపేక్షింపకయే సహజముగా పుట్టిన స్వబుద్ధిచేత (అనగా నేను సుఖమును పొందవలెను. దు:ఖమును నివారించుకొనవలెను, అనుబుద్ధిశాస్త్రమునుచదివినను చదువక పోయినను కలుగుచున్నది.) సుఖమునందను రాగము, దు:ఖము నందు ద్వేషమును బుట్టినపుడు ఎదుటనుండు వస్తువులలో దేని యందు రాగముకలుగునో దానిని అనుకూలమనియు, దేనియందుద్వేషము కలుగునో దానిని ప్రతికూలమనియు కల్పించుకొని అనుకూలవస్తుప్రాప్తి కొరకును, ప్రతికూలములు తొలగి పోవుటకు తగినసాధనములను శాస్త్రాపేక్షలేకయే కేవలలోకోవచారమునుబట్టి తెలిసికొనిఆసాధనములననుసరించి అనుకూల సుఖప్రాప్తికొరకును ప్రతికూల దు:ఖనివారణకొరకును,ప్రయత్నించుచుండునుగదా! ఆప్రకారమేఅదృష్టార్థకృత్యముల యందును ప్రవర్తించునా! లేక శాస్త్రములను విచారించి అందువల్ల కలిగిన సమ్యక్జ్ఞాన మవలంబించి ప్రవర్తించునా? అని విచారించ వలయును అనగా గ్రీష్మఋతువునందు మధ్యాహ్నపువేళ చవటినేలయందు ఎండమావుల చూచి వివేకహీనుడు దానిని తటాకజలముగా భావించి దానివలన తన దప్పితీర్చుకొప నిచ్ఛయించినవానికి నిమిత్తము జలముగాని దానియందు జలమను బుద్ధియేగదా! ఇదియే మిథ్యాజ్ఞానము.

ఈప్రకారమే దృష్టార్థకృత్యములయందు పురుషులు ప్రవర్తించుటకు నిమిత్తము శాస్త్రజ్ఞాననిరపేక్ష, కేవలస్వాభిప్రాయజనితరాగద్వేష కల్పితానుకూల ప్రతికూలాధ్యాపరూపమైన మిథ్యాజ్ఞానముకదా! స్త్రీస్తనమునుజూచి బాలుడు పాలుగదాయని రుచ్యత్వమును పొందుటయు, కాముకుడు దానిని జూచి మనోహరము గలదని మోహము నొందుటయు, సర్వసంగపరిత్యాగులు దానిని జూచి మాంసపుముక్క యని భావించి నిరసించుటయు కలుగును. ఇట్లు ఒకేవస్తువుయందు వేరువేరు బుద్ధికలుగుటకు వారివారిబుద్ధి కారణముగాని ఆవస్తువుయందు రుచ్యత్వ, మనోహరత్వ, నిందత్వాది గుణములు లేవు. దీనినిబట్టి అదృష్టార్థ కృత్యములయందు ప్రవర్తించుటకు మిథ్యాజ్ఞానమే నిమిత్తమా లేక శాస్త్రవిచారజనిత సమ్యక్జ్ఞానమా అని విచారించగా ఈప్రపంచములో ఏవస్తువునందును అనుకూలత్వముగాని ప్రతికూలత్వముగాని నియతముగా లేదు. ఆయావ్యక్తులయొక్క బుద్ధి భేదమునుబట్టియును, దేశకాలావస్థావిశేషమును బట్టియును, అనుకూలత్వ ప్రతి కూలత్వములు కల్పింప బడుచుండును. ఈ అనుకూలత్వ విషయమైన బుద్ధియే మిథ్యాజ్ఞానమని యెరుంగునది. గనుక మిథ్యాజ్ఞానమైన బుద్ధిచేకలుగు కర్మలచే, వికారము లేవియు లేనిదై, జ్ఞానస్వరుపమై సర్వదా ప్రకాశించుచు సర్వ భూతములయందును ఏకరూపముగనున్న ఆత్మను, ఎన్నడును ఎరుంగజాలము. ఎండమావులనుజూచి తటాకజలమని ఎంచువారు భ్రాంతచిత్తులని చెప్పకతప్పదు. ఒకానొకడు తన కంఠములో సువర్ణహారమును ధరించి యుండియు. భ్రాంతిచేత హారములేదని తలంచి, దానిని ఎక్కడైనను పొందవలయునని కోరుచుండును. తనమెడలోనేయున్న హారమును తెలిసికొనుటకు యజ్ఞయాగ తపోదానాదులవలన ప్రయత్నించువాడు మూఢుడని చెప్పకతప్పదు, భ్రాంతినివర్తించినందున తన కంఠములోని హారము తెలియబడును. యజ్ఞయాగాది కర్మలచే భ్రాంతియెన్నటికి నివృత్తి కాదు. చీకటిని చీకటితో పోగట్టజాలనటులే తనయందున్న ఆత్మను (భ్రాంతిచే తెలియజాలకున్న) కర్మలచేత ఎన్నడును తెలిసికొనజాలడు. జ్ఞానముచేతనే భ్రాంతి నివృత్తియై ఆత్మను తెలియవలెను. ఆ జ్ఞాన మెట్లుకలుగును. ఏకారణమువలన తనలోనున్న జ్ఞానము నశించి భ్రాంతికలిగినది. దీనికి యుక్తి, అనుభవము, ప్రమాణములు ఏవి అని బుద్ధిమంతులగు వార లాలోచించవలసియున్నది-శ్రుతిలోగూడ।

‘‘అగ్నిముగ్ధోహవై ధూమతాంత: స్వయంలోకం
నప్రతి ప్రతిజానాతి, ప్లవాహ్యేతి అదృఢా:యజ్ఞ
రూపా: అవిద్యాయామంతలే వర్తమానా:॥

తా॥ అగ్ని సాధ్యములైనకర్మలయందు అత్యంతాసక్తి గల వాడు పొగచే నావరింపబడిన చిత్తముగలవాడై స్వకీయమైన రూపమును (ఆత్మతత్వమును) ఎరుంగజాలడు. అజ్ఞానములో పడి వాడు కర్మలనేనమ్మియుండును. కర్మలుజడమువలె మిథ్యాభూతములై క్షణభంగురములై ఆత్మాతిరిక్తములైస్వత: భిన్నములైయున్న వర్ణాశ్రమ వయోవస్థాస్వర్గపుత్ర పశ్వన్నాది వస్తువుల నవలంబించి వానిని ప్రతిపాదించుచు ప్రవర్తించుచున్నవి. ఆత్మజ్ఞానము అచేతనమై నిత్యమై స్వత: అభిన్నమై స్వాత్మస్వరూపమును అవలంబించి దానిని ప్రతిపాదించుచు ప్రవర్తించుచున్నది.కావున జడమై మిథ్యాభూతమై ఆత్మావ్యతి రిక్తంబైన అజ్ఞానము తత్సమాన స్వభావము కలిగి అజ్ఞాన సమాన స్వభావముగల విషయములను ప్రకాశింపజేయు కర్మల కవిరుద్ధంబై యుండును గావున కర్మలు అజ్ఞానమును నివర్తింపజాలవు. స్వప్నావస్థలో యజ్ఞదానాదులును, దేవతా పూజదులును చేయుచున్నట్లున్న, స్వర్గనరకాది భోగముల ననుభవించు చున్నట్లున్న,సర్ప వ్యాఘ్రాదులవలన భయబడినట్లున్న, పాపపుణ్యకర్మ లాచరించుచు సుఖదు:ఖాదు లనుభవించుచున్నట్లున్న మెలకువవచ్చినతరువాత అది యంతయు అసత్యమనియు తెలిసికొనుట మనకు అనుభవసిద్ధమే. స్వప్నావస్థలో చిత్తస్పందనముచేత అవి కలుగుచున్నవి. జాగ్రదావస్థ యందును ఇటులే చిత్తస్పందనము చేత అవి కలుగుచున్నవి. వీనిని సత్యము లనవలయునా, అసత్యములనవలయునా? స్వప్నావస్థలో కర్తృత్వము లేక కనుపించుచున్నది. గాని జాగ్రదావస్థలో కర్తృత్వముతో కర్మలు ఆచరించుచున్నట్లు కనుపించుచున్నది. అయినచో కర్తృత్వముచేత చేయుచున్న కర్మలను ఫలముకలదని చెప్పుదురా? చిత్తస్పందనముచే స్వప్న జాగ్రత్తలలో చేయబడుచు అనుభవింపబడుచున్న కర్మలు ఎన్నడును సత్యములు కాజాలవు. కాబట్టి కర్మలకు సత్యత్వము లేదని వేరుగా రుజువు చేయనవసరములేదు.

సూర్యుడు ఆకాశమందుదయించి ఊర్ధ్వఅధోలోకములలో తన కిరణములచేత ప్రకాశింపజేయుచున్నాడు. వానిలోనొక ఆంశముచేత

భూలోకమును ప్రకాశింపజేయుచున్నాడు. అందుచే జీవులు తమతమ వృత్తులు చేయకలుగుచున్నవి. ఇటులే తనలో్భ్రూమధ్యంబుననున్న మహాతేజస్సుగలనారాయణుని ఒకఅంశమైన (అంశు)అనగా కిరణముచేత తనశరీరములో అధోలోకములను ప్రకాశింపజేయు చున్నది. ఆ ప్రకారము ప్రాణస్పందనముచేతచలించి ఇంద్రియములద్వారాశరీరమందంతటను బయటికి వ్యాపించుచున్నది. ఇందుచేతనే ప్రజ్ఞానముయొక్క అంశు లోకముతో స్థిరచరాదులను ప్రకాశింపచేయుచున్నదని శ్రీగౌడపాదచార్యులవారు చెప్పియున్నారు. గీతయందును అటులేయున్నది. "మమైవాంశో జీవలోకే జీవభూత:సనాతన:' కావుననే చిత్త స్పందనము (అనగా ప్రకాశచలనము) ద్వైత ప్రపంచమునకు కారణమగుచున్నదని పెద్దల అభిప్రాయమై యున్నది. బాగుగా ప్రకాశించుదీపము చలనమువలన బాగుగా ప్రకాశింపకపోవుటచే ఒకవస్తువుయందు ఇతరవస్తు భావన(త్రాడు యందుసర్పభావన)కలుగుట లోకములో అనుభవసిద్ధముగా నున్నది. ఇదియే మిథ్యాజ్ఞానము విపరీతజ్ఞానము అనబడును. ఇదియే అజ్ఞానము. ముండకోపనిషత్తునందు 'రెండు సువర్ణ పక్షులు ఒక చెట్టుపైన వ్రాలి వానిలో అందలి పండ్లను భుజించుచు తత్సంబంధమగు సుఖ దు:ఖములు అనుభవించుచుండగా రెండవపక్షి కేవలము సాక్షిమాత్రముగానుండి సుఖదు:ఖముల ననుభవించుదానిని చూచుచుండును. అనిచెప్పబడి యున్నది. వీనిలో కేవలము సాక్షిమాత్రముగానున్న పక్షి కూటస్థుడైన పరమాత్మయనియు, ఈశరీరములో సుఖదు:ఖాదులనుభవించునది జీవుడనియు చెప్పబడియున్నది. రెండును బంగారు పక్షులేయనుటచే ఒకే స్వభావముగలవని స్పష్టముగా నుండగా జీవుడు మలినముగలవాడని ఎట్లు భావింపనగును. జీవుడు తనయంశమేయని గీతలోగూడచెప్పుచుండగా జీవుడుమలినుడు ఎట్టు కాగలడు. జీవుడనగా చలనముగల కిరణముగనుక వ్యష్టిత్వము గలది. ఈశ్వరుడు చలనములేని సూర్యునియందున్న మహా తేజస్సుగనుక సమష్టిగలదనియు పరబ్రహ్మము సూర్యుడట్టివాడనియు భావము. "పరమాత్మనైన నేను సర్వభూతములలోను సమముగానున్నా" నని శ్రుతి స్మృతులలో చెప్పుచుండగా జీవుడు మరణశేషంబున ఇతరత్రస్థలములోనున్న మహావిష్ణు,శివుడు, ఇత్యాదులవద్దనుండి సుఖమును పొందు ననువాదము శ్రుతి, యుక్తి,అనుభవములకువిరుద్ధమైనది. గనుకతనఅంశయై,జ్ఞానమై చిదచిచ్చైతన్యము ప్రాణస్పందనముచే చలించినందున గలిగిన మిథ్యాజ్ఞానముచే దూషింపబడిన అంత:కరణముల శుద్ధి యజ్ఞయాగ దానాదులచేగాని వర్ణాశ్రమాచారాదులచే గాని కలుగునని ఎట్లు నమ్మగలరు? ఇందువలననే శ్రుతి స్మృతులయందు యజ్ఞ యాగవ్రత తపోదానాదులచేగాని,వేదపారాయణములు, మేధాశక్తి వర్ణాశ్రమధర్మాదులచేగాని మిథ్యాజ్ఞానము నశించి మోక్షము కలుగదని బోధింపబడియున్నది. వీనివలన చిత్త శుద్ధి కలుగునని,చిత్త శుద్ధిచేత జ్ఞానము కలుగునని చెప్పి యున్నందున పై కర్మాదులు కర్మలుకావని శ్రుతి బోధించుట అయుక్తముగానేయుండును. శ్రుతియుక్తి అనుభవములకు విరుద్ధముగా ప్రమాణములున్నయెడల, అట్టి ప్రమాణముల అంతర్భావము స్థూలబుద్ధిగలవారలు గ్రహింపజాలక పోవుటయే కారణము గాని, ప్రమాణములు అసత్యములుకావు. గాని కొందరు తమకిష్టమువచ్చినట్లు-(సంస్కృత భాషాపరిజ్ఞానము గలవారగుటచే) శ్లోకములను రచించి వానిని ప్రమాణములుగా చూపినందున, అవి,వివేకముగలవానిబుద్ధికి అయుక్తముగానే యుండును. అట్టిప్రమాణములు ప్రమాణములుగా స్వీకరింపబడవు. యుక్తి,అనుభవములేనిప్రమాణములు బాలుని బాల బుద్ధినుండి నివర్తించుటకొరకు చెప్పబడియుండును గాని వివేకము గలవానికొరకు కాకయేయుండును.

యోగాభ్యాసకుడు తదితర కర్మలు ఆచరింపకపోయినందున ప్రత్యవాయదోషము లేదుగనుక నిత్యనైమిత్తికాది కర్మలవసరములేదు. మనస్సుచే ఇంద్రియములనుస్వాధీనము చేయనిదే ఆచరించిన కర్మలన్నియు బంధహేతువులగును. చిత్త విరోధము లేనియెడల బుద్ధి అవివేకియగుననియు, అట్టి అవివేకమగు బుద్ధిచే ఆత్మ నెరుంగ జాలమనియు నిదివదరలోనే చెప్పబడినది. ప్రాణవాయువులయమే మనోలయము గనుక, మనస్సులయము పొందుటయే వ్యాపకశీలుడైన పరమ పదమైన విష్ణువును పొందుట. గనుక యోగాభ్యాసమే మోక్షసాధనమని అష్టావక్రముని గూడ బోధించిరి.

శ్లో॥ వృత్తి హీనం మన: కృత్వా క్షేత్రజ్ఞం పరమాత్మని॥
ఏకీకృత్య విముచ్యేత ముఖ్యోయం యోగముచ్యతే॥

మనస్సును ప్రవృత్తి నుండి నివర్తించి క్షేత్రజ్ఞుడగు జీవుని పరమాత్మయందు చేర్చుటచే సంసార విమోచన మగుచున్నది. మనస్సు వృత్తిహీనము కానిదే జీవపరమాత్మల ఐక్యము గలుగదు. మనస్సును వృత్తి హీనము జేయుటకు యోగము ముఖ్యమైనదని చెప్పబడుచున్నది. విష్ణుపాదమని తలంచి నామాలు వేసుకొని తిరిగినంత మాత్రమున విష్ణుపదమును పొందలేరు. దానిభావ మేమనగా-ఇడ, పింగళనాడులమధ్య సుషుమ్నానాడిగలదనియు,ఆ సుషుమ్న మధ్య జ్ఞానమనెడి ప్రకాశము గలదనియు, ఆ జ్ఞానమై శక్తియై స్త్రీయైన మనస్సును త్రికూట స్థానమందున్న పరమాత్మయందు లీనము చేయవలయునను గుర్తు అయియున్నది. అట్లులీనముచేసినందున వ్యాపకశీలుడైన విష్ణుస్థానము చేరగలరు.

యోగుల శరీరమునకు నాశనము సంభవింపదు. గాని ప్రారబ్ధక్షయానంతరము ఈ దేహము నశించునని కొందరి యభిప్రాయమైనది. గాని అట్టివారి అభిప్రాయములు అయుక్తములు ఏలయనగా యమధర్మరాజుచే నచికేతునికి కఠోపనిషత్తు బోధింపబడినది, గాని వారుమరణించినట్లు (దేహ విలయము చేసినట్లు) శాస్త్రాదులలో కనుపించదు. శుకబ్రహ్మర్షి వేలకొలది సంవత్సరములు వింధ్యపర్వతమున నిర్వికల్పసమాధి యందున్నట్లు మన శాస్త్రములయందు గలదు. శ్రీ శంకరాచార్యులవారుదేహవిలయము చేసినట్లులేదు. శ్రీకృష్ణపరమాత్మ సమాధి నొందినట్లును ఆ స్థలనిర్ణయమును లేదు. భూషుండనుమహర్షి ఎన్నియో ।బ్రహ్మప్రళయములజూచినట్లు యోగవాశిష్ఠములో గలదు. గనుక వీరందరు సజీవులుగా నున్నట్లు బోధపడుచున్నది. పైవారల ప్రారబ్దమునుగురించి యేమని చెప్పనగును? ప్రారబ్దమనగా, పూర్వజన్మలయందుచేసిన కర్మల ఫలము (Contimuation)ఈ జన్మలో అనుభవింపబడుచున్నది యని అర్థము. పూర్వజన్మమందు మరణకాల మందున్న గుణములే ఈ జన్మములో ప్రారంభమగునని శాస్త్రముగలదు. ఇదియే అనుభవము.

నిద్రకుముందు చేసిన కర్మలు నిద్రనుండి లేచినపిదప లేనియెడల పూర్వకృతజ్ఞానము ఈజన్మలోకలుగదని చెప్పవలసియుండును. గనుక పూర్వజన్మములో నూరు సంవత్సరములు జీవించియున్నందున ఈజన్మములోగూడ నూరు సంవత్సరములతో ప్రారబ్ధకర్మలుజ్ఞానులకునశించియుండవలెను.

గాని పై వారలు వేలకొలది సంవత్సరములు జ్ఞానము గలిగి కూడజీవించినట్లు శుకబ్రహ్మర్షి చరిత్రములోనేగలదు. గాని 'జీవన్ముక్త: అనగా జీవించియుండగా ముక్తుడనియర్థమునిచ్చు చున్నది. గనుక దేహభంగము కలిగినపిదప మోక్షమని 'జీవన్ముక్త:అను దానికి అర్థము చ్చెటకు వీలులేదు. దీనిని గురించిమరియొక వాదముగూడ గలదు. ఏమనగా జీవుడు పూర్వముచేసిన కర్మఫలము ననుభవించుటకొరకు దేహము స్వీకరించినది. అప్రారబ్ధ కర్మఫలము అనుభవింపగానే భోక్తయైన జీవుడు లేకపోవుటచే ఈదేహము జీవునికి అవసరములేదు గనుక పతనమైపోవునని వారివాదమైయున్నది. గానిదాహము తీర్చుకొనుటకు నూయిత్రవ్వి, అందలి జలముచే దాహ నివృత్తి చేసికొనినపిదప అనూయి పూడ్చవలెనను విధిలేదుగదా! జీవుడు సుఖదు:ఖముల ననుభవించువాడనియు, కర్తృత్వ భోక్తృత్వములు గలవాడనియు, సర్వశాస్త్ర సమ్మతమై యున్నది. గాని జీవుని గురించి విచారించినయెడల మనస్సే జీవుడని బోధపడుచున్నది. ఏలయనగా మనస్సున్నపుడు సుఖదు:ఖములును, కర్తృత్వభోక్తృత్వములును కనుపించు చున్నవి. మనస్సులేని గాఢనిద్రలో సుఖదు:ఖాదులుగాని, కర్తృత్వభోక్తృత్వములునుగాని లేవు. మనస్సేజీవుడని అనుభవమునుబట్టి రుజువగుచున్నది. శ్రుతిగూడ ఇటులనే బోధించుచున్నది.

శ్రుతి॥ పురుషస్య కర్తృత్వ భోక్తృత్వ సుఖదు:ఖాది లక్షణం

చిత్త ధర్మ:క్లేశ రూపత్వాత్ బంధోభవతి । తన్నిరోధనంజీవన్ముక్తి:॥

పురుషుని కర్తృత్వ భోక్తృత్వ సుఖదు:ఖాది లక్షణము చిత్త ధర్మమే యనియు, మనస్సుచే గలుగు క్లేశముచేత బంధము గలుగు చున్నదనియు, గనుక మనోనిరోధమే-జీవన్ముక్తి. మనస్సే జీవుడని చెప్పుటకు కారణ మేమనగా ఆత్మప్రకాశ చలనమే మనస్సు. ఆత్మనుండి తన ప్రకాశము వేరుకాదు. అగ్నినుండి దానితేజస్సు వేరుకాదు గదా! అట్లే జీవుడును ఆత్మయొక్క అంశమే. గాని ఇంద్రియములతో సంబంధించుటచే జీవుడనియు బంధము వీడినపుడు పరమాత్మయనియు, శ్రుతులలో చెప్పుటకు కారణమైనది.

శ్రుతి॥ ఇంద్రియై ర్బంధ్యతే జీవ:ఆత్మా నైవచబంధ్య తే॥

స్మృతి॥ పాశబంధ స్య జీవ: పాసముక్త స్సదాశివ:॥

గనుక ఆత్మ ప్రకాశమగు మనస్సు చలించి ఇంద్రియములతో జేరి, ఇంద్రియ వ్యాపారములచేగలుగు విషయాదుల సుఖదు:ఖములను అనుభవించుచున్నది. ఇంద్రియాదులతో చేరని యెడల తన ప్రకాశమై జీవుడైన మనస్సుకు గూడ సుఖదు:ఖాదు లుండజాలవు. ఈ కారణమువలననే జీవుడు గూడ నిర్మలుడే యనియు మనస్సు అజమనియు చెప్పుటకు కారణమై యున్నడి. గీతలోగూడ.-----

శ్లో॥ మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతన:॥

'ఈ జీవుడు నాయొక్క అంశమనియు, గనుక సనాతన మనియు, తానుసనాతనుడు గనుక తనప్రకాశముగూడ సనాతనమైనదనియు భావము. మనస్సు నిర్వికల్ప సమాధులయందు పూర్తి గలయముపొందును. గనుక అట్టిసమాధిలో నున్నవారుదేహత్యాగము చేసినట్లు శాస్త్రాదులలోలేదు. యోగాగ్నిచే కాల్చబడిన దేహము, పంచభూతములలో కలియకయే యుండును. ఎట్లనగా-మట్టితోకుండచేసి కాల్చినందున, ఆపెంకులుఎంతకాలమైనను భూమియందుండును గాని ఆమట్టిలో కలసిపోవు. కాల్చని పచ్చికుండను భూమిలోవేసిన అది భూమి యందు కలసిపోవును. ఇదిఅందరకు అనుభవస్థిమే. శ్రుతి యందు -"ప్రాకబ్ధక్షయా ద్దేహత్రయభంగం ప్రాప్యఘటాకాశ మహాకాశవత్॥ ప్రారబ్ధక్షయానంతరము దేహత్రయ నాశనము గలిగి ఘటాకాశము మహాకాశములో గలిసినట్లు ఖాటాకాశమువంటి జీవుడు మహాకాశమువంటి పరమాత్ముని యందు కలసిపోవునని భావము. దేహత్రయమనగా స్థూల సూక్ష్మకారణ దేహములని భావము. స్థూలమనగా బాహ్యమనస్సు, బాహ్యమనస్సు లేనిదే సృష్టియేకలుగదు. గనుక బాహ్యమనస్సు స్థూలమనియు ఈ మనస్సులోపలనున్నపుడు సూక్ష్మము గనుక అదియే సూక్ష్మశరీరము. జాగ్రదవస్థ స్థూలమనియు, స్వప్నావస్థ సూక్ష్మమనియు, ఈ రెండవదస్థలును నిద్రావస్థయందు లయముపొంది మరల విక్షేపము కలుగు చున్నది. ఈ నిద్రావస్థాభిమానిని అవ్యాకృతుడని చెప్పుదురు. దీనిని అవ్యాకృత పరబ్రహ్మమనిగూడ చెప్పుదురు. గనుక స్థూల, సూక్ష్మ, కారణాభిమాని దేవతలైన విశ్వ,తైజస, ప్రాజ్ఞులను దాటి తురీయునిపొందుటచే సదాపమహానందములో యోగీశ్వరులు దురు. గనుక స్థూలదేహమనగా బాహ్యమనస్సని భావము-ఇట్లు వ్యాఖ్యానించిన యెడల పైనయుదహరించిన మహాజ్ఞానులు సజీవులనియు వారు శరీర నాశములేకుండగా యుగముల పర్యంతము ఉండగలరు అను ప్రమాణము సత్యముగానే యున్నది. అట్లుకానియెడల, పైవారలచరిత్ర ప్రమాణములు ఆసత్యమని అంగీకరించి తీర వలెను. గాని సత్యమే-ఏలయనగా ప్రహ్లాదుని అగ్నిలో వేసినగాని పాములచే కరిపించినగాని మేడపైనుండి క్రిందికి పడవేసినగాని వాని శరీరమునకు నాశనము కలుగలేదు. గనుక యోగులశరీరములనుపంచభూతములును ఏమియుచేయజాలవు.

## భక్తి, సగుణోపాసన

లోకములో జనులు జపతపవ్రతాదులును, విగ్రహారాధనలును జరుపుచు ఇదియే భక్తి యనియు, సుగుణోపాసనయనియు చెప్పుదురు. గాని ఈశ్వరుడు సర్వవ్యాపియనియు సర్వభూతముల హృదయములలో నివసించువాడనియు ప్రమాణములయియున్నది.

గీత: ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేర్జున తిష్ఠతి ।

భ్రామయన్ సర్వభూతాని యన్త్రారూఢానిమాయయా॥

తా॥ ఎల్లభూతములకును నియామకుడైన ఈశ్వరుడు ఎల్ల ప్రాణులహృదయములయందున్నవాడై, యంత్రగాడు బొమ్మలనాడించు రీతిని, తననిజశక్తిచే ప్రాణులను భ్రమింపజేయు చున్నాడు. "మమమాయయా" అనిచెప్పుటచేత తనశక్తివలన అని భావముగనుక తనలో ఈశ్వరుడుండగా, తనశక్తిచే, అనగా మనస్సుచే కల్పింపబడిన విగ్రహాదులయందుమాత్రమేఈశ్వరుడున్నాడని భావించినందున, తనలో లేడనియు, ఈశ్వరుడు సర్వవ్యాపి కాడనియు రుజువగుచున్నది. తనవస్తువు తనయింటిలోనుండగా, ఇతరత్రవెదకుటచేత వారికి ఆవస్తువు దొరకకయే యుండును. వస్తువుయొక్క యథార్థజ్ఞానము తెలియకయే,ఆవస్తువుకొరకు వెదకిననుప్రయోజనములేదు. కావలసిన వస్తువు తన యెదుట నున్నను, ఆవస్తుస్వరూప జ్ఞానము

లేనిదే, దానిని పొందజాలము. ఈశ్వరజ్ఞానములేని యెడల ఈశ్వరునిపొందుట దుర్ల భము. అందువలన ఆస్వరూపానుభవ జ్ఞానముగలవారినుండి చక్కగా తెలిసికొని, ప్రయత్నము చేసిన యెడల ఈశ్వరుని పొందవచ్చును. ఈశ్వరుడుతనలోనేయున్నాడని తెలిసికొని తనలోనే ప్రయత్నముచేసి పొందవచ్చును. గనుక ఈశ్వరుని తనలో విడిచి బైట వెదకువానిని శ్రుతిస్మృతులు నిందించినవి.

శ్రుతి॥ సంత్యజ్యహృద్గు హేశానం, దేవమన్యం ప్రయాంతియే।
తేరత్న మభివాంఛంతి త్యక్త్వాహస్తస్థ కౌస్తుభం ॥

మహోపనిషత్

తా॥ తనహృదయమునందున్న ఈశ్వరుని విడచి,ఇతర దైవముకొరకెవరు వెదకుదురో,వారు తనచేతనున్న కౌస్తుభమును విడచి దారిలో రత్నముకొరకు వెదకినట్టి మూఢులు.

శ్లో॥ బహి ర్భ్రామ్యతియ: కశ్చిత్త్యక్త్వాదేహస్థ మీశ్వరమ్।
స్వగృహేపాయసం త్యక్త్వా భిక్షామటతిదుర్మతి:॥

ఉత్తరగీత.

తనదేహమందున్న ఈశ్వరునివదలి,వెలుపల నున్నాడని తలంచి వెదుకువాడు, తనయింటి పాయసాన్నమును వదలి పొరుగిండ్లకు బిచ్చపుకూటికై తిరుగుమూఢునివంటివాడు.

మరియుమనస్సుతో కనుపించినవన్నియు, మనస్సులేనప్పుడు కనుపించవు. అటువంటివి యేవియు శాశ్వతమైనవి కావని తెలియువలయును. కల్పనఅను శబ్దమును బట్టియే అవి అసత్యములని తెలియుచున్నవి. జగత్తుమనస్సుచే కల్పితమగుటచేతనే అసత్యమని అశాశ్వతమని శాస్త్రములయందు చెప్పబడినది. దానినిబట్టి మనస్సుచే కల్పింపబడిన విగ్రహములందలి ఈశ్వర భావనగూడ అసత్యమే. అట్టి అసత్యమైనదానిచే సత్యము ప్రాప్తమగునని అంగీకరించిన యెడల అది అయుక్తమును అప్రమాణమును అగును. ఏలయనగా-శ్రుతి॥కథమసతస్సజ్ఞాయేత్"అసత్తు )అనగా అసత్యము)నుండి సత్యమెట్లుకలుగును. ఈకారణమువలననే శ్రుతిలో యజ్ఞవ్రత జపతపో దానాదులచే మోక్షము సిద్ధింపదని చెప్పబడి యున్నది. గాని ఇదియే సగుణో పాసనయై ఈశ్వర ప్రసాదము దీనివలన సిద్ధించి ఉన్నచో, ఈశ్వరప్రసాదమువలన శాంతిని పొందునని గీత యందు గలదుగదా! పై కర్మలవలన జ్ఞానము కలిగి మోక్షము కలుగదనెడి శ్రుతినిర్ధకమై యుండును.

శ్లో॥ శిలామృద్దారు పాత్రేషు దైవబుద్ధి: ప్రకల్పిత:॥
అకల్పిత స్వయంజ్యోతి రాత్మనోదేవతానకిం॥

ఉత్తరగీత.

శిలామృణ్మయకాష్ఠ విగ్రహములయందు దైవబుద్ధి కల్పితమైనది. స్వయంప్రకాశమానుడగు పరమాత్మ అకల్పితుడగు ఈశ్వరుడనిభావము. అకల్పితములే సత్యములుగనుక, సత్యము వల్లనే సత్యమును పొందగలరు. మరియు నామరూపములు కల్పితములు గనుక నామరూపములతో ఈశ్వరునుపాసించుట, దేవమనుష్యోపాసనయగును. ఏలయనగా తనలోనున్న జీవశక్తిఇంద్రియాదులతో చేరినందున, అవి వానివృత్తులుచేయును. కంటితోచేరినందునరూపములును, జిహ్వతో చేరినందునవాక్కు,రుచులును, మెదడుతో చేరినందున మనస్సు, బుద్ధియును,దాని వలన చింతించుట, చెవులతో చేరినందున వినుటయు, కాళ్ళతో చేరినందున నడచుట ఇత్యాదివ్యాపారములు జరుగుచుండును. ఈవ్యాపారములన్నియు పైనచెప్పబడిన ఇంద్రియములవేగాని తనశక్తి వికావు. అయినను తనశక్తి వానితో సంబంధించని యెడల ఆవ్యాపారములేవియుజరుగవు. మరియు కన్ను చెవులు ఇత్యాది ఇంద్రియములు బాగుగాలేనందున తమవృత్తులైన చూచుట,వినుట మొదలగు పనులు జరుగవు. ఇందువలన రూపమును కలుగుజేయునది కంటిగుణమనియు, శబ్దమును వినిపింపజేయునది చెవి గుణమనియు,నృష్టమగుచున్నది. అందువలననే ఇంద్రియములుచేయుపనులన్నియుఇంద్రియములవిగాని తనవికావని శాస్త్రాదులలో చెప్పుటకు కారణము. దీనిని బట్టి రూపమును చూచుట, నాలుకయొక్కయు వృత్తులుగనుక అవి కేవలము సాధనములుగనుక అట్టిసాధనములచే, యనగా,

Material చేత Immaterial అయిన ఈశ్వరుని ఎట్లు తెలుసుకొనగలరు? నావలననె నన్ను తెలిసికొనవలెననుటచేత నాశక్తి వలన నన్ను తెలిసికొనవలెనని భావము. మరియు ఆశక్తి శబ్దము, రూపము లేనిదిగనుక వాక్కుచేత పలుకు మంత్రములచేతను, కంటిచే చూడదగు రూపాములచేతను ఆశక్తిపొందబడదు. మరియు "ఈశ్వరుడైన నాకు ఎట్టికర్మలు లేవనియు, గాని అన్నికర్మలు నేనేమూలకారణుడననియు,ఆయినను ఆకర్మలునన్ను బంధిదంచవు" అనియు ఎవడు తెలిసికొనునో వాడే నన్ను తెలిసికొనగలడనియు ప్రమాణముగలదు.తాను లేనియెడల ఇంద్రియాదుల వృత్తులులేవుగాని,ఆవృత్తులతో గాని, వానిగుణదోషములతో గాని,ఫలములతోగాని తనకు సంబంధములేదు. ఆ వృత్తులు తనవికావు. ఎట్లన-ఎలెక్ట్రిక్ శక్తి ఒక మెషీన్‌తో సంబంధించి నందున దానిపనిని చేయుచున్నది. గాని ఆమిషనుశక్తిగాదు. ఆమిషను చెడిపోయినయెడల ఆ పనియును నెరవేరజాలదు. ఆ మెషీనువల్ల గలుగు ఫలముతో ఎలెక్ట్రిక్‌శక్తికి సంబంధము లేదు. గనుక యంత్రములవంటి ఇంద్రియములచే చేయబడు కర్మలచే తన్ను తెలిసికొనుట అసాధ్యము Material చేత Immaterial ను తెలిసికొనజాలము. కాబట్టి వానిచే చేయబడు వృత్తులు సగుణోపాసన కాజాలదు.

మరియు శ్రుతియందు "దేవమనుష్యాద్యుపాసనా కామ సంకల్పోబంధ:"అనియు "బ్రహ్మావిష్ణుశ్చ సర్వానా భూతజాతయ: నాశమేవాను ధావస్త : సలిలానీవ బాడవం"

(మహోపనిషత్)

బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు భూతములే యనియు, వారికి గూడ నాశనము గలదనియు, శ్రుతిప్రమాణము.

దేవాన్ దేవయుజోయాన్తి మద్భక్తా యాన్తిమామపి।

గీత: 7/23జ

దేవతాభక్తులు దేవతలనుపొందుదురు. నా భక్తులు నన్ను పొందుదురు. అనిచెప్పుటచే దేవతాప్రసాదముచే తన్ను పొంద లేరని సారము. ఈ ప్రపంచము ఫలసిద్ధిని కోరుచుండెడివారు మనుష్యులను, ఇంద్రాదిదేవతలను ఆశ్రయించి పూజింతురు. మనుష్యలోకమున కర్మఫలము త్వరలో లభించుచున్నది.

శ్లో॥ కాంక్షన్త: కర్మణాంసిద్ధిం యజన్త ఇహదేవతా:॥
క్షిప్రంహిమానుషేలోకే సిద్ధిర్భవతి కర్మజా:॥ (గీత 4/12)

మరియు మనుష్యులు కోరికవలన వివేకశూన్యులై ఆ యా కోరికలనిచ్చు దేవతలను, వారివారి స్వభావములనుబట్టి ఆయా కల్పోక్తమైన నియమముల నాశ్రయించి శరణుపొందు చున్నారు.

శ్లో॥ కామైస్తైస్తైర్హృతజ్ఞానా: ప్రపద్యన్తే న్యదేవతా:॥
తంతంనియమ మాస్థాయ ప్రకృత్యానియతాస్స్వయం

గీత 7/20

గనుక మూఢజనులు సర్వోత్త మమైన పరమాత్మ స్వరూపము నెరుంగలేక, మాయాతీతుడగు నన్ను, మత్స్యాద్యాకారములతో తమ యట్లే శరీరముగలవానిని తలంచుచున్నారు. గీత 7/24:- అవ్యక్తం వ్యక్తి మాపన్నంమన్యంతేమామబుద్ధయ:। పరంభావమజానాంతో మమావ్యయ మనుత్తమం॥ కృష్ణుడు, విష్ణువు, శివుడు ఆయా రూపములు గలవారినిగా భావించి ధ్యానించువాడు, మూఢులు ఎవడు తాను వేరు, ఈశ్వరుడు వేరుగా భావించునో వాడు పశువని దేవతలు భావింతురు. అనగా రూపముగలవానినిగా భావించువారు పశువులనియర్థము, ఈశ్వరుడు తనలోనుండుటచే వానికొరకు తనలోనే ధ్యానింపవలెనని సిద్ధమగుచున్నది.

శ్రుతి॥ అథయ్యోన్యాదేవతా ముసాస్త్యేన్యోహమస్మీత
నసవేద యథాపశురేవం సదేవానాం॥

బృహదారణ్యకోపనిషత్

మరియు గీత 9/11.

శ్లో॥ అవజానన్తి మాంమూఢా మానుషీంతను మాశ్రితం
పరంభావ మజానంతో మమభూతపమహేశ్వరం॥

తా॥ పరమోత్కృష్టమును, ప్రపంచనియామకమైననాతత్వమును తెలియని మూఢజనులు నేను మనుష్య శరీరము నవలంబించిన హేతువుచే నన్న లక్ష్యముచేయుచున్నారు. నన్ను రూపముగలవానినిగా ఎంచుచున్నారు. అట్టివారు వ్యర్థమగు ఆశలతో గూడుకొని భిన్నభిన్న కర్మానుష్ఠాతలుగా నున్నారు. మరియు కామక్రోధాదులచే గూడిన మోహరూపమైన ప్రకృతికి లోబడి నన్ను లక్ష్యముచేయరు. అట్టివారు రాక్షస ప్రకృతి గలవారగుచున్నారు.

శ్లో॥ మోఘాశా మోఘ కర్మాణో మోఘ జ్ఞానావిచేతన:।
రాక్షసీ మానురీంచై వ ప్రకృతిం మోహినీంశ్రితా:॥

గీత 9/2

ఓయర్జునా! మహాత్ము లైనవారు దేవతా సంబంధమైన సాత్వికప్రకృతిని ఆశ్రయించిన వారలై, భూతప్రపంచమునకు ముఖ్యకారణమయి నాశరహితమైననట్టి నాతత్వము నెరింగి ఇతర చింతలేని వారలై నన్నే సేవించు చున్నారు. వారే మద్భక్తి యనెడి మోక్షమార్గము నవలంబించినవారు.

మహాత్మావస్తు మాంపార్థ దై వీంప్రకృతి మాశ్రితా:॥
భజన్త్యనన్యమనసా జ్ఞాత్వాభూతాది మవ్యయం॥ గీత 9/13
దై వీసంప ద్విమోక్షాయ నిబంధాయాసురీమతా।
మాశుచస్సంపదం దైవీ మభిజాతోసిపాండవ॥ 16/5

తా॥ దేవాంశమున బుట్టుట మోక్షసాధనముగా నున్నది. రాక్షసాంశమున బుట్టుట ప్రకృతిసంబంధమైన జనన మరణములకు కారణమై యున్నది. గనుక నీవు దేవాంశమున బుట్టినవాడవు. గనుక చింతించనవసరము లేదు. గీతలో దైవీసంపత స్వభావము. ఆసురసంపత స్వభావము గలవారు. మనుష్యులలో గలరనియు, ఆసురస్వ భావము గల వారలు నన్ను వ్యక్తిగా భావించి పూజింతురనియు, అట్టివారు కోరికలతో గూడుకొన్న ప్రకృతిలోబడి జనన మరణాదులతో గూడుకొన్నవార లనియు, దేవ ప్రకృతి గలవారలు నన్ను అవ్యక్తునిగాను, ప్రపంచమునకు ముఖ్య కారణుని గాను తెలిసికొని, అనన్య మనస్సు గలవాడై,ఇతరత్రలోకవ్యవహారములలో మనస్సును ప్రవేశ పెట్టక పరమాత్మయగు నాయందే భక్తి గలిగి యుండును.

అట్టివానికే మోక్షము గలుగు'' నని పై గీతా శ్లోకముల నుండి బోధపడు చున్నది. దీనిని బట్టియును విగ్రహారాధన భక్తి కాదని తెలియుచున్నది. మరియు జ్ఞాత్వా'' అని చెప్పుటచే తన్ను తాను తెలిసికొని అని భావము. తనలో నున్న తనను తెలిసికొనుటకు, తనలో చూడక బయట చూచినందున,ఎన్నటికి తన్ను చూడ లేదని ఏమాత్రము బుద్ధిమంతుని కైనను స్పష్టమగును. కాబట్టి బాహ్యకర్మలు గాని, విగ్రహారాధనలు గాని సగుణోపాసన కానేరదు. 'భక్తి' యనుపదమునకు శ్రీశంకరాచార్యుల వారు "స్వస్వరూపానుసంధానం భక్తి రిత్యభిధీయతే॥ అని నిర్వచించి యున్నారు. ( స్వ + స్వరూపం)=స్వస్వరూపం. స్వ అనగా తనయొక్క; అను=తోడుగాఅని యర్థము గనుక తనస్వరూపమైన జీవశక్తిని తనయందు చేర్చుట భక్తి యని భావము. గనుక తనలో భ్రూమధ్యమున నున్న శివునియందుద్భవించి అధో భాగమునకు ప్రవహించి ఇంద్రియాదులతో సంబంధించినందున అనేకశాఖలగు కర్మలకు కారణమై నందున అట్టికర్మల ననుభవించుట చేత బంధము గలిగి జన్మజరామరణములకు కారణ మగుచున్నది. గనుక ఈ స్త్రీయై, మనసైన జీవశక్తిని శివుడైన తన యందు జేర్చుటయే భక్తి యని భావము. ఇటులనే భగవద్గీత యందును, ఉపనిషత్తుల యందును, దేవీగీతల యందును, ఇంకను అనేక శ్రుతిస్మృతులలోను బోధింప బడియున్నది.

శ్లో॥ ఆయనే దక్షిణేప్రాప్తే ప్రపంచాభి ముఖంగత:॥
అహంకారాభి మానేన జీవస్యాద్ధి సదాశివ:॥
ఉత్తరాభిముఖో భూత్వా స్థానాత్ స్థానాంతరం క్రమాత్।
మూర్ధ్న్యాధా యాత్మన: ప్రాణాన్ యోగాభ్యాసస్థింశ్చరన్॥

త్రిశిఖబ్రాహ్మణోపనిషత్

తా॥ ఈజీవశక్తి శరీరముయెక్క అధోభాగమునకు గమించుటచేత పంచజ్ఞానేంద్రియముల ద్వారా బైటకు చూపుగలిగి (వ్యాపకము) బాహ్యవిషయముల యందు ఇచ్ఛగలిగి,అహంకారము అభిమానము గలవాడగుటచే శివుడు జీవుడగు చున్నాడు బహిర్ముఖ ప్రవాహమును నిరోధించి ఉత్తరముగా అనగా ఊర్ధ్వముఖముగా చేయుటకొరకు, తన ప్రాణమును మూర్ధమున అనగా సహస్రారకమలమునకు చేర్చుటకుయోగాభ్యాసము చేయువాడు బ్రహ్మమును పొందును.

శ్రుతి॥ ఊర్ధ్వములో అవాక్శాఖ ఏషోశ్వత్థ స్సనాతన:।
తదేవశుక్రం తద్బ్రహ్మ తదేవామృతముచ్యతే॥
తస్మీన్లోకాశ్శ్రితాస్సర్వే తదునాత్యేతికశ్చన॥

కఠోపనిషత్.

గీతలో:-

శ్లో॥ ఊర్ధ్వమూల మధశ్శాఖ మశ్వత్థం ప్రాహురవ్యయం।
ఛన్దాంసి యస్య వర్ణాని యస్తం వేద సవేదవిత్॥

ఈసంసార వృక్షమునకు మూలమైనదియు, పరిశుద్ధమైనదియునగు అమృతము (బ్రహ్మము) ఊర్ధ్వమున నున్నది. దానినుండి క్రిందికి శాఖోపశాఖలు వ్యాపించి యున్నవి. అశ్వత్థమనెడి యీసంసారవృక్షము అనాదియని పెద్దలు చెప్పుదురు. ఆవృక్షమునకు వేదములు ఆకులు ఆవృక్ష స్వరూపము నెరింగినవాడు వేదార్థము నెరింగినవాడు. ఈసంసారవృక్షమునకు మూలమైన బ్రహ్మమునే లోకములన్నియు ఆశ్రయించి యున్నవి. ఒకటియు దాని నతిక్రమించజాలదు ఊర్ధ్వమందున్న శివునినుండి ఉద్భవించినతనశక్తిక్రిందుకు గమించుట చేత ఇంద్రియాదులతోచేరి వానిద్వారా బాహ్యసుఖదు:ఖములచే బంధింపబడి సంసారమనెడివృక్షము కలుగజేసుకొనినది. ఈసంసారమనెడి వృక్షము, వేదములో చెప్పబడిన కర్మానుష్ఠానముచే, నాశరహితముగా నగును. ఎందువల్లననగా - ఒకానొక వృక్షము ఆకులున్నంతకాలము నశించదుగదా? అట్లు కర్మానుష్ఠానముచే సంసారవృక్షము నశించదు. ఇందువలననే మనస్సే సంసారమనియు, ఇంద్రియాదులచే బంధింపబడుటచే జీవుడనియు, పరమాత్మ బంధింపబడని వాడనియు, ఇంద్రియబంధనివృత్తిచే జీవుడు పరమాత్మను పొందుచున్నాడనియు వివరింపబడియున్నది. కర్మలున్నంతకాలము జీవునికి బంధనివృత్తి కాజాలదు. ఏలయనగా కర్మలుబాహ్యవృత్తులుగనుక, బాహ్యవృత్తు లున్నంతకాలము అంతర్ముఖుడు కాజాలడు, దేవీగీతయందు -

సహస్రదళ మధ్యస్థం య:కరోతి మనస్థిరం।
నతృష్ణాక్షుజ్జరాజన్మమృత్యుభి స్స నిబధ్యతే॥

ఎవడు మనస్సును సహస్రారమందు నిశ్చలముగా ఉంచకలుగునో వానికి జన్మము, వార్ధక్యము, మరణము, ఆకలి, దప్పి,కోరికలు, ఉండజాలవు. సగుణోపాసన యనగా జీవశక్తిని చలింపక యుండునట్లు చేయుట, ఏలయనగా మనస్సనెడి జీవశక్తి చలించుటచే గుణములు కలిగినవి. మనసు చలించనిచో గుణములేవియు నుండవు. ఇందువలననే గుణములు గలవాడును, గుణములు లేనివాడును ఒకడేయని చెప్పుటకు కారణము. మనస్సుచలించుటయే మాయయని ఇదివరలో వివరింపబడినది. మనస్సును చలింపక చేయుటయే సగుణోపాసన అనగా గుణములుగల మనస్సును ఉపాసించుట ధ్యానించుట అనియర్థము. చలించునట్టిమనస్సు ధ్యానముచేత నిలుకడను పొందును. భ్రూమధ్యనున్నఈశ్వరునిపొందుటచే ఈశ్వరత్వము,సిద్ధించును. పిదప తురీయాతీతమునుపొంది నిర్గుణుడగును. ఈజీవశక్తి స్థానత్రయమునందు సంచరించుచుండగా--అనగా జాగ్రదవస్థయందు నేత్రమున దు సంచరించుటచేత విశ్వుడనియు, బాహ్యవిషయభోక్తగానుండుననియు, కంఠస్థమై స్వప్నములపొందుచుసూక్ష్మభోగముల పొందు తైజసుడనియు హృదయస్థుడై స్వప్నజాగ్రద్వాసనలు లయముపొందుటచేత,ఏమియు తెలియనియవస్థలో ప్రాజ్ఞుడనియు తురీయ స్థానమును పొందినందున ఈశ్వరుడనియు మాండుక్యోపనిషత్తు నందు చెప్పబడియున్నది-గనుకతురీయాతీతస్థానమును గమించినగుణ రహితుడగునని

సిద్ధము, పైస్థానములన్నియు తనలోనే యుండుటచే, బాహ్యమునందు చూచుటవలన మోక్షము ఎట్లు కలుగును. మరియు గీతయందు 11/47-48.

శ్లో॥ మయాప్రసన్నేన తవార్జునేదం రూపంపరందర్శిత
మాత్మయోగాత్ । తేజోమయం విశ్వ మనంత
మాద్యం యన్మే త్వ దన్యేన న దృష్టపూర్వమ్
నవేదయజ్ఞాధ్య యనై ర్నదానై ర్న చక్రియాభి
ర్నతపో భిరుగ్రై:। ఏవంరూప శ్శక్యఅహం
నృలోకే ద్రష్టుంత్వదన్యేన కురుప్రవీర॥

తా॥ అర్జునా! నాయొక్క ఏరూపము తేజోమయ మైనదో అది అంతము లేనిది, ఆదిలేనిది, నీకంటె ఇతరునిచేత పూర్వమందు చూడబడనిది. అతిఉత్కృష్టమైనది. అట్టి విశ్వరూపము నీకు నాయొక్క యోగశక్తి సామర్థ్యమువలన, ప్రసన్నుడ నగు నాచేత నీకు చూపబడినది. ఓ కౌరవశ్రేష్ఠుడా! ఇట్టి నావిశ్వరూపమును మనుష్యలోకములో నీకంటేఇతరుడెవ్వడునుజూచి యుండలేదు. వేదమంత్రములచేతను, యజ్ఞములచేతను, గొప్ప దానములు చేయుటచేతను, శ్రౌతస్మార్తనిత్యకర్మానుష్ఠానము చేతను, చాంద్రాయణాది క్రూరతపస్సు చేతను చూడ శక్యముగాని విశ్వరూపమును నాయనుగ్రహముచేత నీవు చూడ గలిగితివి. కావున నీవు కృతార్థుడవైతివి. గీత 11/53-54.

శ్లో॥ నాహంవేదై ర్న తపసా నదానేన నచేజ్యయా!
శక్యఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాంయథా॥
భక్త్యాత్వనన్యయాశక్య అహ మేవం విధోర్జున॥
జ్ఞాతుంద్రష్టు చ తత్వేనప్రవేష్టుంచపరంతప॥

నేనునీకుజూపిన విశ్వరూపము వేదము చదివినవారలకుగాని తపస్సు, యజ్ఞము చేసినవారలకుగాని చిక్కదు శత్రుతాపనుడవైన ఓయర్జునా, విశ్వరూపధరుడ నై న నన్ను ఇతరాసక్తి లేని అచంచల భక్తి చేత మాత్రమే తెలిసికొనవచ్చును, చూడ వచ్చును, పొందవచ్చును, వేరుసాధనములులేవు. నాయోగశక్తిచేత, ప్రసన్నుడనైన నాచేత, నీకు చూపింపబడినది. అంచల భక్తి చేతనే పొందదగినది అని చెప్పుటవలన బాహ్యకర్మలన్నియు భక్తికాదనియు, యోగశక్తివలననే అట్టి ఈశ్వరుని చూడతగుననియు వ్యక్త మగుచున్నది, మరియు అర్జునుడు జీవుడను, కృష్ణభగవానుడు పరమాత్మయనియు ఎరుంగవలెను. అర్జునా, గుడా కేశ, పరంతప, ఇత్యాదిసంబోధనలవలన, అంత: కరణశుద్ధి గలవాడా, నిద్రను జయించినవాడా, పాపము లేని వాడా అనిపిలుచుటచే, అర్జునుడు యోగశక్తి చేతఆలస్యాదిచిత్త విక్షేపములులేనివాడగుటచేతతనయందున్న పరమాత్మయందు యావత్ప్రపంచమును చూడగలిగెనని స్పష్టమగును. గానిఅంత: కరణశుద్ధిగలవాడును, నిద్రను జయించినవాడును, పాపములేని వాడును, మాత్రమే పరమాత్మ మహిమను జూడగలడనియు అర్థము. గాని ఇదంతయు అర్జునుడు తనలోనే చూడగలిగెను. ఏలయనగా కృష్ణుడు 'అహమాత్మాగుడాకేశ' అనిబోధించుటచే తాను పరమాత్మయనియు, అట్టి పరమాత్మ సర్వభూతముల యందు సమముగా నున్నదనియు,(సమోహం సర్వభూ తేషు) ఇత్యాది గీతావచనములచే అర్జునునిలోను నుండుటచే, విశ్వరూపము తనలోనే జూచినాడనిభావము. మరియు అంత:కరణ శుద్ధిగలుగుట, ఆలస్యాదిచిత్త విక్షేపములు నశించుట మొదలగునవి యజ్ఞయాగది కర్మలచేత కలుగదనియు గీత బోధించు చున్నది. యజ్ఞయాగాదికర్మలు భక్తికి సహకారములు గాని కానేరవు. నాయందు అనన్యభక్తి గలవాడే చూడగలుగును అని చెప్పుటచేత-భక్తి యనగా ఇదివరలో వివరింపబడిన భక్తియని తెలియవలయును.

భక్తి అవిచ్ఛిన్నతైలధారవలె నిశ్చలమైయుండవలయునని కొన్నిచోట్ల చెప్పబడినది. అనగా జీవశక్తి చలనములేకుండగా తురీయముననున్న ఈశ్వరునితో (Contact )సంబంధము గలిగియుండవలెనని యర్థము. ఏలయనగా జీవశక్తియే మనస్సు గనుక చలనములేని మనస్సుకు ఈశ్వరునియందు ఐక్యముకలిగి యుండుట భక్తి యని భావము. అట్లుగాక-జపము. తపము భజనచేయుట భక్తియని కొందరు తలంతురు. ఇందువలన తనలోనున్న జీవశక్తి బయటకువ్యాపించి నశించుటచేతజ్ఞానముగాని భక్తిగాని కలుగదని శాస్త్రములవలనను, యుక్తి వలనను, స్పష్టమగుచున్నది. ఈకారణమువలననే శంకరాచార్యులవారు "శ్రుత్యాయుక్తో" అని చెప్పియున్నారు. శ్రుతిచేతను యుక్తిచేతను యథార్థనిర్ణయము చేయవలయును గాని యుక్తి కిసరిపడని శ్రుతిని ప్రమాణముగాస్వీకరించగూడదు. ఏలయనగా యుక్తిగా తోచినదానిని లోకములో సత్యముగా నిర్ణయింతురు. గనుక గీతలో భక్తి యోగమును గురించి బోధించునపుడు, "ఎవడు నేనేయుత్కృష్టగతిగా నెంచి, సమస్త కర్మలను నాయందు అర్పించి, అన్యచింతనలేని యోగముచేత (అనగా యోగాభ్యాసముచేత ) చిత్తవృత్తుల నిరోధముగలిగి,సమాధిని పొందునో, అట్టివానికి నిర్మలాంత:కరణమువలన ఈశ్వరత్వముగలిగి పిదప నిర్గుణుడగు పరబ్రహ్మమును పొందగలుగును. నిర్మలాంత:కరణము లేనివారికి దేహాభిమానము పోదు. దేహాభిమానము గలవానికి నిర్గుణోపాసన బహుదు:ఖకర మైనదని గీతలో 12/5 శ్లోకమునందు చెప్పబడినది. యోగముచే సిద్ధించు వివేకబుద్ధివలన ఎవరు నన్ను అనన్యమనస్కులై ధ్యానించుచున్నారో వారిని నేను మృత్యురూపమగు సంసారమునుండి ఉద్ధరింతును.

గీత 12/5చ 6, 7

శ్లో॥ క్లేశోధికతరస్తే షాం అవ్యక్తాసక్త చేతసాం ।
అవ్యక్తాహి గతిర్దు:ఖం దేహవద్భిరవాప్యతే॥
యేతుసర్వాణి కర్మాణి మయిసన్యస్యమత్పరా:॥
అనన్యేనైవయోగేన మాంధ్యాయస్త ఉపాసతే॥

తేషామహంసముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్॥

భవామి నచిరాత్పార్థ మయ్యావేశితచేతసాం॥

పైన ఉదహరింపబడిన శ్రుతి, స్మృతి, యుక్తులచే ఆలోచించినయెడల, సగుణోపాసన భక్తియనియు, అట్టిభక్తి యోగముచేతనే కలుగుననియు వ్యక్తమగుచున్నది. గాని విగ్రహారాధన, జప, తప, యజ్ఞ, వ్రత దానాదులు సగుణోపాసన కాదనియు ఇవన్నియు ఇహపరలోక సుఖములకొరకు మాత్రమే ఆచరణీయము లనియు వ్యక్త మగుచున్నది, మరియు ఈశ్వరుడున్నాడను జ్ఞానముకూడ లేనివారికి ఈశ్వరుడున్నాడను భావము కలిగించుటకు మాత్రము విగ్రహారాధన ఏర్పరుపబడినది. ఏలయనగా ఒకవస్తువున్నదని తెలిసిన పిదప ఆవస్తువుయొక్క నిజస్థితి నెరింగి దానికొరకు ప్రయత్నము చేయు గలుగును. ఇందుకొరకు పెద్దలు దేవాలయముల నేర్పరచిరి. గాని ఈశ్వరుని నిజస్థితింనెరింగు దానికొరకు ప్రయత్నముచేయక విగ్రహమునేనమ్మియున్నందునఅదియెన్నడును భక్తి కానేరదు.

# యతులు

లోకములో, కాషాయమును ధరించి తల బోడిచేసుకొన్న వారినిగాని, గడ్డము పెంచుకొని రుద్రాక్షమాలలు, తులసి మాలలు ధరించినవారినిగాని, అజ్ఞానులు సన్యాసులనుగా పరిగణింతురు. అట్టి వేషధారు లెందరో లోకమును మోసగించు చున్నారు. సన్యాసధర్మములు వారికి తెలియవు. కొందరు ద్రవ్యముకొరకు, కొందరు అన్నముకొరకు, మరికొందరు పేరు ప్రఖ్యాతులకొరకును సన్యసింతురు.

శ్లో॥ ద్రవ్యార్థమన్న వస్త్రార్థం యః ప్రతిష్ఠారమేవవా!

సన్యసే దుభయభ్రష్ట స్సముక్తిం నాప్తు మర్హతి

మైత్రేయ్యుపనిషత్.

ద్రవ్యాన్నవస్త్ర ప్రతిష్ఠార్థము సన్యసించువాడు ఉభయ భ్రష్టుడగును. వానికి ముక్తియు కలుగదు. వివిదిషాసన్యాస మనియు, విద్వత్సన్యాసమనియు, సన్యాసము రెండువిధములని శ్రుతియందు చెప్పబడియున్నది.

శ్రుతి॥ ఏతమేవవిదిత్వా ము నిర్భవతి ఏతమేన ప్రవ్రాజేనో లోక

మిచ్ఛంత ప్రవ్రజంతీతి॥ శరీరబ్రాహ్మణోపనిషత్.

బ్రహ్మప్రాప్తియందు ఇచ్ఛగలవారలను, బ్రహ్మమును తెలిసికొనిన వారలును సన్యసింతురు. ఎట్లనగా బి.ఏ.విద్యార్థియు,బి.ఏ.పరీక్షను పొందినట్లు. గనుక విద్యార్థులట్లున్న సన్యాసులు విజనప్రదేశమందు బ్రహ్మచారులై ఒంటరిగానుండి తనశరీరరక్షణకు కావలసినంతమాత్రము భిక్షచేయుచు సర్వకాలములయందునబ్రహ్మ నిష్ఠాపరుడుగా నుండవలసినదేగాని లోక వ్యవహారములలో నెంత మాత్రమును పాల్గొనరాదు.

శ్రుతి॥ భిక్షాచర్యం శరీరస్థి మాత్రవయుక్తం చరంతి నతేషా

మాత్మజ్ఞాననిష్ఠావ్యతిరేణాణ్యత్కార్యమస్తి.

బృహదారణ్యకోపనిషత్.

మరియు బ్రహ్మతత్వమును శ్రవణమననములచేతతెలిసికొని సమాధిశీలుడై యుండవలెనుగాని లోకవిషయములను గురించి మాట్లాడరాదు. అవి బ్రహ్మనిష్ఠాపరునికి వృధాప్రయాస మాత్రమే యగును.

శ్లో॥ తమేవధీరో విజ్ఞాయ ప్రజ్ఞాంకుర్వీత బ్రాహ్మణః

నానుధ్యాయ బహూన్‌శబ్దాన్ వాచోవిగ్లాపనం॥

గనుక యోగియగువాడు నిశ్చలమనస్సు, దేహముగవాడై, శరీరవాఙ్మనస్సంయమముగలవాడై (లేనియెడల మనస్సంయమము గలుగదు) అభ్యాసకాలములో నొక చోట యుండవలెను.ఒంటరిగానుండిఆశలేనివాడై, పరిగ్రహశూన్యుడై (అనగా తన శరీరరక్షణకు కావలసినంత మాత్రమే గ్రహించవలెను) ఇతరుల విషయమై తాను స్వీకరింపకబ్రహ్మనిష్ఠుడై యుండవలెను. గీత:-

శ్లో॥ యోగీ యుంజీత సతత మాత్మానం రహసిస్థితః॥

ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీరపరిగ్రహః॥

గనుక మౌనము యోగాసనము యోగము, తితీక్ష, అనగా సహనశక్తి, ఏకాంతవాసము, నిస్పృహ, సమబుద్ధి,ఈ ఏడుగుణములును సన్యాసుల కుండవలయును.

శ్రుతి॥ మౌనం యోగాననం యోగం తితీక్షైకాస్త శీలతా

నిస్పృహత్వం సమత్వంచ సప్తైతానేకదండినః॥

గనుక సన్యాసియైనవాడు గృహక్షేత్రాది స్థావరములను, పశ్వాది జంగమములను, ధాన్యాదులను, లోహములను, ఔషధములను,ఖడ్గాద్యాయుధములను, మూత్రపురీషములవలెనెంచిత్యజింపవలయును. మరియు రసాయనాది దివ్యౌషధములను, భూతభవిష్యత్తులను చెప్పు జ్యోతిశాస్త్రములను, క్రయ విక్రయాదివ్యాపారములను పలువిధములైన, శిల్పములను వీనినన్నింటిని సన్యాసి యగువాడు, పరస్త్రీలనువలె త్యజింపవలయును.

శ్లో॥ స్థావరం జంగమంబీజం తై జసం విషమాయుధం।
షడేతాని నగృహ్ణీయా ద్యతిర్మూత్రపురీషవత్॥
శ్లో॥ రసాయనం క్రియావాదం జ్యోతిషం క్రయవిక్రయం॥
వివిధానిచ శిల్పాని వర్జయేత్పరదారవత్.॥

దీనినిబట్టి పుస్తకములను వ్రాసి అమ్ముటగూడ యతిధర్మము గాదు, అట్లు చేసినయెడల ధర్మము నతిక్రమించిన పాపమును పొందును. పై విధులను నిషేధములను సమగ్రముగా పాటించు సన్యాసులు జగత్తులో చాల అరుదు. ఇప్పటి స్వాములు పుస్తకములను వ్రాసి ప్రజోపకారార్థమనిచెప్పి, ఒక రూపాయి ధరగల పుస్తకమునకు 5,6 రూపాయలు ధరవేసి అమ్ముచు ప్రజలధనమును అపహరించు స్వాములనేకులు గలరు. పుస్తకములు వ్రాసి అచ్చువేయింతుమని చందాలు వసూలుచేసి పైగా హెచ్చుధరలకు పుస్తకముఅమ్మి ఆస్తులు సంపాదించు వారు కొందరుగలరు. ఇట్టివారు వ్యాపార స్వాములేగాని నిజమగు స్వాములుగారు. ఏలయనగా వారికి విధింపబడని కర్మలాచరించుటచే పాపము కలుగుననియు, ఇహపర లోకసుఖములుగాని. మోక్షముగాని కలుగదనియు వారు బోధించుగీతయందే గలదు. మరియు సన్యాసులలో జాత్యభిమానము గలవారు గూడ గలరు. తాను బ్రాహ్మణసన్యాసి యనియు, క్షత్రియ సన్యాసియనియు, వైశ్యసన్యాసియనియు, వారి స్వవర్ణస్థుల లోపలనేగాని, ఇతరులయిండ్లలో భిక్ష చేయమని చెప్పుటచే అట్టివారలు దేహమేతాననిభావించువారేగాని, ఆత్మ తాననెడి జ్ఞానము లేనివారగుటచే అట్టివారలుపాపముగల వారలగుదురు.

శ్రుతి॥ దేహోహమితిసంకల్పో మహాపాపమితిస్ఫుటం॥
దేహోహమితియజ్ఞానం తదేవ నరకంస్మృతం॥

దేహము తాననికలుగు సంకల్పమే మహాపాపమనియు అదయే నరకమనియు శ్రుత్యర్థమైయున్నది. ఏలయనగా దేహమందు ఆత్మభావనయే మాయ. ఇట్టి మాయచే సంసారము కలిగి జీవుడు మోహించి జన్మజరామరణాదులచే దు:ఖితుడగు చున్నాడు. ఆత్మ తాననెడి భావముగలవారు, ఆత్మ సర్వత్రగలదని యెరింగి, భిక్షార్థము ప్రత్యేకవర్ణస్థుల యిండ్లకు బోవచూడరునమబుద్ధిని గలిగియుందురు. మరియు శరీరమును గురించి ఆలోచించినయెడల, ఇది మాతాపితృమలాత్మకమని శ్రుతియందుగలదు, ఏలయనగా వర్షముచే అన్నమును, అన్నముచే గలుగు శుక్ల శోణితములచే నిర్మితమైనది యీ దేహము గనుక అందరిదేహమును సమానమే. గుణములనుగురించియే ఆధిక్యము ఏర్పడినది. దేహత్రయవిలక్షణుడైన పరమాత్మయే తానని ఎరింగినయెడల ఆత్మసర్వత్ర నున్నదిగనుక, వారికి యే వస్తువును ఆత్మభిన్నముగా కనబడదు. గనుక అపవిత్రముగా ఎద్దియు నుండజాలదు. వారికి జాత్యభిమానముండదు. జాత్యభిమానరాహిత్యము కొరకే వారికి బ్రహ్మ క్షత్రియ వైశ్యశూద్రాదుల ఇండ్లలో భిక్షచేయుట విధింపబడినది.

శ్రుతి॥ "నాన్న దోషేణ మస్కరీ చాతుర్వర్ణ్యంచరేద్భైక్ష్యం"
బ్రహ్మభావమిదం సూత్రం ధారయేద్య స్వచేతన:
ధారణాత్తస్య సూత్రస్యనోచ్ఛిష్టో నాశుచిర్భవేత్॥

"తత్వ జ్ఞాని యగువాడు సర్వోత్తమమైన యోగము నాశ్రయించి బాహ్యముననుండు యజ్ఞోపవీతములను పరిత్యజింప వలెను. పరమాత్మస్వరూపమగు సూత్రమును ధరించనవాడే చేతనుడు.

అట్టివాడు ఎన్నటిని ఉచ్ఛిష్టదోషమును పొందడు, అపవిత్రుడుకాడు. వానికి అన్నదోషములేదు. అందరియిండ్లలోను భిక్షచేయవచ్చును. మరియు వర్ణాశ్రమాదులు వాస్తవముగా లేవు. గనుక అందరియిండ్లలోను భిక్షచేయవచ్చునని శ్రుత్యర్థము. అజ్ఞానముచేత తనయందు వర్ణాశ్రమభేదము లావోపింపబడినవి. బ్రహ్మవిజానము స్త్రీలకుగానిపురుషులకుగాని యున్నందున వారికి సర్వాశ్రమ ధర్మములు ఎన్నడును ఉండజాలవు. ఇందుకు స్మృతి:-

తస్మాదన్యగతా వర్ణాశ్రమాశ్చాపి కేశవ
ఆత్మాన్మారోపితా ఏవ భ్రాంత్యాతేనాత్మ నోహితే"

వసిష్ఠరామాయణం.

శ్లో॥ ఆస్తిచేద్బ్రహ్మ విజ్ఞానం స్త్రీయోవా పురుషస్యనా॥
వర్ణాశ్రమస్త దాచార స్త స్యనా స్త్యేవసర్వదా॥

గనుక ఆత్మరక్షణార్థమై బ్రహ్మామృతపానము చేయుచు, దేహరక్షణార్థమై బైక్షమాచరించుచు ఒంటరిగా నున్న వాడై ద్వైతరహితమగు ఏకాంతమునందే యుండవలయును. ఇట్టివానికి ముక్తి సులభము. ఈ దేహము మాతాపితరుల శుక్ల శోణితములవలన బుట్టిన, మలమూత్రమై, నశ్వర స్వభావము గలదిగనుక ఇట్టిదేహమే నేననెడిభ్రాంతిముక్తికి ప్రతిబంధకము.

శ్రుతి॥ బ్రహ్మామృతం పిబేద్భైక్షమాచరేద్దేహరక్షణే।
వసేదేకాంతికోభూత్వాచైకాంతే ద్వైతవర్జితే।
ఇత్యేనమాచరేద్ధీమాన్సఏవం ముక్తి మాప్నుయాత్।
జాతంమృతమిదం దేహం మాతాపితృమలాత్మకం॥

మైత్రియ్యుపనిషత్.

దారేషణ, ధనేషణ, పుత్రేషణలయందు ఎవనికి వాంతివలె ఏవగింపు కలుగునో (అనగా కక్కిన అన్నమునందువలె అసహ్యము) అట్టివానికే సన్యాసమునందు అధికారము గలదు. సకలవస్తువులందు వైరాగ్యముగల విద్వాంసుడే సన్యసింపవలయును. వై రాగ్యము లేని సన్యాసికి పతనము

తప్పదు.

శ్రుతి: వమనాహారవద్యస్య భాతి సర్వేషణాదిషు।
తస్యాధికారస్సన్యాసే త్యక్త దేహాభిమానిన:॥
యదామనసివై రాగ్యం జాతంసర్వేషు వస్తుషు॥
తదై వసస్య పేద్విద్వాన్ అన్యధావతితో భవేత్॥

మైత్రేయ్యుపనిషత్.

ఇంకను అనేకశ్రుతిస్మృతులయందును, సన్యాసులు లోకమునందెట్టి సంబంధమును లేకయేయుండి, సర్వదాబ్రహ్మనిష్ఠాపరుడై యుండవలయునని చెప్పబడినది. జీవన్ముక్తావస్థను పొందిన పరమహంస సన్యాసియైనయెడల అట్టివానికి చేయ తగిన దేమియులేదు.

శ్రుతి॥ సర్వధర్మాన్పరిత్యజ్య నిర్మమో నిరహంకారో
భూత్వా బ్రహ్మేశం శరణముపగమ్య తత్వమసి
సర్వం ఖల్విదంబ్రహ్మ నేహనానాస్తి కించి దిత్యాది
మహావాక్యార్థానుభవజ్ఞానాత్ బ్రహ్మేహమితి
నిశ్చిత్య నిర్వికల్పసమాధినా స్వతంత్రో యతిశ్చరతి,
సముక్త: ససన్యాసీ,సపూజ్య, సయోగీ, సపరమహంస:
స అవధూత: సబ్రాహ్మణ:ఇతి

నిరాలంబోపనిషత్.

తా॥ సర్వధర్మములనుత్యజించి మమతాహంకారములులేక యుండి పరబ్రహ్మమును శరణముపొంది జీవాత్మపరమాత్మల యభేదమును గుర్తించి, బ్రహ్మముగాక వేరొకటిలేదని మహావాక్యార్థములయందు బోధింపబడిన ఆత్మానుభవముగలిగి, నేనే బ్రహ్మమను నిశ్చయజ్ఞానము గలిగి, నిర్వికల్పసమాధిచే స్వతంత్రు (అనగా నిర్వికల్ప సమాధిచేతనే జీవుడు స్వతంత్రుడు కాగలడు. డైనవాడేయతి, వాడేసన్యాసి, యోగి, పరమహంస, పూజ్యుడు, అవధూత, బ్రాహ్మణుడనిభావము. ఇట్టివారు జగత్తులో ఆహార, వస్త్ర, స్థల, నిర్ణయములులేకయే లోకములో సంచరింతురు.

శ్రుతి॥యేనకేనచితాచ్ఛన్నో,యేనకేనచితాశిత:।
యత్రక్వచ న శాయిస్యాత్తం దేవా బ్రాహ్మణంవిదు:॥

బృహదారణ్యం.

ఏదైనను, దొరికినవస్త్రమునుధరించి, దొరికిన ఆహారమును భుజించి ఎచ్చటనైనను పరుండవానిని దేవతలు బ్రాహ్మణునిగా నెరుంగుదురు. ఇట్లనేగీతలో భక్తి యోగమునందు,

శ్లో॥ అని కేతస్థిరమతిర్భక్తి మాన్ మే:ప్రియోనర:

అనగా నివసించుటకు ఇల్లులేనివాడును, నాయందు స్థిర మనస్సుగలవాడును,నాయందు అనన్యభక్తిగలవాడు నాకు మిక్కిలి ప్రియుడని బోధింపబడియున్నది. "చలాచలనికేతశ్చయతిర్యాదృచ్ఛికోభవేత్." అని మాండుక్యోసనిషత్తునందు చెప్పబడియున్నది. ఏదైననుదొరికినదానియందు సంతుష్టిగలిగి, స్థిరనివాసము లేక యుండును. 'అనికేత:' అనుదానికి కొందరు 'జీవునికినివసించుటకు దేహత్రయములులేకపోవుటచేనివాసము లేనివాడగుచున్నాడు' అని వ్యాఖ్యానించుచున్నారు. కాని 'చలాచలనికేతు'డనియు,-'యత్రక్వచనశాయీ' అని శ్రుతిలో బోధించుటచే పైవారల యభిప్రాయము ఇచ్చట యుక్తము కాదని తెలియుచున్నది. సన్యాసులైనవారు ధనముస్వీకరింపరాదనియు, సరమహంసలైనవారు బంగారమును స్వీకరించిన యెడల బ్రహ్మహత్యాదోషము గలుగుననియు, పరమహంసోపనిషత్తునందు చెప్పబడియున్నది. బంగారమని చెప్పుటచే ధన స్వీకారము చేయరాదని భావమైయున్నది. మరియు గతలో 6/8.

శ్లో॥ జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థోవిజి తేంద్రియ:॥
యక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మ కాంచనా:॥

తా॥ శాస్త్రజ్ఞానము చేతను, అనుభవజ్ఞానముచేతను, పరితృప్తమైన మనస్సుగలిగి సమదర్శియై, ఇంద్రియ నిగ్రహము గాంచి మట్టియందును బంగారామునందును సమబుద్ధి గలిగిన వాడు ఆత్మానుభవముగల యోగియని చెస్పబడుచున్నాడు. మనము దేనిని చేతితో గ్రహింతుమో దానియందు ఆసక్తి తప్పకయుండును. ఆశలేనియెడల మనమొకవస్తువును స్వీకరించుటయే యుండదు. ఎట్లనగా ఎవనికైనను కొంచెముమట్టి ఇచ్చినయెడల వారు దానిని స్వీకరించి భద్రపరచుకొనడుగదా! ధనమునిచ్చినను అదేవిధముగా భావించినవాడే సమబుద్ధిగల వాడని భావము.

శ్రుతి॥ ఈశావాస్య మిదం సర్వం యత్కించిజ్జగతాంజగత్॥

తేనత్యక్తేన భుంజీథామాగృధ: కస్యచిద్ధనమ్॥

ఈశావాస్యోపనిషత్.

తా॥ భూమియందు నాశస్వభావముగల వస్తు వేదైనను పరమాత్మచేత ఆచ్ఛాదింపదగినదే. సర్వసన్యాసము చేత నిన్ను నీవు రక్షించుకొనుము - అని భావము. అట్టివానికి జ్ఞానధనముండగా లోక సంబంధమగు ధనముతో పనిలేదు. ధనమే మాయను వృద్ధి పొందించును. గనుక ధనాశగలవానికి ఆత్మ జ్ఞానము కలుగదనే యుద్దేశముతో శ్రుతి బోధించుచున్నది. ఇదం సర్వం ఈశావాస్యమని చెప్పి దాని త్యాగముచేత నిన్ను నీవు రక్షించుకొనుము అనుటలో అర్ధము లేదు. గాని ఇదంతయు మవస్సైన విష్ణువుచే కల్పింపబడినది. గనుక అట్టి విష్ణువైన మనస్సును త్యజించుటచే నిన్ను నీవు రక్షించుకొన గలవనుటలో అర్ధముగలదు. అనేక శ్రుతులిట్టే బోధించు చున్నవి. మనస్సును త్యజించిన వానికి ధనముతో నిమిత్తయులేదనుమాటయును యుక్తముగానేయుండును. పరమహంసలగు వారు బాహ్యమునకు కనబడని యజ్ఞోపవీతాది చిహ్నములు గలవారును ఆత్మధ్యానాద్యాచారములు గలవారును, పిచ్చి వారివలె కనిపించుచు సంచరించువారును అయియుందురు, మరియు పుట్టిననాటి రూపము గలవాడును, ఉత్తరీయాదులు ధరింపనివాడును పరమహంస.

శ్రుతి॥ అవ్యక్తలింగా అవ్యక్తాచారా, అనున్మత్తా ఉన్మతాత వదా చరత:॥

(జాబాలకోపనిషత్.)

యధాజాత రూపధరో నాచ్ఛాదనం చరతి స పరమహంస:॥

కామ బంధవిముక్తుడై, ఆదిమధ్యాంత రహితుడును, వర్ణాశ్రమధర్మములు కతీతుడును, ధూళి ధూసర శరీరుడును, ఏవిధమగు సంగములేనివాడును, ధ్యానధారణములకు గూడ అతీతుడై, నిరామయుడై, జీవపరమాత్మలభేదము లేనివాడును అనగా తానే పరబ్రాహ్మ స్వరూపుడనని సదా బ్రహ్మానందములో నుండెడువాడెవడో, అట్టివాడే అవధూతయని భావము.

స్మృతి! ఆశాపాశవినిర్ముక్తం ఆదిమధ్యాంత శూన్యతం।

ఆనందవర్త తే నిత్యం అకారస్తస్య లక్షణం॥

(2) వాసోనివర్త తే నిత్యం వర్తవ్యం చ నిరామయం।

వర్ణమానం నివర్తంచ వకారస్తస్య లక్షణం॥

(3) ధూళిధూసర గాత్రాని దుస్సంగంతు నిరామయం।

ధ్యాన ధారణ నిర్ముక్తం ధుకారస్త్యస్యలక్షణం॥

(4) తత్వమస్యాది వాక్యనాం జీవాత్మ పరమాత్మనో॥

ద్వయోరైక్యం పరబ్రహ్మ తకారస్తస్య లక్షణ ॥

అవధూతగీత.

ఇట్టి గుణములు గలవాడు పరమహంస యనియు, అవదూతయనియు, అతవర్ణాశ్రమియనియు భావము. గనుక సన్యాసాశ్రమము స్వీకరించినవారు అతివర్ణాశ్రమ సిద్ధికొరకు ప్రయత్నము చేయవలయుననియు, అదయే బ్రహ్మప్రాప్తి యనియు బోధపడుచున్నది. అట్టిస్థితిని పొందుటకు వాసనాత్రయములు ప్రతిబంధకములుగనుక వానినిత్యజింపవలెను. ఈ వాసనాత్రయములైన దేహశాస్త్రలోకవాసన లున్నంతవరకు జ్ఞానము కలుగదని శ్రుతిబోధించుచున్నది. దేహవాసనయనగా దేహమందభిమానము కలిగియుండుట, శాస్త్రవాసనయనగా సదాశాస్త్రములయందే చింతగలిగియుండుట, లోకవాసన లనగా లోకవ్యవహారసంబంధమగు కర్మలయందు ప్రవృత్తుడైయుండుట, ఇవన్నియు బాహ్యవృత్తులుగనుక, బాహ్యవృత్తులు నశింపనియెడల అంతర్ముఖుడు కాజాలడు. అంతర్ముఖుడు మాత్రమే ఆత్మనెరుంగగలడు. గనుక వాసనాత్రయములు లేనివాడు కావలెనని శ్రుతియభిప్రాయము.

శ్రుతి॥ లోకవాసనయా జంతో శ్శాస్త్రవాసన యాపిచ

దేహవాసనయా జ్ఞానం యథానై వజాయ తే॥

ముక్తి కోపనిషత్

శాస్త్రవాసనలవలన ప్రయోజనములేదు అనేకశాస్త్రములనెడి బొంతలను తొడిగికొనుటచేతగాని లేక నెమరువేయుటచే గాని ప్రయోజనమేమియులేదు. వ్యర్ధమే యగుచున్నది. లోపలి జ్యోతిని ప్రయత్నపూర్వకముగా వెదుకవలెనని శ్రుతి బోధించుచున్నది.

శ్రుతి॥ బహుశాస్త్ర వృథాకంథా రోమంథేన వృదైవకిం॥

అన్వేష్టవ్యం ప్రయత్నేన మారుతే జ్యోతిరంతరం॥

ముక్తి కోపనిషత్.

బాహ్యకర్మాచరణమువలన అంతర్జ్యోతిని వెదకుట ఎన్నడును సాధ్యముకాదు. ఈ కారణముచేతనే వర్ణాశ్రమధర్మము లన్నియు, బాహ్యకర్మలగుటవలన వానిచే అంతర్జ్యోతిని తెలియజాలరు. గనుకవర్ణాశ్రమ ధర్మములు బంధములు, ఇంటి బయటికి వెళ్ళినవాడు, ఇంటిలోపల యున్నదీపమును చూడ జాలడుగదా, బయటివాడు లోనలికి ప్రవేశించిన తరువాత బయటివిషయములను చూడలేడుగదా. అటులనే ఆంతర్ముఖుడైన వానికిబాహ్యవ్యాపార మెంతమాత్రమునుండదు. గనుకనే అట్టి అంతర్ముఖసిద్ధికొరకు యతియైనవాడు విజనప్రదేశమందొంటరిగానుండి సర్వకోరికలను విడిచిపెట్టి, చిత్తస్వాధీనత కలిగి పూర్వాశ్రమములో నున్నధనాదిసంపదలను సర్వమును విడిచి, స్వశరీర రక్షణకు భిక్షాటనము మాత్రము చేయుచు సంసారబంధనమునుండి విముక్తుడు కావలెను. గీత 4/24.

శ్లో॥ నిరాశీ ర్యతచిత్తాత్మా త్యక్త సర్వపరిగ్రహః॥
శరీరం కేవలం కర్మకుర్వన్నా ప్నోతి కిల్బిషం॥

తా॥ పరిగ్రహించిన సర్వమును విడిచినవాడను, స్వశరీర రక్షణకొరకు భిక్షాటనాది కర్మలు చేసినను సంసారబంధరూపమైనపాపమునుపొందడు. అనిచెప్పటచే యతులకు బ్రహ్మనిష్ఠ, భిక్షాటనము, తప్ప ఇతర కర్మలయందు ప్రవృత్తి యుండకూడదని తెలియుచున్నది. అట్లుకాక ఇతరకర్మలయందు ప్రవృత్తుడైనందున సంసారరూపమగు పాపమును పొందునని గూడ గ్రాహ్యమగుచున్నది. తానుపూర్వాశ్రమమునందు పరిగ్రహించిన దంతయు త్యజింప వలెననియు, ధన, దార, పుత్రాదులయందు, కక్కిన, అన్నమునందువలె ఏవగింపు కలిగియుండవలెననియు అట్టివారే సన్యాసులనుటకు తగినవారని శ్రుతిస్మృతులయందు స్పష్టీకరించి యుండగా కొందరు సన్యాసము స్వీకరించుయును, ధనము సంపాదించి మఠములు, భూములు సంపాదించువారు పేరుప్రఖ్యాతులకొరకు, సుఖజీవనముకొరకు శాస్త్రవిధుల పత్రికమించిన వారును, కక్కినఅన్నమును తిరిగి భుజించినవారును అగుచున్నారు.ఈ కర్మలు నేను చేయవలయును, జగత్తును బాగుచేయవలెను అనుభావనగూడ అహంకారముతో గూడుకొన్నదియే. నేను అను అహంకార కర్త లేనియెడల కర్మకు తావు లేనేలేదు. లోకములోగూడ కర్త లేనిదే ఏపనియు జరుగదు.రాముడు కృష్ణుని కొట్టెను అను వాక్యములో రాముడుకర్తగనుక రాముడు లేనందున కొట్టుట జరుగనేజరుగదు. ఇందువలననే అహంకార మమకారములులేని యోగికి కర్మయేదియు నుండజాలదు. అట్టు కర్మయున్నయెడల తత్వవేత్త కాజాలడని శ్రుతియందు వివరింపబడియున్నది.

శ్లో॥ అమృ తేనతృప్తస్య పాయాసాత్కిం ప్రయోజనం॥
ఏవంస్వాత్వానం జ్ఞాత్వావేదై: ప్రయోజనం కింభవతి॥
జ్ఞానామృత తృప్త యోగినో నకించిత్కర్త వ్యమస్తి।
అస్తి చేన్న సతత్వవి ద్భవతి॥ (పైంగలోపనిషత్.

అమృతముచే తృప్తి నొందిన వానికి పాయసము వలన ఏమి ప్రయోజనము? అట్లే ఆత్మనెరింగినవానికి వేదొక్త కర్మానుష్ఠానమువలనను ప్రయోజన ముండజాలదు, అందువలన నివృత్తుడుగానే యుండును. అందుచేత కర్మలను ఆచరించువాడు తత్వవేత్త కాడని శ్రుత్యర్థము, చాతుర్మాస్యాది దీక్షలుగూడ నిత్యబ్రహ్మనిష్ఠగల యోగికి అవసరములేదు. అవి వానికి కేవలము దంభాహంకార సూచకములే యగును. చిత్తస్వాధీనము గల యోగిజన సమూహమందు వ్యవహరించుటకు ఎంత మాత్రము ఇష్టపడడు. శ్రుతిప్రమాణము ననుసరించక వారికి నిషిద్ధమగు ప్రవృత్తిగలవారు వేషమాత్ర సన్యాసులే యగుదురు. కాషాయ, దండముల భావమేమనగా:- కాషాయ వర్ణము అగ్నివర్ణము యోగాగ్నిచేతనయందలి రాగద్వేషాది మమతాహంకారములు కాల్చబడి, జ్ఞానమనెడి దండమును భరించినవాడనియు లోకులకు తెలియుజేయుట. అట్టి జ్ఞానులతో జనులు సంసర్గము చేసినందున వారికి గూడ పాపనివృత్తిగలిగి క్రమముగా జ్ఞానము కలుగుటకు మార్గమై యుండును. ఎట్లనగా--మురికినీరు, ప్రవాహమందలి శుద్ధజలముతో కలిసిన తర్వాత,మురికిపోయి అదిగూడ శుద్ధమగుట అనుభవసిద్ధము గదా! కాషాయ, దండములను మాత్రము ధరించి తితీక్ష, జ్ఞానము, వైరాగ్యము శమదమాది గుణములు లేకయే, భిక్షామాత్రముచే జీవించు యతి మహాపాపియని శ్రుతిపలుకు చున్నది:-

శ్లో॥ తితీక్షా జ్ఞాన వై రాగ్య శమాది గుణవర్జిత: ॥
భిక్షామాత్రేణ యోజీవేత్ సపాపియతివృత్తి హా॥
ఇదమంతరం జ్ఞాత్వాసపరమహంస:॥

(పరమహంసోపనిషత్)

గనుక వేషమాత్ర సన్యాసులను పూజించినయెడల ప్రయోజనములేదు. మురికినీరు మురికినీటితో కలిసిన యెడల మురికియే వృద్ధిపొందునుగాని నైర్మల్యము పొందజాలడు. వేషమాత్ర సన్యాసుల సంపర్గము, సంసారులకు తాపత్రయమును వృద్ధిని మాత్రమేపొందించును. గనుకసర్వవృత్తులనువిడచిసదాబ్రహ్మనిష్ఠాపరుడై లోకులకు తెలియకయే సంచరించు వారలు (అనగా తమ జ్ఞాన సిద్ధిని గురించి ప్రకటించుకొనని వారలు) మాత్రమే సన్యాసులని సర్వశాస్త్రసిద్ధాంతమై యున్నది.

# స్త్రీ పురుష, వర్ణములు

బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రాదులనియు స్త్రీపురుషుడనే భేదభావనగూడ అవివేకమై యున్నది. ఈవిభాగము లోకము ఉన్నదని విశ్వసించినవారికి మాత్రమే లోకవ్యవహారము నిమిత్తము కల్పింపబడినది. ఎట్లనగా ఒక తండ్రి తనకుమారుల గుణములను, శక్తి సామర్థ్యముల ననుసరించి, రాజ్యము పరిపాలించుటకు నియమించునట్లు, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య శూద్రాదు లనువారిని లోకశ్రేయస్సు కొరకు ఏర్పరచడమైనది. వీరందరు ఒకే తండ్రి యందు పుట్టినవా రగుటచే సహోదరులే.

స్మృతి॥

మనుర్మనుష్యాన్ జనయ త్కాశ్యపశ్య మహాత్మనే।

బ్రాహ్మణక్షత్రియన్వైశ్యాన్శూద్రన్చ మనుజర్షభ॥

మనువునుండి కశ్యపుడును, కశ్యపునుండి బ్రహ్మ, క్షత్రియాదు లనెడి నాల్గురు గలిగిరి. గనుక వీరు సహోదరు లని భావము. శ్రుతియు ఇటులే పలుకుచున్నది.

శ్లో॥ అంత్యజాతిర్ద్విజాతిశ్చ ఏకఏక సహోదరా:॥

ఏకయోని ప్రసూతత్వాదేకశాఖోపజాయతే॥

చండాలుడును బ్రాహ్మణుడును ఏకయోనియం దుద్భవించుటచేసహోదరులు, అందరిశరీరములును, రక్తము, మాంసము, నరములు, ఎముకలు, మలమూత్రములతో కూడినవియే. పరమాత్మ అందరియందును సమానముగా నున్నాడు. గనుక వ్యత్యాసమనేదిలేదు. గాని వారి అంత:కరణములను బట్టి (నైర్మల్యము, మాలిన్యము) గుణములు వేరువేరుగానుండుటచే కర్మలు వేరువేరుగా నున్నవి. వ్యవహారదృష్టితో జూచిన వ్యత్యాసము కలిగియేయుండును. వ్యహారముపట్ల సమానత ఎన్నడునుండజాలదు. ఈ కారణముచే గుణములనుబట్టి నాలుగు వర్ణములు ఏర్పడినవి. ఒక తండ్రిబిడ్డలైనను వారివారిగుణములు భిన్నముగానుండుట అనుభవసిద్ధమే. వ్యవహారముపట్ల సమానత ఉండజాలదు. కాబట్టి వ్యవహారబుద్ధిగలవారు అందరను ఒకటిగాచేయుదుమని(కలుప) ప్రయత్నించుట దోషమేయగును. పాము,ముంగి, పిల్లి, ఎలుక వీనిని ఏకముచేసినయెడల ఎట్లుండనో అట్టిఫలితమే కలుగును. సృష్టి యెప్పుడు రెండింటిమీదఆధారపడియున్నది. స్త్రీ పురుష, అమృతం-విషం, సత్యం-అసత్యం, మంచి-చెడ్డ ఉష్ణం-శీతలం క్రౌర్యము-దయ, ఒక శబ్దమెపుడుపుట్టినదో దానికివ్యతిరేకశబ్దమువెంటనేయుండును. జీవులలోకొన్ని క్రూరమైనవి, మరికొన్నిదయగలవియుండును. మనుష్యులలోను, ద్వివిధముగా నుందురు. సత్వగుణములు గలవారిని దేవాంశసంభూతులును, దుష్టగుణములు గలవారిని రాక్షసాంశ సంభూతులునుఅనిమనశాస్త్రములు చెప్పుచున్నవి. వీరలు అన్యోన్య విరుద్ధస్వభావముగలవారు వీరిని కలుపుట, ఏకముచేయబూనుట ప్రకృతివిరుద్ధముగనుక, అందువల్ల అపాయము కలుగును. సౌమ్యుడు, క్రూరునితో కలసినయెడల విషము త్రాగుటవంటిది. వారిసంబంధము దోషభూయిష్ఠము సజ్జనుల స్వభావమును, దుష్టులభావములు (Thought Vibrations) చెడగొట్టును. ఎట్లనగా శుభ్రమైన పాలలో ఆమ్లపదార్థము ఒక బిందువు కలసినను విరిగిపోవునుగదా, ఇందువల్లనే మన పూర్వులలో దుష్టసంప్రదాయము గలవారితో కలియక వారిని దూరముగానుంచిరి. సత్పురుషుల దుష్టసాంగత్యము చేసెడివారుకారు.

శ్లో॥ చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణకర్మ విభాగశ:॥

తస్యకర్తా రమపిమాం విద్ధకర్తారమవ్యయం॥

బ్రాహ్మణక్షత్రియ విశాంశూద్రాణాంచ పరంతప॥

కర్మాణిప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణై:॥

తా॥ బ్రహ్మక్షత్రియాది నాలుగు వర్ణములును వారివారి కర్మలభేదము ననుసరించి సృష్టింపబడినవి. ఈసృష్టికి నేను కర్త నైనను, కర్తనుకాననియు, నాశరహితునిగాను తెలియుము. ఆయావర్ణములకు తగినకర్మలు వారిప్రకృతులనుబట్టి నిర్ణయింపబడినవి. గనుక అంతర్బహిరింద్రియ నిగ్రహము, తపస్సు, శుద్ధి, ఓర్పు, నిష్కపటమనస్సు, ఈశ్వరభక్తి విశ్వాసములు, బ్రహ్మ విషయానుభవజ్ఞానము ఇవి బ్రాహ్మణులకు స్వభావము చేబుట్టిన గుణములు. గనుక ఈగుణములు గలవారే బ్రాహ్మణులు. ఇతరులు బాహ్యయజ్ఞోపవీతమను నూలుపోగును, శిఖయనెడి వెండ్రుకలను మాత్రమే ధరించినవారుగాని బ్రాహ్మణులు కానేరదు. కాని యథార్థబుద్ధిగల యోగులకు మాత్రము ఈభేదములుండజాలవు. వారిని ఏవియు బాధింపవు. దుష్టమనుష్య మృగాదులు వారినేమియు చేయజాలవు. ఎట్టనగా అగ్నిని విషాదులు దోషముచేయజాలనట్లు వారికి యీజగత్తునాటకరంగమువలె గోచరించును,

స్త్రీపురుషులు బ్రాహ్మణాది వర్ణములు, వివిధ వృత్తులును,వారిదృష్టిలో నాటకములో బొమ్మలవలె గోచరించును. ఎట్లనగా ఒకానొకడునాటకములో స్త్రీవేషము ధరించినవానినిజూచిభ్రమించి నిజముగా స్త్రీయని నమ్మి పెండ్లియాడగోరినట్లు, మూఢులే ఈజగత్తులో పురుషులమని యభిమానించువారు. ఏకజీవుడు అనేకవేషములను ధరించి ఈజగత్తులో ఇంద్రజాలమును నడిపించుచున్నది.

ఈయాటలో బొమ్మలను జీవుడు విడిచిపెట్టగానే నిర్జీవము లగును. అనగా శవములగును. ఇటువంటి బొమ్మలను గురించి నాభార్య, నాకుమారుడు, నాయిల్లు, నేను బ్రాహ్మణుడను, నేనుక్షత్రియుడను అని అభిమానించువాని బుద్ధినిగూర్చియేమి చెప్పవలయును? భ్రమలేనివానికి స్త్రీపురుషభేదముగాని, కుల మత భేదములుగానిలేవు. స్త్రీ యనగా చపలయనియర్థము అనగా చలించునదియనియర్థము. ఏదితనలోనుండిచలించి శరీరమంతటను వ్యాపించి ఇంద్రియముతో చేరి, ఇంద్రియములకు శక్తిని కలుగజేయుచున్నదో ఆశక్తి యే స్త్రీ, చలింపక తనలో నున్నవాడు పురుషుడు. పురుష డనగా పురములోనుండువాడు. బయటికి రానివాడు. 'పూర్ణుడనియుశబ్దార్థముగలదు. మనము, లోకములో ఇప్పుడు పురుషులమని అభిమానించు వారలను సృష్ట్యాదినుండియు స్త్రీయనియు, 'స్త్రీ' ని పురుషుడనియు పిలుచుచు వ్యవహరించినయెడల ఆశబ్దములే రూఢములగును. ఇప్పుడుమనము స్త్రీయనియు, పురుషు డనియు ఎవరిని పిలుచుచున్నామో వారు యథార్థముగాకాదు. స్త్రీయనగా చపల, అనగా చలించునది.పురుషుడు అనగా పురములోనివాడు, పూర్ణుడు చలించి వ్యవహరించుటచేత ఏకమైన బ్రహ్మము రెండుగా భావింపబడుచున్నది. ఇందువలననే సృష్టికిముందు, ఆత్మఒకటియే గలదనియు, అదియే పురుషుడనియు శ్రేష్ఠుడనియు, ఆపురుషుని ప్రకాశము చలించినపుడు స్త్రీ యగు ననియు శ్రుతియందు చెప్పబడి ది గనుక ఇవి వేరు వేరుకావు. ఇందువలననే శివుడు అర్ధనారీశ్వరుడని పిలువబడుచున్నాడు. మరియులోకములో పురుషులు కర్మల నాచరించునపుడు పత్నీసమేతుడై కర్మలనాచరించుటకు కారణమైయున్నది. స్త్రీలేని యెడల కర్మలకధికారములేదని అంతరార్థమైయున్నది. ఇందు వలననే గీతలో 10 వ అధ్యాయము 34 వ శ్లోకమునందు "కీర్తి:: శ్రీ ర్వాక్చనారీణాం స్మృతిర్మేధాధృతి:క్షమా"

తా॥ కీర్తి, వాక్కు లేక సరస్వతి, తెలివి, బుద్ధి, ధైర్యము, క్షమా, అను స్త్రీల గుణములు నేనే అని చెప్పబడియున్నది. దీనినిబట్టి పురుషులకంటే స్త్రీయే, గొప్పదని, శ్రీకృష్ణ పరమాత్మ యభిప్రాయముగా బోధపడుచున్నది. గాని లోకములో స్త్రీలకంటే పురుషులే శ్రేష్ఠులని వ్యవహరింప బడు చున్నారు. ఇవి రెండును అన్యోన్య విరుద్ధములుగా నున్నవి. గాని స్త్రీయనగా, ఇదివరలో చెప్పబడినట్లు, పురుషుడైన శివుని యందుండి యుద్భవించిన శక్తి యనిభావము ఈశక్తి యందే పైగుణములన్నియు కలుగుచున్నవి, ఈ శక్తిచలించి వ్యాపించుటచే క్షీణించి, స్వసిద్ధముగానున్న పై గుణము లన్నియు నశించినవి, అని అనుభవసిద్ధముగా కనుపించుచున్నది. శక్తియైన స్త్రీ చలింపకయున్నందున కీర్తి, లక్ష్మీ (సర్వైశ్వర సంపన్నత) వాక్కు (సరస్వతి) సర్వవిద్యలను గలిగియుండుట, ధైర్యము గలిగియుండుట - అనగా తనకంటే అన్యము లేదని చిత్తైకాగ్రత పొందుటవలన తెలిసికొనుటచే భయమునకు తావుండదు, అనిభావము.అహంకారము నశించుటచేత క్షమ(శాంతము) కలుగును. అని శ్రుతిగూడ బోధించుచున్నది. "ప్రపంచముక్త చిత్తోహం"

(మైత్రేయ్యుపనిషత్.

ఇందుమూలముగా - చిత్తము చలించుటచే వ్యవహారము గల జీవుడు మనస్సనియు దానినుండి విముక్తికలిగిన యెడల పరమాత్మయైన నేనేయనియు బోధింపబడుచున్నది.

జగత్తులో బాహ్యమనియు, అంతరమనియు రెండు గలవు. గాని బాహ్యములు అయుక్తముగా కనుపించుచుండును. గనుక అవి అసత్యములనిభావము. ఏలయనగా'అపుత్రస్యగతిర్నాస్తి' అనియు "శ్రీశైలశిఖరందృష్ట్వా పునర్జన్మనవిద్యతే," అనియు, గయలో స్నానముచేసినపుణ్యముకలుగుననియు, పెద్దలు చెప్పుదురు. ఇందలి బాహ్యార్థములు అయుక్తములు. ఏలయనగా మహాపాపములు చేసినవారికి అనేకమంది పుత్రులుండుటయు, భక్తి గల పుణ్యపురుషులకు సంతానమే లేకపోవుటయు లోకములో అనుభవసిద్ధముగా నున్నది. గనుక భక్తిగలవారికి పుత్రుడు లేకపోయినందున గతిలేదనుట అయుక్త మేగదాక! పుత్ర శబ్దమునకు పున్నమనరకమునుండి రక్షించువాడు అని యర్థము. అనగా శ్రుతియందు చెప్పబడిన బోధరూప మగు పుత్రుడు(జ్ఞానము)అని యర్థము. శ్రుతి--

"జాతో బోధమయస్సుత:" (మైత్రేయ్యుపనిషత్.ః

గనుక జ్ఞానమనెడి పుత్రుడు లేని యెడల గతిలేదని యర్థము. శ్రీశైల మనగా మనశరీరమని భావము. ఇందలి శిఖరమునందు శివుడు అధిష్ఠించియున్నాడు. గనుక ఆశివుని దర్శించిన వానికి పునర్జన్మ లేదని భావము, అట్లు కాని యెడల శ్రీశైల మను కొండకు వెళ్ళి దాని శిఖరమును సూచినంత మాత్రమున పునర్జన్మ లేకపోయినంత మాత్రమున వేదశాస్త్రములు నిష్ప్రయోజనములును, మోక్షము అందరకును సులభసాధ్యముగ నుండును. గయలో స్నానము చేసి నందున పుణ్యము కలిగినందున, ఆనదీతీరమున నివసించి నిత్యమును ఆనదిలోస్నానము చేయువారికిని అందున్న మత్స్యములు మొదలగు జలచరములకు పుణ్యము లభించియే యుండును. దానిని బట్టి గంగా, గోదావరీ మొదలగు నదులలో స్నానము చేయువారు పుణ్యజీవులని యెవరైనను చెప్పగలరా? అందుచేత పైవిషయము అనగా నదీ స్నానమాత్రమున పాపనాశన మగు ననునదిఎంతమాత్రము సమ్మతగినది కాదు. ఏలయనగా యుక్తి, అనుభవముఅనువానికి సరిపోవుట లేదు. గాని- శ్రీ శంకరాచార్యులువారు శరీరమే కాశీక్షేత్రమనియు త్రిభువనములలో వ్యాపించు గంగయే

జ్ఞానగంగయనియు, ఈదేహములో తురీయమందున్న ఆత్మయే విశ్వేరుడనియు, బోధించిరి. గయలో, గంగా, యమునా, సరస్వతి అను మూడునదులు కలియుచున్నవనియు, సరస్వతి అంతర్వాహిని యనియు చెప్పబడుచున్నది. గంగా, యమునా, సరస్వతీ అనగా ఇడ పింగళ, సుషుమ్న అని భావము.దానిద్వారాక్రియాశక్తి ఇచ్ఛా,జ్ఞానశక్తులు, శివునిశక్తియైన చిత్తము నుండి కలుగుచున్నవి. చిత్తస్పందనము లేనందునపైవ్యహారములు లేకయుండి అజమైన జ్ఞానము మాత్రమే యుండును. దీనిచేతనే మాండూక్యోపనిషత్తునందు, చిత్తస్పందనమే ద్వైతమని చెప్పబడుచున్నది. చిత్తస్పందనము కలిగినపుడు ఇచ్ఛా క్రియాశక్తులు-అనగా--ఇడ, పింగళ నాడులద్వారా ప్రవహించి, దానికి సంబంధించిన ఇంద్రియములతో చేరి ఆయా పనులు జరుపుచుండును. ఇచ్ఛాక్రియాశక్తులే విక్షేపమనెడి మాయ, ఈమాయనుండి అహంకారమైన నేను అను బ్రహ్మఉద్భవించినందున సృష్టికలిగినది. ఇదియే బ్రహ్మసృష్టికర్త యని చెప్పుటకు కారణము. చిత్తస్పందనములేని స్థితి విష్ణువు ఇందు వలననే విష్ణువునుండి బ్రహ్మ యుద్భవించెను. ఇడ, పింగళ నాడులద్వారా అపాన, ప్రాణవాయువులు సంచరించుచున్నవి. అపానగతిలేనందున క్రియలు జరుగవు. ప్రాణవాయువు ప్రకాశము గలది. గనుక బయటి ప్రాణవాయువుతో సమానమైనది కాదు. ఈప్రాణవాయువు గతిలేనందున ఇచ్ఛనశించును. భ్రూమధ్యనుండి యద్భవించిన ఇచ్ఛా, క్రియ అను శక్తి ప్రాణాపానవాయువులతో చేరి ఇడా, పింగళి అను నాడులద్వారా ప్రసరించును. క్రియలు జరుపుచుండును. ఈ ప్రాణవాయువును స్తంభింపజేసినంత మాత్రమును ఇచ్ఛాక్రియలు నశింపవుగాని బయటికి కనుపించక పోయినను, బీజరూపముగా నుండును. గనుక ప్రాణవాయువులు రెండును కలయుస్థానము త్రికూట స్థానము. అచ్చట లీనమైన దున ఇచ్ఛాక్రియలచే కలుగు అహంకారమైననేను త్రికూటములో చేరినందున అజమైనజ్ఞానము బాగుగా ప్రకాశించును. జీవుడు పవిత్రుడగునని భావము. ఇందువలననే మూడును కలియు స్థానమందు స్నానముచేసి నందున పాపము నశించునని భావము.

ఇందువలననే-ఉత్తరగీతలో "కర్మలుచేయువారు ఇడానాడి ద్వార గమించి చంద్రలోకమును పొందుదురనియు, ఇది కృష్ణమార్గమనియు చెప్పబడియున్నది. పింగళినాడి ద్వారా గమించి దేవయాన మార్గమును పొందినవారు దేవతలను పొందుదురనియు సుషుమ్నా నాడిద్వారా అనగా జ్ఞానమార్గము నవలంబించిన శ్రేష్ఠమగు పురుషుని అనగా బ్రహ్మమును పొందుదురనియుగీతయందుచెప్పబడినది. ఇందువలననే యోగాభ్యాసము ముఖ్యమని గీతయందును సర్వ వేదశాస్త్రముల యందును చెప్పుటకు కారణమైనది. ఇచ్ఛాక్రియలనుశక్తినశించుటచే జీవుడు ఈశ్వరుడగుచున్నాడు. ఇందువలననే జీవేశ్వరులు వేరుకాదని శాస్త్రము చెప్పుటకు కారణమైనది. గజేంద్రమోక్షము భక్తి వలన కలిగినదని చెప్పుదురు. దీనికి అంతరార్థము గలదు.మోక్షము వారివారి భక్తి, జ్ఞానముల వలన కలుగునని, లేనిచో ఎవరికిని మోక్షము కలుగుదనియు సర్వశాస్త్రసమ్మతమై యున్నది. మరియు మోక్షము ఒకరిచ్చునదికాదు. వారివారి ప్రయత్నబలముచేతనే లభ్యమగును. లేనచో ఈశ్వరుడు దయామయుడు గనుక అందరకును మోక్షమిచ్చినయెడల సంసారమునుండి నివృత్తులగుదురు గదా! ఇది అనుభవములోకానరాదు. మరియు ఈశ్వరుడు తనలోనుండగా ఎక్కడనుండియోవచ్చి రక్షించుట అసంభవము.

ఈశ్వరుడుతనలోనేయున్నాడని వేదశాస్త్రములుఘోషించుచున్నవి. లేనిచో ఈశ్వరుడు సర్వాంతర్యామి అనుప్రమాణము అసత్యమయియుండును. పరమాత్మఅనెడి శ్రీకృష్ణుడుతనలోనే యున్నను, జీవుడు అను యేనుగు సంసార మనెడి జలములో దిగగా అహంకారమనెడి మొసలి పట్టుకొనెను. అందుచేజీవుడు స్వసిద్ధముగా బలముగలదైనను ఆజ్ఞానముచే బలహీనత నొందుటచే, అహంకారమనెడి మొసలిని జయించలేకపోయెను. అపుడు జీవుడు అహంకారమనెడి మొసలినుండి నివృత్తి!కొరకు పరమాత్మను ధ్యానించును. పరమాత్మఅయినకృష్ణుడు తనశక్తి యెనెడి (జ్ఞానము, ప్రకాశము)చక్రమును ప్రయోగించి అహంకారమనెడి మొసలిని ఖండించి మోక్షమునిచ్చెను. ధ్యానము (Concentration) అనగా అంతటను వ్యాపించియున్న జీవశక్తిని ఏకముగాచేయుట అనిభావము. అందువలనఅజ్ఞానము నశించి అహంకారము నశించును. దీనినిబట్టి ధ్యానము(Concentration) అనగా రూపనామములను ధ్యానించుట కాదని స్పష్టమగుచున్నది. గనుక చలింపక తనలోనున్నవాడు పురుషుడు. వాడు బయటికి రానివాడు. జీవశక్తి జీవునికంటె భిన్నము కాదు. ఇదియే స్త్రీ,పురుషుల సంభోగకాలమందు ఊర్ధ్వమందుండి, పురుషుడైన శుక్లముతో సంబంధించు కాలమున అనుభవించు ఆనందము ఇట్టిదని చెప్పుటకు సాధ్యము కాదు. సంభోగకాలమందు-శక్తి పురుషునితో సంబంధించు కాలమందు అరనిముషము సర్వచింతలు నశించి, బాహ్య విషయములను, శరీరమును గూడ నెరుంగకయే యుండును. ఈశక్తినిపురుషునియందు సదాఉంచగలిగినయెడల అనుభవించు ఆనందము చెప్పనలవికానిది. గనుకనే మహాయోగీశ్వరులు సదా తనలోనున్న యధార్థస్త్రీతో ఐక్యమునొంది ఆనందము ననుభవింతురు. గనుకనే యోగి భోగియనిచెప్పుటకు కారణమైనది. ఇప్పటి యోగులలో చాలమంది బయటి భోగముల ననుభవించువారే కాని తనలోనున్న ఆనందము ననుభవించు వారు కారు, శ్రుతిలో ఆత్మరతి,ఆత్మక్రీడ అనువాని వలననే నిజమగు బ్రహ్మానందము లభించును. ఆత్మ తనలో నున్నది గనుక తనలోనున్న ఆత్మస్త్రీఅయిన శక్తితో రమించువాడే రాముడు. ఈ రహస్యము తెలియక బయటిబొమ్మలనుచూచి భ్రమించి తనలోని శక్తిని నశింపజేసి చనిపోవుచున్నారు. ఎట్లనగా పతంగములు వెలుతురును జూచి మోహించినశించునట్లును, మత్స్యములు గేలములోని ఎరనుచూచి ఆశపడి చనిపోవుటయును మనకు అనుభవమే. పతంగములు వెలుతురును చూచియు,మత్స్యములు ఎరను చూచియు ఆశపడి మోసపోనిచో మరణము సంభవింపదు. అటులే భ్రమలేనివానికిమరణములేదు. నివృత్త చిత్తభ్రాంతి గలవానికి స్త్రీ, పురుష, కుల, మతములవలన భేదములులేవు. అందువలన వానికి మరణములేదు.

## ఆహారములు

మనము భుజించు ఆహారము మూడు విధములుగానున్నది. అది సాత్విక, రాజస, తామసములని చెప్పబడును. రాజసాహారముచే కామక్రోధాదులు కలుగును. తామసాహారముచే అజ్ఞానవృత్తులైన అతినిద్ర, ఆలస్యము,-అనగా సకాలములో జేయదగిన కర్మలను ఆలశ్యముగా జేయుట, పాపకార్యప్రేరేపణ, ఇతరజీవులకు బాధ కలుగుజేయుట, ఇత్యాదిగుణములు కలుగును. మనము భుజించు ఆహారము స్థూల,మధ్య, సూక్ష్మాంశములుగా మూడు విధములగు సారములుగా పరిణమించును. స్థూలాంశము మల మగును. మధ్య మాంశము శరీరమందు మూలముగా నేర్పడును. సూక్ష్మాంశములు మనస్సుకు బలము నిచ్చును. ఇందువల్లనే సరియగు ఆహారము పుచ్చుకొననివారికి శరీరమందు కండపుష్టి తగ్గుటగాని, మనోబలము తగ్గుటగాని చూచుచున్నాము. ఈ విషయము బుద్ధదేవుని చరిత్రమునుండియు, చక్కగా బోధపడుచున్నది. మనము భుజించు ఆహారమునుబట్టియే మన:ప్రవృత్తులు, స్వభావమును మారుచుండును. ఉమ్మెత్త కాయ తినినయెడల మనస్సుచెడుటయు, కల్లుత్రాగినయెడలప్రమత్తుడగుటయు, విష పదార్థము తినినయెడల చనిపోవుటయు మనము చూచుచున్నాము. మరియు ఆవుపాలు సాత్వికగుణములను, బుద్ధిసూక్ష్మతను వృద్ధిపొందుటయు, గేదెపాలు బుద్ధిమాంద్యమును, కండపుష్టిని కలిగించుటయు ననుభవములో నున్నది. ఆవుపాలు, ఆవునెయ్యిబుద్ధిబలములను, సాత్వికస్వభావమునువృద్ధిపొందించుటచే ఆవును భారతీయులు పూజింతురు. రోగులకును, పసిపిల్లలకును ఆవుపాలు త్రాగుమనియేవైద్యుడు సలహానిచ్చునుగాని గేదెపాలను నిషేధించును. మాంసములు, మినుములు ఉల్లిపాయలు,ములకకాయ,ఇత్యాది ఆహారములువిషయేంద్రియములకు బలము కలుగజేయును. విషయేంద్రియములకు బలము చేయునవి మనస్సును బలత్కారముగా విషయాదులయందు ప్రేరేపించును. (విషయాసక్తిగలవానిబుద్ధి అవివేకి యగును) ఇందువలననే వివాహకాలములయందు పెండ్లి కుమారునికిమినుపపిండితో తయారైన ఆహారపదార్థములను ఇచ్చెదురు. కొన్ని పదార్థములు మేధాశక్తిని నశింపజేయుటయు, ఆరోగ్యముగూడ పాడుచేయుటయు సంభవించును. పూర్వకాలమందు బ్రాహ్మణులు ఆహారనియమమునుపాటించుటచే రోగములేక, గుణవంతులు, మేధావంతులు అయియుండెడివారు. మనుష్యులలోనే గాక పశుపక్ష్యాదులలో గూడ మాంసమును భుజించు వానికిని పండ్లు మొదలగు సాత్వికాహారమును భుజించువానికిని భేదము కనుపించును. గీతయందుగూడ ఈవిషయము బోధింపబడి యున్నది.

శ్లో॥ ఆయుస్సత్వ బలారోగ్య సుఖప్రీతి వివర్ధన:॥

రస్యాస్నిగ్ధా స్థిరాహృద్యా ఆహారాస్సాత్వికప్రియా:॥

17/8,9,10.

తా॥ ఆయువును, బలమును, సత్వగుణమును, ఆరోగ్యమును, ఆనందమును కలిగించునవియు, రసవంతములు, మృదులములు అయిన ఆహారములనే సాత్వికులు సేవింతురు.

శ్లో॥ కట్వామల్ల వణాత్యుష్ణ తీక్ష రూక్ష విదాహిన:॥

ఆహారా రాజసస్యేష్టా దు:ఖశోకా మయప్రదా:॥

తా॥ దు:ఖము, శోకము, రోగము కలుగజేయుననియు, మిక్కిలిచేదు, ఉప్పు, పులుపు, కారముకలిగి దాహము కలుగజేయుననియు, అగు ఆహారములు రజోగుణ ప్రధానులకు ఇష్టములై ఆ రజోగుణమునే వృద్ధిపొందించును.

శ్లో॥ యాతయామంగతరసం పూతివర్యుషితంచయత్ ॥

ఉచ్ఛిష్టమపిచామేద్యం భోజనం తామసప్రియం॥

తా॥ వంటచేసినపిదపజాముకాల మతిక్రమించి చల్లారి నదియు, సారములేనదియు, పరదినమునకు నిలువచేయబడినదియు,ఎంగిలి, అపవిత్రమునైన ఆహారములు తామసులకు ఇష్టములై ఆ తమోగుణమునే వృద్ధిజేయును. గనుక ఆహారమును బట్టి మానవులు గుణములను తెలిసికొన వచ్చుననియు, ఏగుణమును పెంపొందించుకొనగోరువారు అందుకు తగిన ఆహారమునే భుజింపవలెననియు. పై గీతాశ్లోకములనుబట్టి వ్యక్తమగుచున్నది--కాబట్టి జ్ఞానసిద్ధికిని మేధాశక్తికిని,దేహారోగ్యమునకు స్వాతికాహారమునే భుజింపవలయును. అవి జ్ఞానమును కలుగజేయును. ఏలయనగా ఆహారములోనిసారము రక్తముగా మారి, ఆరక్తసారమే మేధస్సుగామారుచుండును. ఆమేధస్సు మస్తిష్కము (Brain)ను పోషించుచుండును. ఇందువలన గూడాఆహారములనుండియేబుద్ధిప్రవృత్తులు ప్రసరించుచుండును.గనుక దేహారోగ్యమునకును, జ్ఞానసాధనకును, జ్ఞానసిద్ధికిని, సాత్వికాహారము ముఖ్యావసరమైయున్నది. ఇష్టమువచ్చినట్టుతినినయెడల జిహ్వాచాపల్యము వృద్ధిపొంది ఇంద్రియములు స్వాధీనములు కావు జిహ్వాతో సమానమైనది స్త్రీ,ఈరెండు వాంఛలును నియమబద్ధముకానిచో ఘోరప్రమాదమాలలో చిక్కుకొని ఎన్నటికిని మోక్షము పొందలేడు.

శ్లో॥ పృధివ్యాం యాంతిభూతాని జిహ్వోపస్థనిమిత్త కం॥

జహ్వోపస్థపరిత్యాగే పృథివ్యాం కింప్రయోజనం॥

ఉత్తరగీత

తా॥ ఈజగత్తులో సర్వభూతములును జిహ్వాచాపల్యములును, స్త్రీవాంఛను తృప్తి పరచుకొనుటకుకే జీవించుచున్నారు. ఆరెండిటిని జయించినవానికి జగత్తులో ప్రయోజనము లేదు. వానిని జయించిన జగత్తును జయించినట్లే. మనవారు దేవతారాధన, వ్రతములను ఆచరించు దినములందు సాత్వికాహారమును భుజించవలెనని చెప్పుదురు. దీనినిబట్టి నిత్యము దైవభక్తి స్థిరముగా నుండుటకై నిత్యము శుచిగానుండి సాత్వికాహారమును మాత్రమే భుజించుట అత్యవసరమని వేరుగా చెప్పనక్కర లేదుగదా! బుద్ధి, వివేకములేని పశుపక్ష్యాదులు సహితము, ఆహార విహారములయందుఇష్టానుసారముప్రవర్తింపవు. కాలనియమముల ననుసరించును. గాని విచారణశక్తి గల మానవుడు భక్తి, జ్ఞానము, శరీరారోగ్యము కావలసినవాడు గనుక తదనుగుణమైన సాత్వికాహారమునే అనగా-గోధుమలు,పెసలు, ఆవుపాలు, ఆవునెయ్యి, శర్కర, పండ్లు,(కొన్నిజాతులు మాత్రమే) భుజింపవలయును. విషయ వాంఛలను వృద్ధి పొందించు మినుములు, మాంసము, ఉల్లిపాయలు, గేదెపాలు, కారము అధికవేడిమికలుగజేయుపదార్థములువర్జింపవలయును. పందులు వివక్షతలేకుండ ఆహారములుతినును. గాని మనుష్యులు దానికంటె వివేకముగలవారు గనుక ఆవిధముగా భుజింపరు. సాధారణమనుష్యునికంటె వివేకముగలవారలైనచో, సాధారణులు భుజించు ఆహారముకంటే శ్రేష్ఠమైనదానిని భుజింతురు. అందువల్లనే మోక్షార్థులు ఆహారనియమమును తప్పక పాటింతురు. తమకు ఇంద్రియములు స్వాధీనముగాక, ఆహార నియమముతో నిమిత్తము లేదని కొందరు, తమ శిష్యులకు బోధింతురు. మూఢజను లామాటలను విశ్వసించిచెడిపోదురు. అట్టి బోధనలను విని ప్రవర్తించినయెడల తప్పుదారిని పడి ఎన్నటికిని యథార్థమును గుర్తింపజాలరు.

---ఓం శాంతి శ్శాంతి శ్శాంతి ---

--o--